అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

శనివారం 11-05-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 131 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల: 6.50

ఇండియా గెలుపే దేశానికి రక్ష



కార్పొరేట్ల కోసమే మోడీ 'వికసిత్ భారత్' రాజ్యాంగం, లౌకికవాదంపై తీవ్ర దాడి : ఏచూరి

3లో..

కేజ్రీవాల్‌కు బెయిల్

షరతులతో సుప్రీం మంజూరు

- తీహార్ జైలు నుంచి విడుదలైన ఆప్ అధినేత
- అభివాదం చేసిన ఢిల్లీ సీఎం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు ఊరట లభించింది. సార్వత్రిక ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ తరపున ప్రచారం చేసేందుకు వీలు కల్పిస్తూ కేజ్రీవాల్‌కు అత్యున్నత న్యాయస్థానం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 1 వరకు ఈ బెయిల్ ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. జూన్ 2న తిరిగి లొంగిపోవాలని కేజ్రీవాల్‌ను ఆదేశించింది. కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. కేజ్రీవాల్‌కు మధ్యంతర ఉపశమనం మంజూరు చేయడంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తరపున కోర్టుకు హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు వ్యతిరేకించారు. ఖలిస్తానీ కార్యకలాపాలపై జాతీయ భద్రతా చట్టం కింద నిర్బంధించబడిన అమృత్‌పాల్‌సింగ్ కూడా ఎన్నికల్లో పోటీ చేసేందుకు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యం లో కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు తీవ్ర ప్రభావం...13లో

సుప్రీం తీర్పుపై సీపీఐ(ఎం)హర్షం

ఈడీ, మోడీ సర్కార్ నీచపు ఎత్తుగడలకు చెంపదెబ్బ : కేజ్రీవాల్‌కు బెయిల్‌ను స్వాగతించిన పొలిట్‌బ్యూరో

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేయడాన్ని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో స్వాగతించింది. ఇలా బెయిల్‌ను ఇవ్వడం ద్వారా, లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా కేజ్రీవాల్‌ను అడ్డుకోవాలన్న ప్రయత్నాన్ని కోర్టు భగ్నం చేసిందని పొలిట్‌బ్యూరో వ్యాఖ్యానించింది. కేజ్రీవాల్ అరెస్టు విషయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, మోడీ ప్రభుత్వం పన్నిన నీచపుటెత్తుగడలు ఈ తీర్పుతో ఎండగట్టినట్టైందని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

మళ్లీ బీజేపీ వస్తే..

హైదరాబాద్‌కు వచ్చే పెట్టుబడులన్నీ గుజరాత్‌కే..

వందేండ్లు వెనక్కే..

రిజర్వేషన్లు రద్దు

- కారు షెడ్‌కి పోలే.. తూకానికి పోయింది
- అందుకే కేసీఆర్ బస్సుయాత్ర చేసిండు
- హైదరాబాద్‌లో మతకల్లోలాలకు బీజేపీ యత్నం
- జేపీ దర్గా సాక్షిగా రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతాం..
- పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం : మక్తల్, షాద్‌నగర్, గోషామహల్ సభల్లో సీఎం రేవంత్



నవతెలంగాణ- మక్తల్, షాద్‌నగర్, హైదరాబాద్

'బీజేపీ మళ్లీ గెలిస్తే రిజర్వేషన్‌లు ఉండవు. మరో వందేండ్లు వెనక్కు పోతాం. దేశంలో పెట్టుబడులు రావు.. అభివృద్ధి ఉండదు. హైదరాబాద్‌కు వచ్చే పెట్టుబడులు గుజరాత్‌కు తరలించుకుపోవాలనే కుట్ర జరుగుతుంది. కుల, మతాల మధ్య చిచ్చు పెట్టడమే వారి పని. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. షెడ్డుకు పోయిన కారు ఇక తిరిగి రాదని వ్యాఖ్యానించారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని మక్తల్, షాద్‌నగర్, హైదరాబాద్‌లోని గోషామహల్ ప్రాంతాల్లో జరిగిన సభల్లో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. మహబూబ్‌నగర్‌లో అరుణమ్మ గెలిస్తే మళ్లీ మాఫియా రాజ్యం వస్తుందని, ఇసుక దోపిడీ యథేచ్ఛగా జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి...13లో

కవిత పాత్రపై ఈడీ తొలి చార్జిషీట్



కేసుకు సంబంధించి ఏడో సప్లమెంటరీ

224 పేజీల బ్రీఫ్ నోట్‌తో ప్రత్యేక రిపోర్ట్

అందులో కవిత, మరో నలుగురు

వివరాలు 6లో

మోడీ పనైపోయింది



దేశానికి ప్రధాని కాలేరు

ఈ సారి ఇండియా తుపానే : రాహుల్ గాంధీ

3లో..

సీఎం రేవంత్‌కు ఈసీ నోటీసులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షులు ఏ రేవంత్‌రెడ్డికి కేంద్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. 48 గంటల్లో ఆ నోటీసులకు సమాధానం ఇవ్వాలనీ, లేనిపక్షంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం చర్యలు...13లో

వాళ్లు గెలిస్తే దేశం నాశనమే

బీజేపీని బొంద పెట్టాలి..

- ప్రజాసమస్యలపై పనిచేస్తున్న జహంగీర్‌ను గెలిపించండి : బహిరంగ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మోడీ మళ్లీ గెలిస్తే దేశం సర్వనాశనం అవుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం రాత్రి యాదాద్రిభువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బీజేపీ పాలనలో దేశం రావణకాష్టంలా మండిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని విధ్వంసం చేస్తోందన్నారు. పొరపాటున కూడా బీజేపీని మళ్లీ అధికారంలోకి రానివ్వొద్దని, రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న ఆ పార్టీని ఈ ఎన్నికల్లో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించేందుకు ఎర్రజెండా పార్టీలు దేశవ్యాప్తంగా 28 పార్టీలతో కలిసి ఇండియా కూటమిగా ఏర్పడినట్టు చెప్పారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక 20 కోట్ల ఉద్యోగాలు ఊడిపోయాయన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మాట ఏమైందని ప్రశ్నించారు. రైతుల ఆదాయం పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీని గిట్టుబాటు ధర అడిగినందుకు 765 మంది రైతులని కాల్చి చంపిందన్నారు. వారి ఆగడాలను ప్రశ్నించినందుకు ప్రతిపక్ష నాయకులను జైళ్లకు పంపిస్తుందన్నారు. పేదల సంక్షేమాన్ని మరిచి అదానీ, అంబానీలకు లక్షల కోట్లు దోచిపెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులంతా రాజకీయాల్లోకి వచ్చి భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. శతకోటీశ్వరులై చట్టసభలకు పోతున్నారన్నారు. వారు వాళ్ల సంపదను కాపాడుకోవడానికే చూస్తారు తప్ప పేదల గురించి పట్టదని చెప్పారు. అందుకే ఈ ఎన్నికల్లో పేదప్రజల పక్షాన నికరంగా పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలన్నారు. పేదల పక్షాన పోరాడుతున్న పార్టీ ఏదైనా ఉంది అంటే అది సీపీఐ(ఎం) మాత్రమే అని అన్నారు. నిరంతరం ప్రజాసమస్యలపై పనిచేస్తున్న భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని...13లో

12 మంది మావోయిస్టులు హతం



ఎన్నికల వేళ బీజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్

మరోసారి రక్తమోడిన అడవితల్లి

న్యూఢిల్లీ / బీజాపూర్ : అడవితల్లి మళ్లీ రక్తమోడింది. భద్రతాబలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీస్థాయిలో కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు చనిపోయారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలో పిడియా గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో శుక్రవారం ఈ ఎదురుకాల్పులు జరిగాయి. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి ...13లో

మటన్, మంగళసూత్రాలే


మీ ప్రచారాస్త్రాలా?

అభివృద్ధి గురించి ఎందుకు మాట్లాడరు?

కాంగ్రెస్‌ను విమర్శించడం ద్వారానే ఓట్లు అడుగుతున్నారు

టెంపోల్లో డబ్బు తరలిస్తుంటే, బీజేపీ ప్రభుత్వం ఏం చేస్తోంది ?

తెలంగాణకు ఏమిచ్చారో మోడీ చెప్పాలి : కాషాయ పార్టీపై ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఫైర్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పదేండ్లలో బీజేపీ ప్రభుత్వం దేశానికి చేసిన అభివృద్ధి ఏంటో చెప్పకుండా మొఘలుల మటన్, హిందువుల మంగళసూత్రాలు, ముస్లిం రిజర్వేషన్లనే ప్రచార అస్త్రాలుగా ఎంచుకుందని ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. ప్రధాని మోడీ దేశాన్ని అభివృద్ధి చేయకపోగా...దాన్నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. చేసిన పనులను చెప్పి ఓట్లు అడిగే ధైర్యంలేని మోడీ...కాంగ్రెస్‌ను విమర్శించడం ద్వారా ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు అంబానీ, అదానీలు టెంపోల్లో డబ్బులు ముట్టజెపుతున్నారనీ, తమ పార్టీ వాళ్లు టెంపోల్లో డబ్బులు పంచుతున్నారంటూ ఆయన మరో అబద్ధపు ప్రచారాన్ని తెరపైకి తెచ్చారనీ, డబ్బు తరలిస్తుంటే కేంద్ర ప్రభుత్వ సంస్థలేం చేస్తున్నాయని నిలదీశారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఓ ప్రముఖ హోటల్‌లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఏఐసీసీ నేతలు నాసర్ హుస్సేన్, మన్సూర్ అలీ, రాష్ట్ర నాయకులు మధుయాష్కీగౌడ్, జే గీతారెడ్డి, ప్రొటోకాల్ చైర్మెన్ హర్కర వేణుగోపాల్, మీడియా కమిటీ చైర్మెన్ రామ్మోహన్‌రెడ్డితో కలిసి ఖర్గే విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణకు వచ్చిన ప్రధాని మోడీ ఈ రాష్ట్రానికి పెద్ద ప్రాజెక్టు ఏమి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలమేరకు పథకాలు అమలు చేస్తున్నామన్నారు. 'బీజేపీ మాత్రం అభివృద్ధి గురించి చెప్పి ఓట్లు అడగదు. కాంగ్రెస్‌పై నిందలు మోపడం ద్వారా ఆ పార్టీ నేతలు ఓట్లు అడుగుతారు. హస్తం పార్టీ తమకు పోటీయే కాదంటూనే పదేపదే బీజేపీ మాపై విమర్శలు చేస్తున్నది. మా పార్టీకి భయపడుతున్నందునే పదేపదే ఆరోపణలు చేస్తున్నారు. నల్లధనం వెలికితీస్తామని ఎన్నో ప్రగల్భాలు పలికారు. దాని ప్రయోజనాలను వారి మిత్రులకే అందజేశారు' అని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధనవంతుల ఆస్తులు లాక్కుని పేదలకు పంచుతారంటూ మోడీ దుష్ప్రచారం చేస్తున్నారని...13లో

అంబానీ,అదానీలకే

మోడీ నజరానాలు



- చేనేతపై జీఎస్టీ
- స్కీములు ఎత్తేసిన మొదటి ప్రధాని మోడీయే..

గోదావరి నీళ్లు ఎత్తుకుపోయేందుకు కుట్ర

మేము ఆర్డర్లు ఇచ్చినన్నాళ్లూ చేనేతలకు పని

కాంగ్రెస్ బకాయిలు ఇవ్వదు..పనీ కల్పించదు

సిరిసిల్లలో రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లో మాజీ సీఎం కేసీఆర్

సిద్దిపేట సభతో బస్సు యాత్ర ముగింపు

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / సిరిసిల్ల టౌన్/ సిద్దిపేట

'బీజేపీ ఎజెండాలో పేదలు లేరు.. పెద్దపెద్ద గద్దలే ఉన్నాయి. పదేండ్ల పాలనలో పేదల కోసం ఏ ఒక్క పనీ చేయని మోడీ అంబానీ, అదానీల కోసమే పని చేశారు.. చేనేతలపై జీఎస్టీ వేసి, వారి సంక్షేమా న్ని, స్కీములను ఎత్తేసిన మొట్టమొదటి ప్రధాని నరేంద్ర...13లో

మేం పంపిన డబ్బులు

అక్రమార్కుల జేబుల్లోకి..

ప్రాజెక్టుల పేరుతో బీఆర్ఎస్ దోచుకుంది

- నేడు అదే దారిలో కాంగ్రెస్...
- రిజర్వేషన్లకు మోడీ చౌకీదారు
- ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు తొలగించి ముస్లింలకు కాంగ్రెస్ మేలు చేసే యత్నం
- కులమతాలను రెచ్చగొడుతున్న ఆ పార్టీలను ఓడించండి : నారాయణపేట బీజేపీ జనసభలో ప్రధాని మోడీ

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

"తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేంద్రం నుంచి కోట్లాది రూపాయలు పంపాం.. అవి ప్రజలకు చేరకుండా అక్రమార్కుల జేబులు నిండాయి. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను కాపాడటంలో చౌకీదారుగా పని చేస్తా. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం కుదుర్చుకున్నాయి. విలువలు లేకుండా ఇరువురూ ఒక్కటై బీజేపీ అభ్యర్థులను ఓడించే పనిలో ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను తొలగించి మైనార్టీలకు మేలు కలిగించే ఆ పార్టీలను చిత్తుగా ఓడించాలి." అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. నారాయణపేట...13లో



...11లో

మాజీ ఐజీ ప్రభాకర్‌రావుపై నాన్‌బెయిల్‌బుల్ వారెంట్

- ఓ న్యూస్ ఛానల్ సీఈఓపై కూడా

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి -హైదరాబాద్

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి ముద్దాయిగా ఉన్న ఎస్ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావుపైనా, ఆరో నిందితునిగా ఉన్న ఓ న్యూస్ ఛానల్‌కు చెందిన సీఈఓ శ్రవణ్‌కుమార్‌పైనా నాంపల్లి హైకోర్టు నాన్‌బెయిల్ బుల్ వారెంట్‌ను శుక్రవారం జారీ చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయంగా వైరి పక్షాలకు చెందిన నేతల ఫోన్లను ట్యాపింగ్ చేయడానికి ఎస్ఐబీ ఐజీ ప్రభాకర్‌రావు తన కింది స్థాయి అధికారులను ఉసిగొల్పారనే ఆరోపణలున్నాయి. ఏయే నాయకుడి ఫోన్ ట్యాపింగ్ చేయాలి? ఎన్నికల సమయంలో వారి వాహనాలపై ఎలా నిఘా పెట్టాలి? వారి ఫోన్లను ట్యాపింగ్ చేసి డబ్బులను ఏవిధంగా స్వాధీనం చేసుకోవాలి? అనే విషయంపై ప్రభాకర్‌రావు ఒక టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నారనే ప్రధాన ఆరోపణ ఉంది. దీనిపై ప్రభాకర్‌రావు ఆదేశాలు జారీ చేసిన విషయం వాస్తవమేనని ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన నగర్ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు, అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, డీఎస్పీ ప్రణీత్‌రావు స్పెషల్ అధికారుల దర్యాప్తులో వెల్లడించారు. అంతేగాక, ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన పరికరాలను ఓ న్యూస్ ఛానల్‌కు చెందిన సీఈఓ శ్రవణ్ కుమార్ పర్యవేక్షణలో వారి ఆఫీసులో ఉంచినట్టు కూడా వాంగ్మూలం ఇచ్చారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదుకు కొద్ది రోజుల ముందే ప్రభాకర్‌రావు, శ్రవణ్‌కుమార్ దేశం విడిచిపోయినట్టు పోలీసులకు సమాచారం అందింది. దర్యాప్తు అధికారులు వారి కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టారు. వారి జాడ తెలియకపోవడంతో వారిపై కోర్టు ద్వారా నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను తీసుకున్నారు. మాజీ ఐజీ ప్రభాకర్‌రావు, శవణ్‌కుమార్‌లను అరెస్టు చేయడానికి నాంపల్లి కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్‌లను జారీ చేసిందని హైదరాబాద్ నగర పశ్చిమ మండల డీసీపీ విజయ్‌కుమార్ నవతెలంగాణతో తెలిపారు. ఈ వారెంట్‌తో పాటు తాము సందర్భాన్ని బట్టి రెడ్ కార్నర్ నోటీసును కూడా జారీ చేసే అవకాశముందని ఆయన చెప్పారు. త్వరలోనే వారిద్దరినీ అదుపులోకి తీసుకుంటామన్నారు. అయితే, తాను అమెరికాలో ఉన్నాననీ, క్యాన్సర్ వ్యాధికి చికిత్స తీసుకుంటున్నానని పేర్కొంటూ ప్రభాకర్‌రావు ఒక అఫిడవిట్‌ను రెండు రోజుల క్రితం నాంపల్లి కోర్టులో తన న్యాయవాది ద్వారా సమర్పించారు.

ఫారం-జీ (తిరిగి జారీచేయబడినది)

ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానం

గతి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ భస్మే పవర్ ప్రైవేట్ లిమిటెడ్
రంగ్‌పో-రోర్తంగ్ రోడ్, భస్మే, సిక్కింలోని నిర్మాణంలో ఉన్న హైడ్రో పవర్ ప్లాంట్

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36ఎ యొక్క సబ్-రెగ్యులేషన్ (1) క్రింద)

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ డెటార్ పేరు PAN/CIN/ LLP నెం.తోపాటు	గతి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ భస్మే పవర్ ప్రైవేట్ లిమిటెడ్ CIN: U51909TG2002PTC039122 | PAN: AABCD7381B
2.	రిజిస్టర్డ్ ఆఫీసు చిరునామా	101/105, 4వ అంతస్తు, సూర్య టవర్స్, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500003
3.	వెబ్‌సైట్ యొక్క యూఆర్ఎల్	http://gatiinfracirp.com
4.	స్థిర ఆస్తుల మెజారిటీ ఉన్న స్థలం వివరాలు	రంగ్‌పో-రోర్తంగ్, భస్మే, ఈస్ట్ సిక్కిం-737132 వద్ద ప్రాజెక్టు నిర్మాణ స్థలంలో ప్లాంట్ ప్రాజెక్ట్
5.	ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల ఇన్‌స్టాల్డ్ సామర్థ్యం	ప్రతిపాదిత 62 మెగావాట్ల హైడ్రో ప్రాజెక్టు
6.	చివరి ఆర్థిక సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం & విలువ	2016 నుండి ప్రాజెక్టు నిలిపివేయబడింది
7.	ఉద్యోగులు/ కార్మికుల సంఖ్య	నిల్
8.	రెండు సంవత్సరాల ఇటీవలి ఆర్థిక నివేదికలు ... సహా మరిన్ని వివరాలు ఎక్కడ లభించును	వివరాలను ఇమెయిల్ ద్వారా కోరవచ్చును gatiinfra.ibc@gmail.com
9.	కోడ్‌లోని సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజల్యూషన్ దరఖాస్తుదారులకు అర్హత ... ఎక్కడ లభించును	వివరాలను ఇమెయిల్ ద్వారా కోరవచ్చును gatiinfra.ibc@gmail.com
10.	ఆసక్తి వ్యక్తీకరణకు స్వీకరణకు చివరి తేది	26.05.2024
11.	ప్రొవిజనల్ రిజల్యూషన్ దరఖాస్తుదారుల జాబితా జారీ తేది	29.05.2024
12.	ప్రొవిజనల్ లిస్ట్ అభ్యంతరాలు సమర్పించు చివరి తేది	03.06.2024
13.	రిజల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేది	06.06.2024
14.	రిజల్యూషన్ ప్లాన్ కొరకు ... సమాచార మెమొరాండం ... జారీ తేది	11.06.2024
15.	రిజల్యూషన్ ప్లాన్స్ సమర్పించుటకు చివరి తేది	11.07.2024
16.	ఇఓఐ దాఖలుకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	gatiinfra.ibc@gmail.com

తేది: 11-05-2024
ప్రదేశం: ముంబయి, మహారాష్ట్ర

సం/-
అన్షుల్ గుప్తా
రిజల్యూషన్ ప్రొఫెషనల్
రిజిస్టర్ నెం.: IBBI/IPA-002/IP-N00310/2017-2018/10899
ఐబిబిఐ రిజిస్టర్డ్ చిరునామా: 410, 4వ అంతస్తు, బ్లూ రోజ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, మెట్రోమాల్ దగ్గర, బొరివలి ఈస్ట్, ముంబయి సిటీ, మహారాష్ట్ర-400066
Email: gatiinfra.ibc@gmail.com, contactanshulgupta@gmail.com

ఫామ్ నెం. ఐఎన్‌సి-25ఎ

పబ్లిక్ కంపెనీని ప్రైవేట్ కంపెనీగా మార్చుట కొరకు ప్రకటన

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ రీజినల్ డైరెక్టర్,సౌత్ ఈస్టర్న్ రీజియన్,హైదరాబాద్ ఎదుట కంపెనీల చట్టం,2013 విషయంలో, కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 14 మరియు కంపెనీలు (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని నిబంధన 41 ప్రకారం..

మరియు

ఎం/ఎస్. సుజనా యూనివర్సల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, విషయంలో దాని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం: యూనిట్ నెం.204,అశోకా క్యాపిటల్, రోడ్డు నెం.2, బంజారాహిల్స్,హైదరాబాద్, తెలంగాణ, ఇండియా,500034. ....దరఖాస్తుదారు

...

తేది : 10/05/2024
ప్రదేశం : హైదరాబాద్

దరఖాస్తుదారు కొరకు మరియు తరఫున,
ఎం/ఎస్. సుజనా యూనివర్సల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
సం/- నరేంద్ర వసంత
మేనేజింగ్ డైరెక్టర్
డిఐఎన్ : 10496012

రిజిస్టర్డ్ ఆఫీస్ చిరునామా : యూనిట్ నెం.204,అశోకా క్యాపిటల్, రోడ్డు నెం.2, బంజారాహిల్స్,హైదరాబాద్, తెలంగాణ, ఇండియా,500034.

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-II లో, కర్నాటక కొరకు

ఓ.ఏ. నెం.1133/2021

...

Canara Bank — వివేకానందనగర్ బ్రాంచ్, కూకట్‌పల్లి, హైదరాబాద్.

Email Id: cb2486@canarabank.com

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2))

రిఫరెన్స్ : 2486666001677 & 2486666001818 — తేది : 12.02.2024

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు, దిగువ సదరు రుణం/ క్రెడిట్ వసతులకు ఆస్తుల తాకట్టు ద్వారా తగిన హామీ చూపబడినవి, మరింత స్పష్టంగా దిగువ షెడ్యూలులో వివరించబడినది, మా పేరున మీరు నిర్వహించిన సంబంధిత పత్రాల వర్సు ద్వారా నిర్వహించబడినది. నిర్ణీత నియమ నిబంధనల ప్రకారం మీరు మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందున, డెట్ నాన్-పర్ఫార్మింగ్ అసెట్‌గా బ్యాంకు వర్గీకరించింది. కావున, పూర్తి బాకీలను తిరిగి చెల్లించమని మిమ్మల్ని కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలంగా నోటీసు జారీచేస్తున్నాం.

టు, రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారు: గురజాల సత్యరవికుమార్ (రుణగ్రహీత)
బాకీపడిన మొత్తం లయబిలిటీ:- 1) రూ.4,24,853/- (రూపాయలు నాలుగు లక్షల, ఇరవై నాలుగువేల, ఎనిమిది వందల యాభై మూడు మాత్రమే)., 2) రూ.73,078/- (రూపాయలు డెబ్బైమూడు వేల,డెబ్బై ఎనిమిది మాత్రమే), దానిపై వడ్డీ మరియు ఇతర వ్యయాలతో.
ఎన్‌పిఎ తేది: 10.02.2024 , రుణఖాతా నెం: 2486666001677, స్టాఫ్ హౌసింగ్ లోన్, మంజూరైన తేది: 18.03.2005,రుణఖాతా నెం:2486666001818, స్టాఫ్ హౌసింగ్ లోన్, మంజూరైన తేది: 10.11.2005

సెక్యూరిటీ అసెట్స్ వివరాలు:- నెం.114 కలిగిన ప్లాట్‌లోని మొత్తం భూమి, ప్లాట్ నెంబర్లు 113 & 114లోని మొత్తం 476.66 చ.గజాలలో పడమరవైపున ఉన్న 200 చ.గజాల విస్తీర్ణం, సర్వే నెంబర్లు :301,302,303,352,367 & ఎఎంపి :368, ఇస్నాపూర్ వద్ద ఉన్నది, ఎం.పి.పి.పటాన్‌చెరు, జెడ్.పి.పి. మెదక్, సంగారెడ్డి వద్ద,రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా : సంగారెడ్డి. రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, సంగారెడ్డి వద్ద మరియు సరిహద్దులు:- ఉత్తరం: పొరుగువారి ఇల్లు. దక్షిణం:33' వెడల్పు రోడ్.
తూర్పు: శ్రీమతి జి వరలక్ష్మీదేవికి చెందిన ఆస్తి, పడమర: ప్లాట్ నెం.115, (టైటిల్ హోల్డర్ పేరు: జిఎస్ రవికుమార్).

ఒకవేళ పైన పేర్కొన్న వ్యక్తులైన మీరు ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసులోని నియమాలలో పైన చూపినట్లుగా తదుపరి వడ్డీ మరియు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులతోసహా మీరు బాకీయున్న పైన పేర్కొన్న మొత్తాలను, తిరిగి చెల్లించుటలో మీరు విఫలం చెందినచో, సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను వినియోగిస్తుంది. తదుపరిగా, మా అనుమతి లేకుండా ఏదేని విధానంలో షెడ్యూలులో పేర్కొన్న సెక్యూర్డు అసెట్స్‌తో ఏదేని రూపంలో లావాదేవీల నుండి మీరు నిషేధించబడినారు. సంబంధిత చట్టం/ అమలులోవున్న ఏదేని చట్టం క్రింద మాకు లభించిన ఏదేని ఇతర హక్కులకు దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడినది. సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) లోని నిబంధనలమేరకు మీ శ్రద్ధను ఆహ్వానిస్తున్నాం. డిమాండ్ నోటీసును బ్రాంచ్ రికార్డుల్లో చివరగా నమోదైన మీ చిరునామాకు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా జారీచేయబడినది.

తేది : 12-02-2024 ప్రదేశం : హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (punjab national bank)

శాఖా కార్యాలయం : ఎమ్‌సిసి, సికింద్రాబాద్, 126, సరోజిని దేవి రోడ్డు, సెంట్రో ఎదురు, పారడైజ్ సర్కిల్, సికింద్రాబాద్-500003.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (సర్ఫేసీ) యొక్క సెక్షన్ 13 (2) క్రింద నోటీసు.

టు : రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు : 1. మెసెర్స్. ఎక్సెలోల్ ఇన్‌ఫ్రాకాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, 3-5-1091/8, 2వ అంతస్తు, వెంకటేశ్వర కాలనీ, నారాయణగూడ, హైదరాబాద్-500029. 2. శ్రీ ఓగిరాల వెంకట దుర్గా ప్రసాద్, 3-5-1091/8, 2వ అంతస్తు, వెంకటేశ్వర కాలనీ, నారాయణగూడ, హైదరాబాద్-500029. 3. శ్రీమతి. ఓగిరాల రాధ, 3-5-1091/8, 2వ అంతస్తు, వెంకటేశ్వర కాలనీ, నారాయణగూడ, హైదరాబాద్-500029. 4. మెసెర్స్. అస్పైర్ యుటిలిటీస్ ప్రైవేట్ లిమిటెడ్, 3-6-106/1వ అంతస్తు, హిమాయత్ నగర్, మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500029. 5. శ్రీమతి. ... ఫ్లాట్ నం.301, ... విక్టోరియా మెట్రో స్టేషన్ వద్ద, హైదరాబాద్-35. 6. శ్రీ కోట శివ కుమార్, ఫ్లాట్ 28 హెచ్, హౌ.నం.1-4-62/1సి, స్నేహ నగర్ కాలనీ, హబ్సిగూడ, హైదరాబాద్-7.
రిఫ్ : మెసెర్స్.ఎక్సెలోల్ ఇన్‌ఫ్రాకాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా అందుబాటులో ఉన్న క్రెడిట్ సౌకర్యాలకు సంబంధించిన ఎకౌంట్ నం.లు.: 10414015000398, 01817025004548, 01817121000296 & 018110EG00000012

క్రసం.	సౌకర్యం	మంజూరయిన పరిమితి	02.05.2024 నాటికి బకాయి మొత్తం
1	క్యాష్‌క్రెడిట్ - 10414015000398	5,00,00,000.00	6,07,17,743.16
2	టర్మ్ లోన్ - 01817025004548	1,36,00,000.00	20,57,447.00
3	GECL- 01817121000296	74,00,000.00	10,54,250.60
4	GECL Ext- 018110EG00000012	38,00,000.00	35,66,925.60
		7,48,00,000.00	6,73,96,366.36

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం 02.05.2024 నాటికి వాయిదాలు/వడ్డీ/అసలు రుణం చెల్లించనందున, ఖాతా/లు నాన్-పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడ్డాయి.
02.05.2024 నాటికి బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తం రూ.6,73,96,366.36/- (ఆరు కోట్ల డెబ్బై మూడు లక్షల తొంభై ఆరు వేల మూడు వందల అరవై ఆరు రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే) పూర్తిగా చెల్లించే వరకు (ఇకపై "సెక్యూర్డ్ డెట్"గా సూచిస్తారు) తదుపరి వడ్డీతో, జరిమానా వడ్డీ, ఛార్జీలు, ఇప్పటికే చెల్లించిన తక్కువ మొత్తం.
డిమాండ్ నోటీసు తేది : 03.05.2024

పైన పేర్కొన్న సౌకర్యాల క్రింద అత్యుత్తమమైన వాటిని భద్రపరచడానికి, మీరు ఈ క్రింది ఆస్తులు/ఆస్తులకు సంబంధించి సృష్టించబడిన సెక్యూర్డ్ ఇంట్రస్ట్ :

క్రసం.	సౌకర్యం	సెక్యూరిటీ
1	క్యాష్ క్రెడిట్	స్టాకులు, స్వీకరించవలసినవి మరియు ఇతర ప్రస్తుత ఆస్తుల హైపోథికేషన్
2	టర్మ్ లోన్	బ్యాంకు ఫైనాన్స్ నుండి సృష్టించబడిన మెషినరీ యంత్రాల హైపోథికేషన్
3	GECL	ఇప్పటికే ఉన్న సెక్యూరిటీలపై 2వ ఛార్జ్

రూ.6,73,96,366.36/- (ఆరు కోట్ల డెబ్బై మూడు లక్షల తొంభై ఆరు వేల మూడు వందల అరవై ఆరు రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే) పూర్తిగా చెల్లించే వరకు (ఇకపై "సెక్యూర్డ్ డెట్"గా సూచిస్తారు) తదుపరి వడ్డీతో, జరిమానా వడ్డీ, ఛార్జీలు, ఇప్పటికే చెల్లించిన తక్కువ మొత్తాన్ని ఈ నోటీసు తేది నుండి 60 (అరవై) రోజులలోపు చెల్లించాలని కోరడమైనది. ...

ఇతర సురక్షిత ఆస్తులను అమలు చేయడానికి మేము మా హక్కులను కలిగి ఉన్నాము.
దయచేసి ఈ నోటీసు కింద ఈ డిమాండ్‌కు అనుగుణంగా ఉండండి మరియు అన్ని అసహ్యకరమైన విషయాలను నివారించండి. పాటించని పక్షంలో, అన్ని ఖర్చులు మరియు పర్యవసానాలకు మిమ్మల్ని బాధ్యులను చేస్తూ తదుపరి అవసరమైన చర్య తీసుకోబడతాయి. బ్యాంక్‌కు పక్షపాతం లేకుండా డిఆర్‌టి/కోర్టు ముందు చట్టపరమైన చర్య తీసుకునే ఈ నోటీసు జారీ చేయబడుతుంది.

తేది : 03.05.2024, ప్రదేశం : హైదరాబాద్ — సం/- చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

INCON ENGINEERS LIMITED

B-6/3, I.D.A., UPPAL, HYDERABAD-500039.
CIN : L74210TG1970PLC001319

ప్రకటన

... www.bseindia.com, www.cse-india.com, www.incon.in ...

For INCON ENGINEERS LTD.,
ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-05-2024

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ (Can Fin Homes Ltd)

చిరునామా: # 5-9-100, బాయిన్ బ్రేడ్ హౌస్, పి.జి.రోడ్, నాంపల్లి, హైదరాబాద్-500001. CIN: L85110KA1987PLC008699
e-mail: hyderabad@canfinhomes.com
టెలిఫోన్ నెం: 040-23231626, 23233385

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1) (స్థిరాస్తి) కొరకు)

...

తేది: 09-05-2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

NETTLINX — Your Power to Communicate

NETTLINX LIMITED
Registered office: 5-9-22, 3rd Floor, My Home Sarovar Plaza, Secretariat Road, Saifabad, Hyderabad - 500 063 Tetangana State. India. Tel :+91-40-23232200 | Fax. +91-40-23231610
URL : www.nettlinx.com, E-mail:info@nettlinx org | CIN: L67120TG1994PLC016930

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం

పూర్తి మొత్తాలు భారతీయ రూపాయలు లక్షల్లో, షేర్‌డాటా మినహా

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 31-Mar-24 (ఆడిట్‌చేసినవి)	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 31-Dec-23 (ఆడిట్‌చేయనివి)	స్టాండ్అలోన్ ముగిసిన సంవత్సరం 31-Mar-24 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31-Mar-24 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31-Dec-23 (ఆడిట్‌చేయనివి)	కన్సాలిడేటెడ్ ముగిసిన సంవత్సరం 31-Mar-24 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	637.82	426.74	2,002.82	1,194.85	640.48	3,288.86
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	309.34	155.59	877.45	470.85	173.58	1,129.56
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	309.34	155.59	877.45	470.85	173.58	1,129.56
4	పన్ను వ్యయాలు						
	(1) ప్రస్తుత పన్ను	73.99	54.89	241.83	114.62	62.10	312.36
	(2) ముందరి కాలవ్యవధి పన్నులు	1.90	-	1.90	1.97	-	1.97
	(3) వ్యత్యాస పన్ను	6.42	(6.27)	(0.14)	6.74	(6.06)	0.29
	మొత్తం పన్ను	82.32	48.62	243.60	123.33	56.04	314.62
5	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	227.02	106.98	633.85	347.52	117.54	814.94
6	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం						
	లాభం లేదా నష్టాల ఖాతాకు తిరిగివర్గీకరించబడని ఐటంలు						
	పోస్ట్ ఎంప్లాయిమెంట్ ఆబ్లిగేషన్స్ పై వాస్తవ లాభాలు/(నష్టం)	-	-	-	-	-	-
	... (ఎఫ్‌విటిఓసిఐ) ఈక్విటీ సెక్యూరిటీల ద్వారా ముఖ విలువపై నికర (నష్టం)/ లాభం	37.02	-	37.02	246.61	-	246.61
	లాభం లేదా నష్టాల ఖాతాకు తిరిగివర్గీకరించబడని ఐటంలపై ఆదాయ పన్ను	(10.30)	-	(10.30)	(64.79)	-	(64.79)
	లాభం లేదా నష్టాల ఖాతాకు తిరిగివర్గీకరించబడని పూర్తి ఐటంలు	26.72	-	26.72	181.82	-	181.82
	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	253.74	106.98	660.57	529.34	117.54	996.76
	మైనారిటీ వడ్డీ	-	-	-	0.31	(0.05)	(0.73)
	పన్నులు, మైనారిటీ వడ్డీ తరువాత నికర లాభం/(నష్టం)	253.74	106.98	660.57	529.03	117.59	997.49
7	ఈక్విటీ వాటా మూలధనం	2,417.66	2,417.66	2,417.66	2,417.66	2,417.66	2,417.66
8	వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (వార్షికం కానిది)						
	1) బేసిక్	0.94	0.44	2.62	1.44	0.49	3.37
	2) డైల్యూటెడ్	0.94	0.44	2.62	1.44	0.49	3.37

ఎ) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్‌రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ (యుఆర్ఎల్ ఆఫ్ ఫైలింగ్స్: www. bseindia.com, www.msei.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.nettlinx.com) నందు అందుబాటులో ఉన్నాయి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For NETTLINX LIMITED
సం/-
డా.మనోహర్ లోకా రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN:00140229

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10-05-2024

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CIN: L85110KA1987PLC008699.
చిరునామా: 5-9-100, బాయిన్ బ్రేడ్ హౌస్, పి.జి.రోడ్, నాంపల్లి, హైదరాబాద్-500001. e-mail: hyderabad@canfinhomes.com, Telephone No.: 040-23231626, 23233385.

డిమాండు నోటీసు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద

ఏదైతే, దిగువ సంతకందారులు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, SARFAESI చట్టం ప్రకారం మరియు రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద ...

క్ర. సం.	రుణగ్రహీతలు/ హామీదారుల పేరు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం క్లెయిమ్ చేసిన మొత్తం	సెక్యూర్డు ఆసెట్ వివరాలు	ఎన్‌పిఏ తేది
1	...	బకాయి మొత్తం: రూ.75,45,106/- ... డిమాండ్ నోటీసు తేది: 03-05-2024	...	30-04-2024
2	...	బకాయి మొత్తం: రూ.34,73,553/- ... డిమాండ్ నోటీసు తేది: 03-05-2024	...	30-04-2024
3	...	బకాయి మొత్తం: రూ.22,14,511/- ... డిమాండ్ నోటీసు తేది: 03-05-2024	...	30-04-2024
4	...	బకాయి మొత్తం: రూ.19,60,514/- ... డిమాండ్ నోటీసు తేది: 03-05-2024	...	30-04-2024

తేది: 10-05-2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

TCI EXPRESS — LEADER IN EXPRESS

టిసిఐ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్
CIN: L62200TG2008PLC061781
రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం.లు 306& 307, 1-8-271 నుండి 273, అశోక భూపాల్ చాంబర్స్, ఎస్.పి.రోడ్, హైదరాబాద్-500 003 (టిజి)
కార్పొరేట్ ఆఫీస్: టిసిఐ హౌస్, 69, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, సెక్టార్-32, గురుగ్రామ్-122001, హర్యానా.
Tel: +91 124 2384090| E-mail: secretarial@tciexpress.in| Website : www.tciexpress.in

(రూ.కోట్లలో)

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం/ సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 31-03-24 ఆడిట్‌చేసినవి	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 31-03-23 ఆడిట్‌చేసినవి	స్టాండ్అలోన్ ముగిసిన సంవత్సరం 31-03-24 ఆడిట్‌చేసినవి	స్టాండ్అలోన్ ముగిసిన సంవత్సరం 31-03-23 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31-03-24 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31-03-23 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ ముగిసిన సంవత్సరం 31-03-24 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ ముగిసిన సంవత్సరం 31-03-23 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	319.04	327.92	1,260.97	1,248.18	319.04	327.92	1,260.97	1,248.18
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	41.51	50.87	173.97	184.53	41.51	50.87	173.97	184.53
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు తరువాత)	41.51	50.87	173.97	184.53	41.51	50.87	173.97	184.53
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు తరువాత)	31.59	38.45	131.69	139.28	31.59	38.45	131.69	139.28
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	32.24	37.28	132.26	137.84	32.24	37.28	132.26	137.84
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.2/-)	7.67	7.66	7.67	7.66	7.67	7.66	7.67	7.66
7	ఇతర ఈక్విటీ	-	-	696.38	588.71	-	-	696.32	588.71
8	వాటా ఒక్కింటికి రాబడి -ఇపిఎస్ (వార్షికం కానిది)-రూ.లలో	-	-	-	-	-	-	-	-
	బేసిక్ వాటా ఒక్కింటికి రాబడి	8.24	10.04	34.36	36.24	8.24	10.04	34.36	36.24
	డైల్యూటెడ్ వాటా ఒక్కింటికి రాబడి	8.22	10.00	34.27	36.20	8.22	10.00	34.27	36.20

గమనికలు:
1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ఎక్స్ఛేంజీతో దాఖలుచేసిన ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరాని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్లు: (www.bseindia.com మరియు www.nseindia.com) పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (www.tciexpress.in) పై అందుబాటులో ఉంటాయి.
2) 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి కంపెనీ యొక్క ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఆ తరువాత 10 మే, 2024న నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి. వాటికి సంబంధించి పరిమిత సమీక్షను కంపెనీ చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు.
3) దీని డబ్ల్యుఓఎస్ ఫలితాలతో కన్సాలిడేటెడ్ అంకెలు, డబ్ల్యుఓఎస్ బోర్డు ద్వారా సమీక్షించబడినవి మరియు ఆ తరువాత కంపెనీ బోర్డుకు సమర్పించబడినవి.
4) సంవత్సరం 2023-24 @100% (అనగా రూ.2.00 చొప్పున ముఖ విలువగల వాటాకు రూ.2/- చొప్పున) తుది డివిడెండ్ చెల్లించుటకు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు సిఫారసు చేశారు జరగబోయే వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారుల ఆమోదానికి ప్రకారం ఉంటాయి. మధ్యంతర డివిడెండ్‌కు అదనంగా సరాసరి మొత్తం 300% అనగా రూ.2.00 చొప్పున ముఖ విలువగల ఈక్విటీ వాటాకు రూ.6.00 చొప్పున, ఆర్థిక సంవత్సరం 2023-24 కాలంలో ప్రకటించబడును.

టిసిఐ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ కొరకు
డిపి అగర్వాల్
(ఛైర్మన్)

ప్రదేశం: గురుగ్రామ్
తేది: 10 మే, 2024



మోడీ పనైపోయింది..

- దేశానికి ప్రధాని కాలేరు
- ఈసారి ఇండియా తుపానే : రాహుల్

కనౌజి (యూపీ) : ఉత్తరప్రదేశ్‌లో ఇండియా బ్లాక్ తుపాను వస్తోందని, ఈసారి నరేంద్ర మోడీ ప్రధాని పదవిని చేపట్టలేరని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ శుక్రవారం వ్యాఖ్యానించారు. "ఈసారి మోడీ ప్రధాని కాలేరని కావాలంటే రాసిస్తా, ఇక అదంతా ముగిసిన అధ్యాయమే." అని కనౌజిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ పేర్కొన్నారు. ఈ స్థానం నుండి సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పోటీ చేస్తున్నారు. రాహుల్, అఖిలేశ్‌లతో పాటూ ఆప్ నేత సంజయ్ సింగ్ కూడా ఈ ర్యాలీలో ప్రసంగించారు. ఈసారి ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ 17 స్థానాల్లో పోటీ చేస్తోంది. విద్వేషాలతో నిండిన బజారులో భారత్ జోడో యాత్ర, న్యాయ యాత్రలతో పాటుగా ప్రేమ దుకాణాలను ప్రారంభించామని రాహుల్ వ్యాఖ్యానించారు. వ్యాపారవేత్తలు అదానీ, అంబానీలతో కాంగ్రెస్‌కు సంబంధ బంధవ్యాలున్నాయని ఇటీవల మోడీ చేసిన ఆరోపణలను రాహుల్ తిప్పికొట్టారు. గత పదేండ్లలో మోడీ ఒక్కసారి కూడా వారి పేర్లను ప్రస్తావించలేదని, కానీ ఈసారి తనను కాపాడతారనుకుంటూ వారి పేర్లను చెబుతున్నారని అన్నారు. 'ఇండియా బ్లాక్ నన్ను చుట్టుముట్టింది, నేను ఓడిపోతున్నాను, దయచేసి నన్ను రక్షించండి, అదానీ, అంబానీ దయచేసి నన్ను కాపాడండి" అంటూ రాహుల్ ఎద్దేవా చేశారు. వారిద్దరూ మోడీకి అనుంగు మిత్రులని వ్యాఖ్యానించారు. రాహుల్ తమను విమర్శించకుండా ఆపేందుకు నల్ల ధనంతో నిండిన టెంపోలను కాంగ్రెస్ పార్టీ అందుకుందంటూ మోడీ బుధవారం విమర్శించారు. అదానీ ఏ టెంపోలో, ఏ తరహాలో డబ్బు పంపించారో మోడీకే తెలుసునంటూ రాహుల్ ఆ విమర్శలను తిప్పి కొట్టారు. గత సమాజ్‌వాదీ ప్రభుత్వ హయాంలో కనౌజిలో అభివృద్ధి బాగా జరిగిందని అఖిలేశ్ చెప్పారు. హైవేపై ప్రయాణించే ప్రజలకు తెలుసు, అది నిర్మించింది సమాజ్‌వాదీనే అని అన్నారు. రిజర్వేషన్లను ఆపేసేందుకు రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ చూస్తోందని ఆప్ నేత విమర్శించారు.

భారత్‌లో ఎన్నికలైతే.. పాకిస్తాన్‌పై చర్చలెందుకు..?

పదేండ్లలో ఏం చేశారో చెప్పండి..మోడీకి ప్రియాంక గాంధీ సూటి ప్రశ్న

అమేథీ : భారత్‌లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సమయంలో పాకిస్తాన్ గురించి ఎందుకు చర్చిస్తున్నారని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. పదేండ్ల పాలనలో దేశానికి ఏం చేశారో చెప్పాలని ఆమె ప్రధాని మోడీని సూటిగా ప్రశ్నించారు. దేశంలో నిరుద్యోగం రేటు 45 ఏండ్ల గరిష్టానికి చేరిందని అన్నారు. బీజేపీ వాస్తవ సమస్యలతో పాలక సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు. అమేథీలో శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి కిశోర్‌లాల్ శర్మ ప్రచారం సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్ ప్రకటనపై స్పందించారు. ఆ ప్రకటన పాతదని, ఇప్పుడు దాని గురించి ఎందుకు చర్చిస్తున్నారని



ప్రశ్నించారు. భారత్‌లోనా లేదా పాకిస్తాన్ లోనా ఎన్నికలు ఎక్కడ జరుగుతున్నాయని ప్రశ్నిస్తూ.. భారత్‌లో ఎన్నికలు జరుగుతున్నప్పుడు పాకిస్తాన్ గురించి ఎందుకు మాట్లాడాలని అన్నారు.

ఎన్నికల్లో గెలిచేందుకు హిందూ -ముస్లిం అంశంపై బీజేపీ వ్యాఖ్యలు చేస్తోందని..కానీ ప్రజలు కులం, మతం ప్రాతిపదికన ఎన్నికలు జరగాలని కోరుకోవడం లేదని అన్నారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరిగిందని అన్నారు. ధరలు పెరిగిపోవడంతో మార్కెట్లకు వెళ్లిన ప్రజలు అవసరమైన వాటిలో సగం కూడా కొనుగోలు చేయలేక వెనుతిరుగుతున్నారని అన్నారు. రైతులు సరైన జీవనోపాధి లేక బాధపడుతున్నారని తెలిపారు. డీజిల్‌తో పాటు వ్యవసాయానికి వినియోగించే వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని. వాటి గురించి ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నించారు. కులం, మతం పేరుతో బీజేపీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని, కానీ కాంగ్రెస్ ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతుల సమస్యలు వంటి వాస్తవ అంశాలతో పోటీ చేస్తున్నామని అన్నారు

కేజ్రీవాల్‌కు బెయిల్‌తో ఎన్నికలపై ప్రభావం



- సుప్రీంతీర్పు బీజేపీకి గట్టిదెబ్బే : కేరళ సీఎం పినరయి విజయన్

తిరువనంతపురం : సుప్రీంకోర్టు తీర్పు ప్రస్తుతం దేశంలో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతుందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు శుక్రవారం సుప్రీంకోర్టు జూన్ 1 వరకు మధ్యంతర బెయిల్ జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో సుప్రీంకోర్టు తీర్పు బీజేపీని గట్టి దెబ్బతీసిందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య విలువలను ధ్వంసం చేసేందుకు అన్ని విధాలా యత్నిస్తున్న పై ఈ తీర్పు తీవ్ర ప్రభావం చూపనుందని తెలిపారు. ప్రజల విశ్వాసంతో ఎన్నికల్లో పోటీ చేయడానికి బదులుగా బీజేపీ ప్రతిపక్షాల నోరు మూయించేందుకు మతపరమైన అంశాలతో పాటు అప్రజాస్వామ్య పద్ధతులను వినియోగిస్తోందని మండిపడ్డారు. అటువంటి అప్రజాస్వామ్య పద్ధతులన్నింటినీ సుప్రీంకోర్టు తీర్పు దెబ్బతీసిందని అన్నారు.





ఇండియా గెలుపే దేశానికి రక్ష

కార్పొరేట్లకే మోడీ 'వికసిత్ భారత్'

- రాజ్యాంగం, లౌకికవాదంపై తీవ్ర దాడి
- మోడీ పాలనలో సమాఖ్య స్ఫూర్తికి విఘాతం
- గుంటూరు ఎన్నికల ప్రచార సభలో సీతారాం ఏచూరి, డి రాజా

గుంటూరు : ఇండియా వేదిక గెలుపే దేశానికి రక్ష అని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. కార్పొరేట్ల కోసమే 'వికసిత్ భారత్' నినాదాన్ని మోడీ ఎత్తుకున్నారని విమర్శించారు. నేడు దేశం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉందన్నారు. రాజ్యాంగం, లౌకికవాదంపై తీవ్రమైన దాడి జరుగుతోందని, మోడీ పాలనతో సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలుగుతోందని తెలిపారు. బీజేపీని, దాని మిత్రులను ఓడించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఇండియా కూటమి బలపరిచిన గుంటూరు సీపీఐ ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, మంగళగిరి సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకరరావు, కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ గుంటూరులోని కొత్తపేటలో సీపీఐ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో వారు ప్రసంగించారు. సభకు గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షత వహించారు. సభ ప్రారంభానికి ముందు బీఆర్ స్టేడియం నుంచి సభాస్థలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్, వామపక్ష పార్టీల కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభలో ఏచూరి మాట్లాడుతూ క్లిష్టపరిస్థితుల నుంచి దేశాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ విజ్ఞతతో, దేశభక్తితో బీజేపీకి వ్యతిరేకంగా ఓటు వేసి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు. రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేసిన బీజేపీతో చంద్రబాబు, పవన్ కల్యాణ్ జతకట్టి ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారు. పార్లమెంటులో బీజేపీ ప్రతిపాదించిన అన్ని ప్రజా, రైతు వ్యతిరేక బిల్లులకూ టీడీపీ, వైసీపీ మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ ఫాసిస్టు రాజ్యాంగాన్ని తీసుకురావడానికి మోడీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలో వంద కోట్ల మంది వద్ద ఎంత సంపద ఉందో అంత సంపద 22 మంది మోడీ మిత్రుల వద్ద ఉందని వివరించారు. విభజన చట్టం అమలు చేయకుండా రాష్ట్రానికి మోడీ తీరని అన్యాయం చేసినా బీజేపీతో టీడీపీ, వైసీపీ, జనసేన అంటకాగుతున్నాయని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో మొదటి మూడు విడతల్లో బీజేపీ ఓడిపోతుందని సంకేతాలు రావడంతో మోడీ తన బాణీని మార్చారని, మతతత్వాన్ని రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. గత 70 ఏండ్లలో ఎప్పుడూ లేనంతా దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని తెలిపారు. దాదాపు 42 శాతం మంది పట్టభద్రులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఖాళీగా ఉన్నారన్నారు.

సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా మాట్లాడుతూ బీజేపీని, ఆ పార్టీకి మద్దతు ఇస్తున్న పార్టీలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సీపీఐ, సీపీఐ(ఎం), కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్ర విభజన చట్టంలో పొందుపర్చిన హామీలను బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తెలిపారు. నరేంద్ర మోడీని ప్రశ్నించలేని స్థితిలో టీడీపీ, జనసేన, వైసీపీ ఉండడం వల్ల రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగం, సెక్యులరిజం, ప్రజాస్వామ్యంపై దాడి చేస్తోందని వివరించారు. బీజేపీ హటావో... దేశ్‌కో బచావో నినాదాన్ని దేశ వ్యాప్తంగా ప్రజలు ఈ ఎన్నికల్లో అందుకున్నారన్నారు. ఓటమి భయంతో జాతులు, మతాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టేలా మోడీ ఉపన్యాసాలు చేస్తున్నారని విమర్శించారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్ మాట్లాడుతూ ఏపీ సీఎం జగన్ గత ఐదేండ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని, ప్రజల ఖాతాలో రూ.2.70 లక్షల కోట్లు జమ చేసినట్లు చెప్తున్నారని, మిగతా రూ.7.30 లక్షల కోట్లు ఏమయ్యాయని ప్రశ్నించారు.

మాజీ మంత్రి, రైతు నాయకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేసి రైతులకు లబ్ది చేకూరుస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఇండియా వేదికకు మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. ఈ సిఫారసులు అమలైతే రైతులకు కనీస మద్దతు ధర లభిస్తుందన్నారు. మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎంఎ.గఫూర్, వై.వెంకటేశ్వరరావు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పాశం రామారావు, సీపీఐ గుంటూరు లోక్‌సభ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, గుంటూరు తూర్పు అభ్యర్థి షేక్ మస్తాన్ వలి, కాంగ్రెస్ అభ్యర్థులు జాన్‌బాబు (గుంటూరు పశ్చిమ), కొరివి వినయ్‌కుమార్ (ప్రత్తిపాడు) తదితరులు పాల్గొన్నారు.

మీ ఓటు వేరేవాళ్లు వేసేశారా?..

పేపర్ బ్యాలెట్ ద్వారా ఓటేయొచ్చు

న్యూఢిల్లీ: మీరు పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసేసరికే మీ ఓటు అప్పటికే వేరేవాళ్లు వేసేశారా? అయితే మీరు మీ ఓటు వేయలేకపోయామని చింతించాల్సిన అవసరం లేదు. మీరు మళ్లీ మీ ఓటుహక్కును వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. ఈవీఎం ద్వారా కాకుండా.. పేపర్ బ్యాలెట్ ద్వారా మీరు మీ అభ్యర్థికి ఓటు వేయొచ్చు. మీ ఓటును వేరేవాళ్లు వేశారు అని మీకు తెలిసిన వెంటనే.. ప్రత్యేక ఓటింగ్ కంపార్ట్ మెంట్‌లోకి వెళ్లి.. ఓటరు బ్యాలెట్ పత్రాన్ని తీసుకెళ్లి, ఓటేయ దలచిన అభ్యర్థి ఎన్నికల గుర్తుపై స్వస్తిక్ ముద్రను వేయాలి. మీరు ఓటు ఎవరికి వేశారో బయటకు తెలియకుండా ఆ బ్యాలెట్ పత్రాన్ని మడిచి కంపార్ట్‌మెంట్ బయటకి వచ్చి ప్రిసైడింగ్ అధికారికి అదజేయాలి. ఆ బ్యాలెట్ పత్రాన్ని టెండర్ ఓటుగా ప్రిసైడింగ్ అధికారి మార్క్ చేసి ప్రత్యేక ఎన్వలప్‌లో వేరుగా ఉంచుతారు. టెండర్ బ్యాలెట్ ఓటర్ల వివరాలను ప్రిసైడింగ్ అధికారులు ఫారం- 17 బీలో రికార్డు చేస్తారు. దొంగ ఓటరు అని అభ్యర్థి తరపు ఏజెంట్లకు అనుమానమొస్తే.. రెండు రూపాయలు చెల్లించి సవాల్ చేయవచ్చు. అప్పుడు ఆ ఓటరు గుర్తింపు నిర్ధారించడానికి ప్రిసైడింగ్ అధికారి విచారణ జరుపు తారు. ఓటరు గుర్తింపు నిర్ధారణ జరిగితే ఓటేసెందుకు వారికి అవకాశం కల్పిస్తారు. లేకపోతే సదరు వ్యక్తిని ప్రిసైడింగ్ అధికారి పోలీసులకు అప్పగించి రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తారు.

పరుగులు పెట్టి మరీ నామినేషన్

లక్నో : ఎన్నికల వేళ చిత్ర, విచిత్ర సంఘటనలు చోటు చేసుకుంటాయి. నామినేషన్ దాఖలుకు గడువు ముగుస్తుండడంతో ఓ బిజెపి అభ్యర్థి పరుగు పరుగున వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లో జరిగింది. డేరియా నియోజకవర్గానికి ఏడో దశ (జూన్ 1)లో పోలింగ్ జరగనుంది. ఇక్కడి నుంచి బిజెపి అభ్యర్థిగా శశాంక్ మణి త్రిపాఠి గురువారం నామినేషన్ వేశారు. ఆయన తన నియోజకవర్గ ప్రజలతో కలిసి కోలాహలంగా నామినేషన్ వేస్తే వార్తల్లో నిలిచేవారు కాదేమో! ఆయన ప్రచారంలో బిజీగా ఉండి.. గడువు లోపే నామినేషన్ వేద్దామని.. సమయం పావుగంట ఉండటంతో రోడ్డుపై పరుగెత్తుకుంటూ వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఆయన రోడ్డుపై పరుగెత్తుకుంటూ వెళ్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై త్రిపాఠి మాట్లాడుతూ.. 'నేను కాలేజీ రోజుల్లో మంచి రన్నర్‌గా పేరు తెచ్చుకున్నాను. అది ఇప్పుడు ఇలా కలిసి రావడం విశేషం.' అన్నారు.

ఎంపీగా గెలిస్తే...!

పార్లమెంట్ సభ్యునిగా గెలిచిన అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుంది. నెలకు లక్ష రూపాయల జీతం వస్తుంది. రవాణా ఖర్చులన్నింటినీ ప్రభుత్వమే భరిస్తుంది. ఏడాదిలో 34 సార్లు ఎంపీతో పాటు ఆయన భార్యకు ఉచిత విమాన ప్రయాణం. ఫస్ట్‌క్లాస్ ఏసీ కోచ్‌లో రైలు ప్రయాణం ఉచితం. రోడ్డు రవాణా అయితే కి.మీ.కి రూ.16 చొప్పున బిల్లు చెల్లిస్తారు. నియోజకవర్గ కార్యాలయ నిర్వహణ ఖర్చు నెలకు రూ.45 వేలు, పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొంటే రోజుకు రూ.2 వేలు అదనంగా చెల్లిస్తారు. ఫర్నీచర్, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర అవసరాల నిమిత్తం ప్రతి మూడు నెలలకు రూ.75 వేలు అందిస్తారు. అత్యాధునిక వైద్య సదుపాయాలను ఉచితంగా కల్పిస్తారు. పాథాలాజికల్ లాబొరేటరీ సౌకర్యం, ఈసీజీ, దంత, కంటి, చర్మ ఆరోగ్య సేవలు ఉచితంగా లభిస్తాయి. ఎంపిగా ఉన్నంత కాలం ఢిల్లీలో నివాస వసతిని కల్పిస్తారు. తొలిసారి గెలిచిన వారికి రాష్ట్ర ప్రభుత్వ వసతి గృహాలను కేటాయిస్తారు. 50 వేల యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు వాడుకోవచ్చు. మూడు టెలిఫోన్లను కేటాయిస్తారు. వాటిని ఎక్కడైనా ఏర్పాటు చేసుకోవచ్చు. ఏడాదిలో 50 వేల ఉచిత కాల్స్, స్మార్ట్ ఫోన్ ద్వారా 3జీ ప్యాకేజీలో అదనంగా 1.50 లక్షల కాల్స్ మాట్లాడుకునే వీలుంటుంది. రిటైరైతే నెలకు రూ.50 వేల పింఛన్ వస్తుంది.

సందేశ్‌ఖాలీపై మౌనం.. హిందూత్వే ప్రధానం

- దేవాలయాల సందర్శనకే ప్రాధాన్యం
- బీజేపీ బసిర్హాత్ ఎంపీ అభ్యర్థి రేఖా పాత్ర తీరు

అందుబాటులోకి వీఐపీ కాన్వాయ్ కూడా

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీ ఘటనతో వార్తల్లోకెక్కి, బీజేపీ తరపున బరిలోకి దిగేవరకు వచ్చారు రేఖా పాత్ర. సందేశ్‌ఖాలీ నివాసి అయిన ఆమె ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాషాయపార్టీ తరపున బసిర్హాట్ నుంచి పోటీ చేస్తున్నారు. ముఖ్యంగా, సందేశ్‌ఖాలీ మహిళలపై టీఎంసీ నాయకుల లైంగికవేధింపులు, దాడులకు వ్యతిరేకంగా పోరాడిన రేఖా పాత్ర.. ఇప్పుడు మాత్రం పక్కా రాజకీయ నాయకురాలిగా మారిపోయిందనీ, ఆమె వ్యవహార తీరే దీనిని తెలియజేస్తున్నదని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. ఎన్నికల్లో గెలవటమే లక్ష్యంగా ఆమె పని చేస్తున్నదనీ, సందేశ్‌ఖాలీ గురించి మాట్లాడటమే మరిచిన ఆమె దేవాలయాల సందర్శలకే ప్రాధాన్యతనిస్తున్నదని అంటున్నారు. బీజేపీ అభ్యర్థిగా ఉన్న ఆమె.. ఆ పార్టీ ఎన్నికల్లో తెరపైకి తీసుకొచ్చే 'హిందూత్వనే పాటిస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు. కాగా, ఎన్నికల ప్రచారంలో ఆమెతో పాటు సందేశ్‌ఖాలీకి చెందిన మహిళా పార్టీ కార్యకర్తలు ఎవరూ కనిపించటం లేదనీ, ఇప్పుడిదే కాషాయపార్టీకి మింగుడుపడని విషయమని చెప్తున్నారు.

ఆమె తన ప్రచారంలో టీఎంసీ నాయకులకు వ్యతిరేకంగా మాట్లాడుతూ, స్థానిక దేవాలయాలను సందర్శించటం వంటివి మాత్రమే చేస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బసిర్హత్ లోక్‌సభ సెగ్మెంట్‌లో సందేశ్‌ఖాలీతో సహా ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. టీఎంసీ 2009 నుంచి ఇక్కడ వరుసగా గెలుపొందింది. ఈసారి టీఎంసీ ప్రస్తుత ఎంపీ నుస్రత్ జహాన్‌ను తొలగించి.. 2009 లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించిన హాజీ నూరుల్ ఇస్లాంను పాత్రను బరిలో దింపింది. బసిర్హాత్‌లో 54 శాతం ముస్లిం జనాభా ఉన్నది.

దాడులు జరగొచ్చన్న ఇంటెలిజెన్స్ సమాచారంతో



ఆమె ఎన్నికల ప్రచారం కోసం సందేశ్‌ఖాలీలోని తన ఇంటికి దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న బసిర్హాట్‌లోని అద్దె నివాసానికి మారింది. ఆమె కాన్వాయ్ కూడా వచ్చి చేరింది. ఈ కాన్వాయ్‌లో మూడు స్కార్పియోలు, రెండు సుమోలున్నాయనీ, ఇదంతా ఒక వీఐపీని తలపించేలా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఆమె ప్రచారం ప్రధానంగా హిందూ మెజారిటీ ఉన్న ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని సాగుతున్నదనీ, మూడు ప్రదేశాలలో కనీసం ఐదు దేవాలయాలు, మతపరమైన కేంద్రాలను సందర్శించిందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. ఆమె ప్రచారాల్లో, పర్యటనల్లో 'జై శ్రీరామ్', 'భారత్ మాతా కీ జై' వంటి నినాదాలు మాత్రమే వినిపిస్తున్నాయనీ, సందేశ్‌ఖాలీ అంశం మాత్రం మూలన పడిపోయిందని అంటున్నారు.



ఓటింగ్ శాతాన్ని వెంటనే బహిర్గతం చేయాలి

ఈసీని కోరిన సివిల్ సొసైటీ సభ్యులు, మాజీ బ్యూరోక్రాట్‌లు

న్యూఢిల్లీ : ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలలో మొదటి రెండు దశల్లో జరిగిన ఓటింగ్ శాతం గణాంకాల్లో హెచ్చుతగ్గులపై పౌర సమాజ సభ్యులు, మాజీ బ్యూరోక్రాట్ల బృందం తమ ఆందోళనలను లేవనెత్తింది. భారత ఎన్నికల కమిషన్(ఈసీఐ)ను తన వెబ్‌సైట్ ద్వారా ఓటింగ్ శాతాన్ని వెంటనే బహిర్గతం చేయాలని కోరింది. ఈ మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఇతర ఎన్నికల కమిషనర్లను ఉద్దేశించి లేఖను రాసింది. మొదటి దశ ఎన్నికలకు సంబంధించి.. ఈసీఐ తన ప్రెస్ నోట్‌లో పోలింగ్ రోజు (ఏప్రిల్ 19) రాత్రి 7 గంటల నాటికి, అంచనా వేసిన ఓటింగ్ శాతం 60 శాతానికి పైగా ఉన్నదని పేర్కొన్నది. ఏప్రిల్ 30న ఈసీఐ 11 రోజుల తర్వాత ప్రచురించిన ఓటరు ఓటింగ్ డేటా 66.14 శాతం(అంటే 6 శాతం పెరిగింది)గా ఉండటం గమనార్హం. అదేవిధంగా, రెండో దశ పోలింగ్ రోజున (ఏప్రిల్ 26) ప్రెస్ నోట్‌లో రాత్రి 7 గంటల నాటికి సుమారుగా 60.96 శాతం ఓటింగ్ నమోదైందని వెల్లడించగా.. ఇది ఏప్రిల్ 30 నాటి ప్రెస్ నోట్‌లో 66.71 శాతానికి సవరించబడింది. మే 7న జరిగిన మూడో దశ ఎన్నికలకు సంబంధించి మే 8న పోలింగ్ ముగిసిన ఒకరోజు తర్వాత తుది ఓటింగ్ శాతాన్ని ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఓటింగ్ శాతం వెల్లడిలో జాప్యం, ఏప్రిల్ 30 నాటి ఈసీఐ ప్రెస్‌నోట్‌లో ఎటువంటి వివరణ లేకుండా ఓటింగ్ శాతాన్ని పెంచి చూపించటం ప్రజల్లో ఆందోళనలు, సందేహాలను పెంచిందని పౌర సమాజ సభ్యులు, మాజీ బ్యూరోక్రాట్లు తమ లేఖలో పేర్కొన్నారు. సామాజిక కార్యకర్త అంజలి భరద్వాజ్, న్యాయవాది, హక్కుల కార్యకర్త ప్రశాంత్ భూషణ్, స్వరాజ్ అభియాన్‌కు చెందిన యోగేంద్ర యాదవ్, మాజీ బ్యూరోక్రాట్‌లు ఎం.జి దేవసహాయం, సుందర్ బుర్రా, దేబ్ ముఖర్జీ లేఖలపై సంతకం చేసిన వారిలో ఉన్నారు.

హిల్ స్టేషన్‌లో ఉత్కంఠ

- రాష్ట్ర ప్రభుత్వంపై ఆపరేషన్ ఆకర్ష్ కమలం కుట్రలు
- సంక్షోభం నుంచి బయటపడ్డ కాంగ్రెస్
- హస్తానికి ఆప్, వామపక్షాల మద్దతు
- బీజేపీపై ప్రజా వ్యతిరేకత
- మోడీ సర్కారుపై ఆపిల్ రైతుల ఆగ్రహం
- మండి స్థానంపై సర్వత్రా ఆసక్తి

జె.జగదీష్



వేసవి రాజధాని హిమాచల్‌ప్రదేశ్‌లో రాజకీయం ఆసక్తికరంగా మారింది. కొండలతో విస్తరించి పర్యాటక కేంద్రంగా ఉన్న ఈ రాష్ట్రంలో నాలుగు లోక్‌సభ స్థానాలున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఏడో దశ (జూన్ 1)లో ఇక్కడ పోలింగ్ జరగనుంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. బీజేపీ ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటుండగా, కాంగ్రెస్‌ను సంక్షోభం వెంటాడుతోంది. గత ఎన్నికల్లో నాలుగు స్థానాలకు నాలుగింటినీ బీజేపీ సొంతం చేసుకుంది. ప్రస్తుత ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ ఒంటరిగా పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్‌కు ఆప్, వామపక్షాలు మద్దతిస్తున్నాయి. అయితే 2022 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఆ ఎన్నికల్లో 68 స్థానాలకుగాను కాంగ్రెస్ 40, బీజేపీ25, ఇతరులు 3 స్థానాల్లో గెలిచారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కాగా ఫిబ్రవరిలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్ చేయగా, ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు బీజేపీకి మద్దతిచ్చారు. దీంతో కాంగ్రెస్, బీజేపీ బలం చెరి సమానం (34 ఓట్లు) అయింది. లాటరీ తీయగా.. అందులో బీజేపీకి చెందిన హర్ష్ మహాజన్ పేరు రావడంతో కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ ఓడిపోయారు.

ప్రధాన అంశాలు

హిమాచల్‌ప్రదేశ్‌లో ఆపిల్ రైతుల సమస్య ప్రధానమైనది. ఆపిల్‌కు మద్దతు ధర ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వంపై రైతులు ఆగ్రహంగా ఉన్నారు. అగ్నిపథ్ పథకంపైన కూడా యువకులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్య చర్చనీయాంశంగా ఉంది.

బీజేపీ అవిశ్వాసం కుట్రకు చెక్

దీంతో అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కారుపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బీజేపీ పార్టీ రెడీ అయింది. రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ చేసిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి, రాష్ట్రంలో నెలకొన్న ప్రతిష్టంభనకు కాంగ్రెస్ తెరదించింది. ఖాళీ అయిన ఆ ఆరు స్థానాలకు ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. మరోవైపు తమపై అనర్హతను సవాల్ చేస్తూ ఆ ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తిరిగి ఆ పిటిషన్‌ను వెనక్కి తీసుకుని, బీజేపీలో చేరారు. ఇప్పుడు ఉప ఎన్నికల్లో ఆ ఎమ్మెల్యేలు బీజేపీ తరపున పోటీ చేస్తున్నారు.

సంపాదకీయం

కుర్చీ కదులుతోందా..?



నియంతల బలమెప్పుడూ ప్రజల భయంలోనే ఉంటుంది. ఆ భయం వీడి ప్రజలు కన్నెర్ర చేస్తే ఆ కాగితపు పులి కాలిపోతుంది. ఇది చారిత్రక సత్యం. ఇప్పుడు ఆ సత్యం మరోసారి రుజువుకాబోతోందా? ముగిసిన మూడు విడతల పోలింగ్ సరళి అవుననే సంకేతమిస్తోంది. నిన్నటిదాకా ఈ సార్వత్రికంలో సైతం తమకు ఎదురేలేదని చెప్పుకున్న ఏలినవారి స్వరం మారుతోంది. ప్రధాని సహా ఇతర ప్రధాన నేతల ప్రసంగాలన్నీ తమకు ఎదురుగాలి వీస్తున్నదని తెలిసిపోయినట్టుగా సాగుతున్నాయి. వారి అసహనంలో కుర్చీ కదులుతోందన్న భయాందోళనలు కనిపిస్తున్నాయి. బహుశా ఆ భయంతోనే కాబోలు... రాజ్యాంగాన్ని మార్చబోమని, రిజర్వేషన్ల జోలికే రామని స్వయంగా ప్రధానితో సహా పరివారమంతా ప్రకటిస్తోంది. ఇది నమ్మేవారికి కొంత ఊరట కలుగవచ్చేమో గానీ, సంఘపరివార్ వాగ్దానమేదైనా అది "అశ్వత్థామ హత: కుంజర:" వంటిదే! ఎందుకంటే... వీరి హిందూత్వ భావజాలానికి పురుడు పోసిన పూర్వీకులంతా నాజీలను ఆరాధించినవారే. ఆ నాజీల నమూనాలోనే ఈ దేశాన్ని హిందూరాజ్యంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నవారే. ఇది రహస్యమేమీ కాదు.

> వాళ్లు మళ్లీ గెలిస్తే దేశానికి జరిగే ప్రమాదాన్ని తక్కువ అంచనా వేయలేం. కానీ ఆ ప్రమాదం ఎంత నష్టం చేస్తుందో, సమాజాన్ని అంత చలనంలోకి తెస్తుంది. చీకటిలో చూపు నిశితమవుతుంది. అణచివేతకు సమాధానంగా ప్రతిఘటన పదునెక్కుతుంది. అయితే ఈ సార్వత్రిక ఎన్నికలు ఆ ప్రమాద నివారణకు ఓ సదవకాశం.

కాకపోతే వారు అధికారం కోసం ఎన్ని కట్టుకథలైనా అల్లగలరు. తమ గుజరాతీ దోస్తులైన అంబానీ, అదానీలకు స్వయంగా ఊడిగం చేస్తూ, దేశ సంపదను దోచిపెడుతూ కూడా ఆ నిందను ప్రత్యర్థులపై మోపగలరు. నిత్యజీవిత వెతలు అజెండా మీదికి రాకుండా అసత్యాలకు విద్వేషాలను, ఉద్వేగాలను జోడించి ప్రజలను భావోద్వేగాలలో ముంచెత్తగలరు. కానీ ఇప్పుడా పప్పులేవీ ఉడికేటట్టు లేవు. రాముడి చెట్టుకు ఓటు పిందెలు కాసేలా లేవని తేలిపోయాక.... పూర్తిగా అసత్యాలు, అర్ధసత్యాలు, విభజన విద్వేష రాజకీయాల మీదే కేంద్రీకరించారు. సాక్షాత్తూ ప్రధానమంత్రే ప్రారంభించిన ఈ విష ప్రసంగాల పరంపర అంతకంతకూ తీవ్రమవుతోంది. దేశంలో పెచ్చరిల్లుతున్న ఈ ధోరణికి రాజకీయార్థిక పునాదులు ఉన్నట్టుగానే, దానికి సమ్మతిని కూడగట్టే ఒక సాంస్కృతిక పరమైన భావజాల నిర్మాణం కూడా చాలాకాలంగా కొనసాగుతున్నది. అది "విశ్వగురువు" అనే పేరుతో విశ్వజనీనం కావాలని చూస్తున్నది. సమాజంలో ఒక చెదలు మాదిరిగా వ్యాపిస్తున్నది. మనుషుల్లో ఓ విచ్ఛిన్నకర మానసిక స్థితిని పాదుకొల్పుతున్నది.

ఈ ఎన్నికల కాలంలో ఆ సాంస్కృతికవాదం మరింత ముదిరి పాకాన పడింది. అది కమలనాథుల మాటల్లో మరింత స్పష్టమవుతున్నది. ఎప్పటిలాగే మోడీ తన "బూచీ" సిద్ధాంతం వల్లించడం మొదలు పెట్టారు. సామాజిక, ఆర్థిక అసమానతలు తొలగిపోవాలని కాంగ్రెస్ సూత్రప్రాయంగా తన మ్యానిఫెస్టోలో పేర్కొన్న విషయాన్ని వక్రీకరిస్తూ... కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులు కొల్లగొట్టి ముస్లింలకు ఇస్తుందని మెజారిటీ వర్గంలో ఒక అభద్రతను, భయాన్ని తయారుచేస్తున్నారు. చొరబాటుదారులు, అధిక సంతానం కలవారు అంటూ ఒక వర్గం ప్రజలను లక్ష్యంగా చేసుకుని విభజన రాజకీయాలకు పాల్పడుతున్నారు. అంతే తప్ప ఈ పదేళ్లలో వారు చేసిందేమిటో, తిరిగి అధికారమిస్తే చేయబోయేదేమిటో చెప్పి ఓట్లు అడగలేకపోతున్నారు. తాము ఆర్భాటంగా ప్రకటించిన 'మోడీకీ గ్యారంటీ సంకల్ప పత్రం' గురించిన ప్రస్తావన దాదాపు మానేశారు. ఇదిలా సాగుతుండగానే మూడవ విడత పోలింగ్‌తో దాదాపు సగం స్థానాలకు ఎన్నిక పూర్తయింది. పోలింగ్ శాతం చాలా తక్కువగా నమోదైంది. ఇది సహజంగానే పాలకపక్షానికి ప్రతికూల సంకేతం. ఫలితాలు ఎలా ఉండబోతున్నాయో అంచనా వేసిన అధికారపక్షం... ఎదురవబోయే ఓటమిని అధిగమించడానికి ఇంకెన్ని పన్నాగాలకు ఒడిగడుతుందో అన్నది చర్చనీయాంశంగా మారింది.

ఈ నేపథ్యంలో గెలుపోటములపై పలు ఊహాగానాలు, ఈవీఎంలపై అనుమానాలతోపాటు ఆసక్తికరమైన అభిప్రాయాలనేకం వ్యక్తమవుతున్నాయి. ఇందులో అధికారం పోతుందేమో అని ఆందోళన చెందేవారు కొందరైతే... "వాళ్లు మళ్లీ గెలిస్తే..." అంటూ భయాలను వెల్లడించేవారు చాలామంది. వారి భయాలకు కారణా లున్నా... అలాంటి నిరాశ అవసరం లేనిది. ఈ భయాలన్నీ కొన్ని దశాబ్దాలుగా ప్రజలు చేస్తున్న పోరాటాలు అర్థం కాకపోవడం, వాటిలో భాగం కాకపోవడం మూలంగా కలిగేవి మాత్రమే. వాళ్లు మళ్లీ వస్తే భూమి బద్దలేమీ కాదు. ఒకవేళ అయితే గియితే "ఇదంతా మాకెందుకులే.. మాదాకా వస్తారా.. వచ్చినపుడు చూద్దాంలే" అనుకునే మధ్య తరగతి భద్రజీవుల భ్రమలు బద్ధలవుతాయి. అలాగని వాళ్లు మళ్లీ గెలిస్తే దేశానికి జరిగే ప్రమాదాన్ని తక్కువ అంచనా వేయలేం. కానీ ఆ ప్రమాదం ఎంత నష్టం చేస్తుందో, సమాజాన్ని అంత చలనంలోకి తెస్తుంది. చీకటిలో చూపు నిశితమవుతుంది. అణచివేతకు సమాధానంగా ప్రతిఘటన పదునెక్కుతుంది.

అయితే ఈ సార్వత్రిక ఎన్నికలు ఆ ప్రమాద నివారణకు ఓ సదవకాశం.

శ్రీ సూర్యనారాయణా మేలుకో

"ఎవరు మీరు అంతలా మండిపోతున్నారు"
"నేను సూర్యుణ్ణి"
"ఎవరూ, మండుతున్న సూరీడా"
"నేను మండుతున్నందుకే కద నన్ను సూర్యుడంటారు"
"ఏమో బాబూ నీవు మండడం కాదు మమ్మల్ని మాడుస్తున్నావు"
"నేనా.........?!"
"మరి నీవుగాక ఇంకెవరు?"
"నా గుణమే మండడం. అసలు భూమి మీద జీవం ఏర్పడడానికి నేనే కారణం. నానుండి విడిపోయిన చిన్న ముక్కే మీరు నివశిస్తున్న భూమి. అది దూరంగా పోయి మెల్ల మెల్లగా చల్లబడి నీరు ఏర్పడి తరువాత జీవం



సురుకు

ఏర్పడి తన వైవిధ్యాన్ని చూపిస్తోంది తెలుసా"
"మా భూమి గురించి మాకే చెబుతావా....!"
"మరి చెప్పక?"
"సరేలే అలాంటి భూమిని మళ్లీ మండించి, మాడ్చి నీలో కలిపేసుకుందామనేనా నీ ప్లాను"
"ఏమో మరి అది మీ చేతుల్లో ఉంది. అసలు మంచు యుగాలు కూడా ఈ భూమి చూసింది తెలుసా.
అలాంటిది ఇప్పుడు మండుతున్నామంటూ ఏడుస్తున్నారు"
"మరేం చేయాలి చెప్పు"
"ప్రపంచం నిండా చెట్లు, జంతువులు, కొండలు, అడవులు, సముద్రాలు,
నదులు ఉన్నంత కాలం చల్లగానే ఉంది. ఆ తరువాతే...."
"ఆ తరువాత అంటే?"
"చెబుతా చెబుతా, మీ లాంటి మానవులు పరిణామం చెంది ఈ భూమి మీద పుట్టాకనే కదా భూమికి తిప్పలు.
మనిషి ఎక్కడ అడుగు పెడితే అక్కడ సర్వనాశనమని చెబుతుంటారు కదా. కాని నా నమ్మకమంతా మనిషి పైనే.
మంచి పనులు చేసేది కూడా అతనే. అందుకేగా మానవుడే మహనీయుడు అని ఆరుద్ర రాసింది"
"నీకు మా కవులు కూడా తెలుసా?
"ఎందుకు తెలీదు? మండే కవులు మండించే కవులు అందరూ తెలుసు. ఫిరదౌసి తెలుసు, జాషువా తెలుసు, శ్రీశ్రీ తెలుసు, ఇంకా....."
"సరే కాని అలాంటి మానవులుగా మేమేం చేయాలి చెప్పు"
"ఇప్పుడే చెప్పాను కదా చెట్లు, జంతువులు, కొండలు, అడవులు, సముద్రాలు, నదులు ఉన్నంత కాలం చల్లగానే ఉంది అని, వాటిని మళ్లీ భూమిని పాత రూపానికి తీసుకురండి చాలు. అప్పుడు ఈ ఎండాకాలం కూడా మీకు ఆహ్లాదకరంగా ఉంటుంది. అసలు మీరు మానవావతారం ఎత్తక ముందు ఈ భూమి ఎలాగుందో, ఎంత కాలుష్యరహితంగా ఉందో మళ్లీ అలాగ చేయండి చాలు"
అంతేనా?
వంద శాతం అంతే
అలాగే సూర్యుడు గారూ

****

అలాగే సూర్యుడు గారూ...... అలాగే సూర్యుడు గారూ..... అలాగే సూర్యుడు గారూ
"ఏమే ఏదో కలగన్నట్టున్నావు, లే. లేచి పర్యావరణ పరిరక్షణ పై జన విజ్ఞాన వేదిక క్లాసులకు మాతో పాటు రావాలి"
"అది ఆలోచిస్తూ పడుకుంటేనే కల పడిందమ్మా" మొత్తం కల అమ్మకు చెప్పింది
"కలకాదు దాన్ని నిజం చేయాలి, లే లే....."

****

ఇక నిజమైన సూర్యుణ్ణి వదిలేసి ఇంకో సూర్యుడి గురించి తెలుసుకోవాలి మనం. అతనే ఓటేసే సూర్యుడు, ఓటరు. ఈ ఓటరు సూర్యుళ్లందరూ ఇప్పుడు తమ సత్తా చూపడానికి సిద్ధంగా ఉండాలి. ఓటరే సూరీడు. ఓటర్లే మనకు దారి చూపే సూర్యుళ్లు. మన చుట్టుపక్కల వాతావరణమంతా వేడిగా సెగ పంచుతున్న గాలులతో నిండి ఉంది. అలా చేసుకుంటూ పోతే సూర్య ప్రతాపం తెలుస్తుంది. దేశంలో, సమాజంలో కూడా మన చుట్టూ ఉన్న వాతావరణాన్ని మతాలు, కులాలు, నీతి లేని రాజకీయాలు, బంధు ప్రీతి, మిత్రులంటే పడి చచ్చే ప్రేమతో కలుషితం చేస్తున్నారు. అలాంటి కలుషిత వాతావరణంలో కూడా మనకు వేడి తెలుస్తుంది. దాన్ని కంట్రోలు చేసేది ఈ ఓటరు దేవుళ్ళు.... వాళ్లే సూర్యుళ్ళు. ఎలాగైతే చెట్లు, కొండలు, నదులు, చెరువులు మాయమైనాయో మన మధ్య సోదర ప్రేమ, పరమత సహనం సాధ్యమైనత మేర చెడగొట్టారు. అందుకే ఈ మానసిక సెగలు. దాన్ని మరమ్మత్తు చేయవలసింది ఈ ఓటరు సూర్యుళ్లే. నిజంగా ఈ ఓటరు సూర్యుళ్ళకు అందరూ కలిసి ఉండడమే ఇష్టం. ఏమంటే కొందరు చేసే ప్రచారాన్ని నమ్మి అలా మారారంతే. వాళ్లకు వాస్తవాలు నిదానంగా అర్థమయ్యేలా చెబితే అయ్యో ఇన్నిరోజులు ఇంత అమాయకంగా ఉన్నామా అని కోపం తెచ్చుకొని సూర్యుడిలా ఎర్రటి కండ్లతో ప్రపంచాన్ని చూస్తారు.

శ్రీ సూర్య నారాయణా మేలుకో అంటూ ఉదయాన్నే ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పాడిన పాట పెడుతుంటారు టీవీల్లో . ముందే ఎండా కాలం, ఆయన ఎక్కువసేపు నిద్రపోతే మేలు కదా ఎందుకు లేపడం అనిపిస్తుంది కొందరికి. అసలు ఆయనను లేపే పనే లేదు ఎందుకంటే మన భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుడి చుట్టూ తిరుగుతుందని చిన్నప్పుడే చదూకున్నాం. అలా మనం తిరిగినప్పుడే సూర్యుడొస్తాడు. తరువాత మనచుట్టూ తిరిగే చంద్రుడొస్తాడు. అసలు చంద్రుడి వెన్నెల కూడా సూర్య కిరణాలే కదా...! ఏమైనా ఆ ఓటరు సూర్యుళ్లని మనం మార్చాలి. వాళ్లలో కొందరికి అన్నీ ముందే తెలుసు. మిగతావాళ్లని మేల్కొల్పాలి. మరో ఐదేళ్ళు మనల్ని ఎవరు పాలిస్తారు అన్న విషయంలో మెలకువగా ఉండమని చెప్పాలి. ఎటువంటి మత్తూకూ లోనుకాకుండా, లొంగిపోకుండా ఓటెయ్యమని చెప్పాలి. నిన్ను నువ్వు ఏలుకోవాలంటే మేలుకోమ్మని చెప్పాలి.

- జంధ్యాల రఘుబాబు
సెల్: 9849753298

బీజేపీ పాలనలో దిగజారిన అట్టడుగు ప్రజల స్థితిగతులు



రామ్ పునియానీ

పద్దెనిమిదవ పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియలో భారతదేశం గందరగోళంలో ఉండడం వల్ల ఎన్నికల ఫలితాలపై తీవ్రమైన భయాందోళనలు నెలకొని ఉన్నాయి. మొత్తం 543 స్థానాల్లో 400 పైచిలుకు స్థానాల్లో తాము విజయం సాధిస్తామని పాలక భారతీయ జనతా పార్టీ ధీమా వ్యక్తం చేస్తుండగా, 150 నుంచి 180 స్థానాలకు మించి బీజేపీ విజయం సాధించదని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం లోని ప్రతిపక్ష పార్టీల 'ఇండియా' కూటమి చెపుతున్నది.

1925లో స్థాపించబడిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్)కు బీజేపీ రాజకీయ అనుబంధ సంస్థ. ఆరెస్సెస్ లక్ష్యాలు, దాని ఎజెండా గురించి ఆరెస్సెస్ స్థాపన, దాని మూలాలు చాలా విషయాలు తెలియజేస్తాయి. మహాత్మాగాంధీ నాయకత్వంలో భారత ప్రజానీకం వలస దోపిడీ సంకెళ్లను అధిగమిస్తూ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న సమయం అది. దళితులు (అణగారిన, శ్రేణీగత వ్యవస్థలో అట్టడుగు వర్గాలవారు), భూస్వాములు- మతాచార్యుల (బ్రాహ్మణ) కలయికకు వ్యతిరేకంగా నిరసనలు తెలియజేస్తున్న సమయం అది. వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ ఆధిపత్యానికి ముప్పు ఏర్పడిన కారణంగా ఉన్నత శ్రేణి ప్రముఖులంతా ఆరెస్సెస్ స్థాపన కోసం 1925లో ఏకమయ్యారు. లౌకిక, ప్రజాస్వామిక దేశం కోసం జరుగుతున్న జాతీయోద్యమానికి భిన్నమైన రీతిలో హిందూ రాజ్యాన్ని ఏర్పాటు చేయడమే ఆరెస్సెస్ వారి లక్ష్యంగా ఉంది. ఆ క్రమంలోనే అది 1951లో భారతీయ జనసంఘ్‌ను స్థాపించి, దాని స్థానంలో 1980లో భారతీయ జనతాపార్టీకి పునర్జన్మనిచ్చింది.

ఆరెస్సెస్‌కు రెండు ఆధార నియమాలున్నాయి: ఒకటి, ముస్లింలు, క్రైస్తవులను 'విదేశీ మతాల'కు చెందిన వారుగా పరిగణించడం. రెండు, కులం, వర్గం, లింగ శ్రేణీగత పుట్టుకపై ఆధారపడిన కాలం నాటి 'స్వర్ణ గతాన్ని' (గోల్డెన్ పాస్ట్) పునరుద్ధరించడం. ముస్లింలు, క్రైస్తవులకు వ్యతిరేకంగా ఉండడమే నేటి ఆరెస్సెస్ వారి ప్రధాన ఎజెండాగా కనపడుతుంది. అదే విధంగా అది, దళితులు, ఇతర వెనుకబడిన తరగతుల వారిని, స్వదేశీయులను, మహిళలను పూర్తిగా అణచి వేయడానికి పూనుకుంటున్నది. సమాజంలోని ఈ వర్గాల పట్ల ఆరెస్సెస్ రెండు మార్గాల విధానాన్ని అవలంబిస్తున్నది. ఒకవైపు బీజేపీ మొత్తం విధానాలు ఈ వర్గాలకు హాని కలిగిస్తున్నది. మరోవైపు సమాజంలోని ఈ వర్గాల వారికి సహకరించడానికి వారు కొన్ని సంస్థలను స్థాపిస్తున్నారు. ముస్లిం లకు సంబంధించినంత వరకు, 2011 జనాభా లెక్కల ప్రకారం, భారతదేశం మొత్తం జనాభాలో వారు 14.2శాతం ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' నినాదం ఇచ్చినప్పటికీ ముస్లింల అణచివేత చాలా స్పష్టంగా కనపడు తున్నది. ముస్లింలలో ఒక వర్గం వారిని ముఖ్యంగా షియాలు, పాస్మండాలు, సూఫీల మద్దతు కోసం వారు రాష్ట్రీయ



> ప్రధాని నరేంద్ర మోడీ 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' నినాదం ఇచ్చినప్పటికీ ముస్లింల అణచివేత చాలా స్పష్టంగా కనపడుతున్నది. ముస్లింలలో ఒక వర్గం వారిని ముఖ్యంగా షియాలు, పాస్మండాలు, సూఫీల మద్దతు కోసం వారు రాష్ట్రీయ ముస్లిం మంచ్ (ముస్లింలకు జాతీయ వేదిక)ను కూడా ఏర్పాటు చేశారు. అయినప్పటికీ పార్లమెంట్ ఉభయసభల్లో బీజేపీకి 395 మంది ఎంపీలు ఉంటే వారిలో ఒక్క ముస్లిం ఎంపీ కూడా లేడు. 57 మంది మంత్రులతో కూడిన మోడీ మంత్రివర్గంలో ఒక్క ముస్లిం మంత్రి లేడు. ముస్లింలపై అఘాయిత్యాలకు సంబంధించి, గత పదేండ్లలో ముస్లింలపై 2019లో ఢిల్లీలో పెద్ద ఎత్తున హింస జరిగింది. ముస్లింలకు పౌరసత్వం ఇవ్వకుండా మినహాయించిన కొత్త పౌరసత్వ సవరణ చట్టానికి (సీఏఏ) వ్యతిరేకంగా జరిగిన నిరసనల తరువాత ఆ హింస చోటు చేసుకుంది. 'హ్యూమన్ రైట్స్ వాచ్' లెక్కల ప్రకారం చంపబడిన 53 మందిలో 38 మంది ముస్లింలే.

ముస్లిం మంచ్ (ముస్లింలకు జాతీయ వేదిక)ను కూడా ఏర్పాటు చేశారు. అయినప్పటికీ పార్లమెంట్ ఉభయసభల్లో బీజేపీకి 395 మంది ఎంపీలు ఉంటే వారిలో ఒక్క ముస్లిం ఎంపీ కూడా లేడు. 57 మంది మంత్రులతో కూడిన మోడీ మంత్రివర్గంలో ఒక్క ముస్లిం మంత్రి లేడు. ముస్లింలపై అఘాయిత్యాలకు సంబంధించి, గత పదేండ్లలో ముస్లింలపై 2019లో ఢిల్లీలో పెద్ద ఎత్తున హింస జరిగింది. ముస్లింలకు పౌరసత్వం ఇవ్వకుండా మినహాయించిన కొత్త పౌరసత్వ సవరణ చట్టానికి (సీఏఏ) వ్యతిరేకంగా జరిగిన నిరసనల తరువాత ఆ హింస చోటు చేసుకుంది. 'హ్యూమన్ రైట్స్ వాచ్' లెక్కల ప్రకారం చంపబడిన 53 మందిలో 38 మంది ముస్లింలే.

మొత్తంగా చూస్తే గొడ్డు-ఆవు మాంసం సమస్యపై ముస్లింలను లక్ష్యంగా చేసుకోవడం భయం, బాధ కలిగిస్తుంది. దాద్రీలో అఖ్లక్ హత్య నుండి రైల్లో జరిగిన జునైద్ హత్య వరకు దాదాపు 100 హత్య కేసులు నమోదు అయ్యాయి. "వీటిలో 97శాతం కేసులు, 2014 మేలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే నమోదయ్యాయి. నమోదైన 63 ఆవు సంబంధిత కేసుల్లో దాదాపు 32 కేసులు బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే నమోదయ్యాయని" బిజినెస్ స్టాండర్డ్ వార్తాపత్రిక పేర్కొంది.

"లవ్ జీహాద్", మతాంతర (అమ్మాయి హిందువైతే) వివాహాలను ముస్లిం యువతకు వ్యతిరేకంగా జరిగే హింసకు సాకుగా చూపుతున్నారు. ముస్లింలను లక్ష్యం చేసుకునే సమస్యలు చాలానే ఉన్నాయి. "ముస్లింలకు వ్యతిరేకంగా క్రమపద్ధతిలో వివక్ష చూపే, ప్రభుత్వ విమర్శకులను నిందించే చట్టాల్ని, విధానాల్ని భారతదేశంలో అధికారులు అవలంబిస్తు న్నారు. హిందూ జాతీయవాద భారతీయ జనతాపార్టీ పాలక ప్రభుత్వ పక్షపాత వైఖరి, పోలీస్ వ్యవస్థ, కోర్టులు లాంటి స్వతంత్ర సంస్థల్లోకి ప్రవేశించింది. అది, మైనార్టీ మతస్తులను బెదిరించి, వేధించి, దాడిచేసే విధంగా హిందూత్వ అల్లరి మూకలకు అధికారం ఇస్తున్నది. వీరికి శిక్షల నుండి మినహాయింపు ఉంటుంది.

> క్రైస్తవ సమాజం కూడా అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నది. 1999లో పాస్టర్ గ్రాహం స్టీవార్ట్ స్టెయిన్స్‌ను సజీవ దహనం చేసిన ఘటనను, ప్రపంచ అమానుష చర్యల జాబితాకు చెందిన ఘటనగా నాటి భారతరాష్ట్రపతి కే.ఆర్.నారాయణన్ పేర్కొన్నాడు. విశ్రాంత న్యాయమూర్తి ఏ.పీ.మూర్తి నాయకత్వంలోని నేషనల్ పీపుల్స్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసిన జ్యూరీ, ఈ కేసు విచారణను చేపట్టింది. "ఈ సంఘటన జాతికి అవమానం, మానవజాతికి విఘాతం" అని షా వ్యాఖ్యానించాడు. ఈ హింసలో దాదాపు 100 మంది క్రైస్తవులు హత్యకు గురయ్యారు. 300 చర్చ్‌లు ధ్వంసం చేయబడ్డాయి.

క్రైస్తవ సమాజం కూడా అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నది. 1999లో పాస్టర్ గ్రాహం స్టీవార్ట్ స్టెయిన్స్‌ను సజీవ దహనం చేసిన ఘటనను, ప్రపంచ అమానుష చర్యల జాబితాకు చెందిన ఘటనగా నాటి భారతరాష్ట్రపతి కే.ఆర్.నారాయణన్ పేర్కొన్నాడు. విశ్రాంత న్యాయమూర్తి ఏ.పీ.మూర్తి నాయకత్వంలోని నేషనల్ పీపుల్స్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసిన జ్యూరీ, ఈ కేసు విచారణను చేపట్టింది. "ఈ సంఘటన జాతికి అవమానం, మానవజాతికి విఘాతం" అని షా వ్యాఖ్యానించాడు. ఈ హింసలో దాదాపు 100 మంది క్రైస్తవులు హత్యకు గురయ్యారు. 300 చర్చ్‌లు ధ్వంసం చేయబడ్డాయి.

మిషనరీలు మతమార్పిడి కోసం ప్రయత్నం చేస్తున్నాయనే సాకుతో ప్రార్థనా సమావేశాలపై దాడులు జరుగుతున్న మారుమూల ప్రాంతాల్లో తక్కువ తీవ్రతతో క్రైస్తవ వ్యతిరేక దాడులు కొనసాగుతున్నాయి. "23 జిల్లాల్లో హింసాత్మక సంఘటనలు నమోదయ్యాయి. భారతదేశంలో మూడు రాష్ట్రాల్లోని 13 జిల్లాల్ని క్రైస్తవ మతాన్ని ఆచరించడానికి ప్రమాదకరమైన జోన్లుగా గుర్తించారని" ద సిటిజన్స్ ఫర్ జస్టిస్ అండ్ పీస్ సంస్థ తెలిపింది. క్రైస్తవులు జీవించడానికి భారతదేశం పదో అత్యంత ప్రమాదకరమైన ప్రాంతంగా గుర్తించారని 'ఓపెన్ డోర్స్' పేర్కొంది.

> "పట్టణ ప్రాంతాల్లో దళితులు, నైపుణ్యం లేని ఉద్యోగాలు, రెక్కల కష్టం చేసే ఉపాధిని పొందుతున్నారు. కేవలం 5శాతం మంది దళితులు మాత్రమే భారతీయ రిజర్వేషన్ చట్టం నుండి ప్రయోజనాలు పొందుతున్నారు. ప్రభుత్వ పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు దళితులకు సహాయపడుతుండగా, ప్రభుత్వం వాటిని సరైన రీతిలో పర్యవేక్షించడం లేదు, వాటిలో చాలా వరకు అమలుకు నోచుకోవని" ప్రముఖ విద్యావేత్త సుఖదేవ్ థోరత్ అన్నారు. వారి ఆర్థిక దుస్థితి దయనీయంగా ఉంది. ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహం 2024 లోక్ సభ ఎన్నికల్లో ప్రతిబింబిస్తుంది. బీజేపీ చేస్తున్న వాగ్దానాలను అణగారిన వర్గాలు సీరియస్‌గా తీసుకోవడం లేదని యూసీఏ న్యూస్ నివేదిక తెలిపింది.

ఈ నేపథ్యంలో మోడీ, కొందరు క్రైస్తవ మత పెద్దల్ని తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. "డిసెంబర్ 25వ తేదీన మోడీ క్రైస్తవ ప్రతినిధులను పరస్పర చర్చల కోసం, వారిని అభినందించడం కోసం ఆహ్వానించాడు. క్రైస్తవ సమాజం చేస్తున్న సామాజిక సేవను ప్రశంసించి, ఏసుక్రీస్తు బోధనలను ఆయన కొనియాడాడని" ఇండియన్ కరెంట్స్ పేర్కొంది. సేవల ద్వారా దళితుల మద్దతు సాధించడానికి బీజేపీ, సామాజిక సామరస్య మంచ్ లాంటి కొన్ని సంస్థల్ని ప్రారంభిస్తున్నది. విధానపరమైన విషయాల్లో వారు అణగారిన వర్గాల కోసం నిశ్చయీకరణ చర్యలను దాట వేస్తున్నారు.

ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ, న్యాయం కోసం పిలుపునిస్తుంటే, భారతీయ జనతాపార్టీ విధాన పరంగా అవకాశం ఉన్న చోట, భారతదేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రధాన సాధనంగా ఉపయోగపడే రిజర్వేషన్లను తొలగిస్తున్నది. గడచిన దశాబ్ద కాలంలో ఈ వర్గాల ఆర్థిక స్థితిగతులు మరింతగా దిగజారాయి.

"పట్టణ ప్రాంతాల్లో దళితులు, నైపుణ్యం లేని ఉద్యోగాలు, రెక్కల కష్టం చేసే ఉపాధిని పొందుతున్నారు. కేవలం 5శాతం మంది దళితులు మాత్రమే భారతీయ రిజర్వేషన్ చట్టం నుండి ప్రయోజనాలు పొందుతున్నారు. ప్రభుత్వ పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు దళితులకు సహాయపడుతుండగా, ప్రభుత్వం వాటిని సరైన రీతిలో పర్యవేక్షించడం లేదు, వాటిలో చాలా వరకు అమలుకు నోచుకోవని" ప్రముఖ విద్యావేత్త సుఖదేవ్ థోరత్ అన్నారు. వారి ఆర్థిక దుస్థితి దయనీయంగా ఉంది. ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహం 2024 లోక్ సభ ఎన్నికల్లో ప్రతిబింబిస్తుంది. బీజేపీ చేస్తున్న వాగ్దానాలను అణగారిన వర్గాలు సీరియస్‌గా తీసుకోవడం లేదని యూసీఏ న్యూస్ నివేదిక తెలిపింది.

("న్యూస్‌క్లిక్" సౌజన్యంతో)
అనువాదం : బోడపట్ల రవీందర్
సెల్ : 9848412451

ప్రధానీ..! మా ఉపాధి ఏదీ..?



కోట రమేశ్
9618339490

'ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తాం' ఇది 2014 సాధారణ ఎన్నికల సమయంలో నరేంద్రమోడీ దేశ యువతకు చేసిన వాగ్దానం. గత పదేండ్లుగా ఆయనే కేంద్రంలో అధికారాన్ని చెలాయిస్తున్నాడు. ఇస్తానన్న రెండు కోట్ల ఉద్యోగాలెక్కడ? అని యువత ప్రశ్నిస్తే, పకోడీలు అమ్ముకోవడం కూడా ఉద్యోగం లాంటిదేనని, దేశ యువతను అవమానించేలా మాట్లాడాడు. కనీసం కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టి, నిరుద్యోగ యువతను నడిబజారులో నిలబెట్టాడు. దేశ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఈ ప్రభుత్వ అతిపెద్ద కర్తవ్యంగా ఉంటుందని చెప్పిన ప్రధాని చేసిందేమిటి? మేకిన్ ఇండియా (భారతదేశంలో తయారు చేయడం), స్కిల్ ఇండియా (భారత దేశంలో నైపుణ్యాన్ని సంతరించుకోవడం), స్టార్ట్ అప్ ఇండియా (భారతదేశంలో పరిశ్రమలు మొదలుపెట్టడం) వీటి ద్వారా భారతదేశాన్ని వెన్నాడుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించి దేశ ఆర్థిక వ్యవస్థ సుభిక్షం చేస్తానని ప్రగల్భాలు పలికాడు. విదేశీ పెట్టుబడులు, ఉద్యోగాలు తెచ్చిపెడతాయని ఆశలు కల్పించాడు. మరీ ఆ వాగ్దానం ఏమైంది? గాల్లో కలిసిపోయింది. ఇప్పుడు ఆయన ఉపాధి కల్పన గురించి మాట్లాడటం లేదు. ఉద్యోగాల్ని యువతే అందిపుచ్చుకోలేదని కొత్త నాటకానికి తెరదీశాడు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలన్నీ అటకెక్కాయి. ఇప్పుడు మరోసారి మోసపూరిత వాగ్దానాలతో ఎన్నికల్లో గెలిచేందుకు ముమ్మర ప్రయత్నం చేస్తున్నాడు.

పదేండ్ల బీజేపీ పాలనలో అంతా నయవంచన, మోసపూరిత నినాదాలు, ప్రచార ఆర్భాటాలే తప్ప యువతకు జరిగిన ప్రయోజనం ఇసుమంత కూడా లేదు. కార్పొరేట్ అనుకూల, నిరుద్యోగ వ్యతిరేక విధానాల మూలంగా దేశవ్యాప్తంగా కోట్లాదిమంది చదువుకున్నవారు రోడ్డున పడ్డారు. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్‌లోనే ఎక్కువ నిరుద్యోగం పెరిగిపోయిందని అనేక సంస్థల సర్వే రిపోర్టులు పేర్కొన్నాయి. మోడీ ఈ పదేండ్లలో భర్తీ చేసిన ఉద్యోగాలు ఎన్ని? అన్న విషయంలో స్పష్టత లేదు. అసలు ఉద్యోగ నియామకాల సమాచారం కూడా వెల్లడించిన పరిస్థితి లేదు. ఇదే విషయంపై పార్లమెంటులో ప్రధానిని ప్రతిపక్షాలు నిలదీస్తే, సుమారు 7,22,311 ఉద్యోగాలు మాత్రమే వివిధ శాఖల్లో భర్తీ చేసినట్లు స్వయానా కేంద్రమంత్రి పార్లమెంట్ సాక్షిగా ప్రకటించారు. మరి యువతకు కల్పిస్తామన్న ఉద్యోగాల సంగతేందంటే? అంతా హుష్‌కాకి! అదో ఎన్నికల జుమ్లాగా బీజేపీ నాయకులు మాట్లాడు తున్నారు. శతకోటీశ్వరులకు రూ. లక్షల కోట్లు రాయితీలు ప్రకటించడం మీదున్న ధ్యాస, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో ఏమాత్రం పట్టింపు లేదు. మాట మాట్లాడితే యువతే దేశానికి వెన్నెముక అని చెబుతూ వారినే వెన్నుపోటు పొడిచే చర్యల్ని బీజేపీ శరవేగంగా అమలు చేసింది. త్రివిధ దళాల్లో ఆర్మీ ఉద్యోగ నియామకాలను రెగ్యులర్ ప్రాతిపదికను కాకుండా, నాలుగేండ్ల కాలపరిమితి ఆధారంగా కాంట్రాక్ట్ పద్ధతిలో చేపట్టడంతో యువకులంతా పెద్దఎత్తున ఆందోళనలు చేశారు. యువత ఆగ్రహావేశాల్ని చల్లార్చేందుకు చర్యలు తీసుకోని మోడీసర్కార్ వారిని ఎక్కడిక్కడే అరెస్టులు చేయించింది.

కొన్ని ఉదాహరణలు చూస్తే దేశంలో నిరుద్యోగం ఎంత తాండవిస్తున్నదో అర్థం చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో సుమారు 60 లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. రైల్వేలో లక్ష ఉద్యోగాలు ఖాళీలున్నాయని ప్రకటిస్తే రెండు కోట్ల దరఖాస్తులు వచ్చాయి. 2015లో 368 ఖాళీల కోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్యూన్ ఉద్యోగాల కోసం ప్రకటన ఇస్తే 23 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. గతేడాది 16 వేల పోస్టులకు దరఖాస్తుల్ని ఆహ్వానిస్తే సుమారు 50 లక్షల మంది నిరుద్యోగ అభ్యర్థులు ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు తెలుస్తోంది. హర్యానాలో కోర్టులో ఉన్న తొమ్మిది ఖాళీలను గాను 18వేల దరఖాస్తులు వచ్చాయి. రాజస్థాన్‌లో 18 పోస్టులకు 12వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇక్కడ ఉన్నది బీజేపీ డబులింజన్ సర్కార్లేనన్న సంగతి మరవకూడదు. దేశాన్ని కోవిడ్-19 ఎంత విచ్ఛిన్నం చేసిందో తెలిసిందే. సరైన సమయంలో అదుపుచేయలేక కేంద్రం లాక్‌డౌన్ విధించడంతో ప్రజలు చాలా అవస్థలు పడ్డారు. వలసకార్మికుల జీవనం మరీ దారుణం. చిన్న పరిశ్రమలన్నీ మూతపడ్డాయి. ప్రజల కొనుగోలు శక్తి మందగించింది. ఆదుకోవాల్సిన ప్రభుత్వం కనీసం ధరల నియంత్రణకు కూడా చొరవ తీసుకోలేదు. ఇది కూడా యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం చూపింది.

> ఒకే దేశం, ఒకే భాష, ఒకే మతం అంటూ దేశ ప్రజలపై హిందీ భాషను బలవంతంగా రుద్దే విధానాలు తీసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో హిందీ భాష వస్తేనే, ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెగేసి చెప్పింది. ఇదే కనుక జరిగితే దక్షిణాది రాష్ట్రాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని లక్షలాదిమంది యువతకు విద్యా, ఉపాధి అవకాశాలు కోల్పోయినట్టే! ఇలా ఒక్కటి కాదు, రెండు కాదు అనేక అంశాల్లో నిరుద్యోగ యువతతో మోడీ ప్రభుత్వం ఆటలాడు కుంటున్నది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దేశంలో రాజ్యాంగాన్ని రక్షించుకోవడమొక్కటే కాదు, నిరుద్యోగ జీవితాలతో పదేండ్లుగా చెలగాటమాడుతున్న బీజేపీని ఓడించాలి. ప్రజాస్వామ్యాన్ని, లౌకికతత్వాన్ని కాపాడే పార్టీకి గెలిపించాలి. ఇది ప్రజల బాధ్యతే కాదు, యువత ప్రథమ కర్తవ్యంగా ఉండాలి.



దేశంలో ఉద్యోగాలున్న వారి సంఖ్య 2013లో 44 కోట్లు ఉంటే 2016 నాటికి అది 41 కోట్లకు తగ్గి పోయింది 2017 నాటికి 40 కోట్లకు తగ్గగా 2021 నాటికి మరింతగా 38 కోట్లకు పడిపోయింది ఇదే సమయంలో పనిచేయగలిగిన వారి సంఖ్య 79 కోట్ల నుంచి 106 కోట్లకు పెరిగిపోయిందని అనేకమంది ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారత ఆర్థిక వ్యవస్థ సమీక్షా కేంద్రం (సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ) విడుదల చేసిన తాజా నివేదికలో ప్రధానంగా 20నుంచి 34 సంవత్సరాల మధ్య వయసున్న యువతలో ఏడాదికేడాదికి నిరుద్యోగం పెరుగుతున్నట్లు పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. పట్టణ ప్రాంతాల్లోని మధ్య వయస్కుల్లో ఈ పరిస్థితి స్పష్టంగా కనపడుతున్నది. యువతకు నగరాలు, పట్టణాలతోపాటు గ్రామీణప్రాంతాల్లో వ్యవసాయ పనులు కూడా దొరకడం లేదు. గ్రామాల్లో ఏదైనా పనిచేద్దామన్నా కేంద్రం ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే చర్యలు చేపట్టింది. ఈ పథకానికి సంబంధించి నిధుల్లో కోతలు విధిస్తూనే ఉంది.

గతేడాది 20-24 ఏండ్ల యువతలో (2023) జులై-సెప్టెంబర్ మధ్య 43.65శాతం నిరుద్యోగం ఉండగా, అక్టోబర్ - డిసెంబర్ నాటికి 44.49శాతానికి పెరిగింది. 25-29 సంవత్సరాల మధ్య వయసున్న వారిలో నిరుద్యో గం ఇదే కాలంలో 13.35శాతం నుంచి 14.33 శాతానికి పెరిగింది. 25-29 సంవత్సరాల మధ్య వయసున్న యువతలో నమోదైన నిరుద్యోగం అత్యధికం కావడం గమనార్హం. 30-34 సంవత్సరాల మధ్య వయస్కుఽలలో నిరుద్యోగ రేటు కూడా 2.06శాతం నుంచి 2.49 శాతానికి పెరిగింది. పట్టణ నిరుద్యోగంతో పోలిస్తే, గ్రామీణ ప్రాం తాలలో నిరుద్యోగమే అధికంగా ఉన్నదని సిఎంఐఇ తెలిపింది. గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి 20-24 ఏండ్ల మధ్య వయసున్న యువతలో నిరుద్యోగం గరిష్ట స్థాయికి (43.79శాతం) చేరింది. 25-29 సంవత్సరాల మధ్య వయ సున్న వారిలో 13.06శాతం, 30-34 ఏండ్ల మధ్య వయస్కు లలో 2.24శాతంగా నమోదైనట్లు నివేదికలు వెల్లడిస్తున్నవి.

తమ న్యాయమైన, రాజ్యాంగబద్ధ హక్కులైన ఉద్యోగ, ఉపాధి అవకాశాల గురించి నేడు యువత మాట్లాడుతుంటే భావోద్వేగాలు, మతవిద్వేషాలు రెచ్చగొట్టి, సమస్యల నుంచి పక్కదారి పట్టించే ప్రయత్నాలు మోడీ సర్కార్ చేస్తున్నది. ఒకే దేశం, ఒకే భాష, ఒకే మతం అంటూ దేశ ప్రజలపై హిందీ భాషను బలవంతంగా రుద్దే విధానాలు తీసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో హిందీ భాష వస్తేనే, ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెగేసి చెప్పింది.

ఇదే కనుక జరిగితే దక్షిణాది రాష్ట్రాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని లక్షలాదిమంది యువ తకు విద్యా ఉపాధి అవకాశాలు కోల్పోయినట్టే! ఇలా ఒక్కటి కాదు, రెండు కాదు అనేక అంశాల్లో నిరుద్యోగ యువతతో మోడీ ప్రభుత్వం ఆటలాడుకుంటున్నది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దేశంలో రాజ్యాంగాన్ని రక్షించుకోవడమొక్కటే కాదు, నిరుద్యోగ జీవితాలతో పదేండ్లుగా చెలగాటమాడుతున్న బీజేపీని ఓడించాలి. ప్రజాస్వామ్యాన్ని, లౌకికతత్వాన్ని కాపాడే పార్టీకి గెలిపించాలి. ఇది ప్రజల బాధ్యతే కాదు, యువత ప్రథమ కర్తవ్యంగా ఉండాలి.

21న చలో బస్‌భవన్

- ఆర్టీసీ కార్మికులకు ఈయూ పిలుపు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న చలో బస్‌భవన్ ఆందోళనా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు టీఎస్‌ఆర్టీసీ ఎంప్లాయీస్ తెలిపింది. శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం యూనియన్ కేంద్ర కార్యాలయంలో అధ్యక్షులు ఎస్ బాబు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా గౌరవాధ్యక్షులు కే పద్మాకర్ హాజరయ్యారు. సమావేశంలో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి, పలు నిర్ణయాలు ప్రకటించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీన ప్రక్రియను ప్రారంభించి, అపాయింటెడ్ డేట్ ప్రకటించాలని కోరారు. టీఎస్‌ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్స్‌ను పునరుద్ధరించాలనీ, 2013 పీఆర్సీ ఎరియర్స్ బాండ్ డబ్బులు అన్ని కేటగిరీలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్, సర్వీసులో ఉన్నవారికి రావాల్సిన బకాయిల మొత్తాన్ని విడుదల చేయాలనీ, సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించి, టికెట్ తీసుకొని ప్రయాణించే పూర్తి బాధ్యత ప్రయాణికులకే ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య, మెడికల్ రిటైర్డ్ నియామకాలు చేపట్టాలనీ, 2017 నుంచి పీఆర్సీ అలవెన్స్‌లు పెంచి ఈ నెలలోనే అమలు చేయాలని కోరారు. వీటితో పాటు మరికొన్ని డిమాండ్ల సాధన కోసం యాజమాన్యానికి మెమోరాండం సమర్పించి, ఈనెల 21న చలో బస్‌భవన్ ఆందోళన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. దీనిలో కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న కోరారు.

నేటితో ముగియనున్న ఎప్‌సెట్ పరీక్షలు

- రెండోరోజు ఉదయం 94.3 శాతం, మధ్యాహ్నం 94.8 శాతం హాజరు
- రేపు ఇంజినీరింగ్ విభాగం ప్రాథమిక కీ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్ (ఎంసెట్) రాతపరీక్షలు ఆన్‌లైన్‌లో ఈనెల ఏడో తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి ఇంజినీరింగ్ విభాగం రాతపరీక్షలు జరుగుతున్నాయి. శనివారంతో ఎప్‌సెట్ రాతపరీక్షలు ముగుస్తాయి. ఈ మేరకు ఎప్‌సెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్, కో కన్వీనర్ కె విజయ్‌కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం రెండోరోజు ఉదయం విడతకు 50,990 మంది దరఖాస్తు చేయగా, 48,097 (94.3 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. 2,893 (5.7 శాతం) మంది అభ్యర్థులు గైర్హాజర య్యారని వివరించారు. మధ్యాహ్నం విడతకు 50,987 మంది దరఖాస్తు చేస్తే, 48,318 (94.8 శాతం) మంది అభ్యర్థులు పరీక్ష రాశారని పేర్కొన్నారు. 2,669 (5.2 శాతం) మంది గైర్హాజరయ్యారని తెలిపారు. శుక్రవారం ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం రాతపరీక్షలను ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, జేఎన్టీయూ హైదరాబాద్ వీసీ కట్టా నర్సింహారెడ్డి, రిజిస్ట్రార్ కె వెంకటేశ్వరరావు పర్యవేక్షించారని పేర్కొన్నారు. రెండోరోజు ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం రాతపరీక్షలు ప్రశాంతంగా జరిగాయని వెల్లడించారు. ఆదివారం ఇంజినీరింగ్ విభాగం ప్రాథమిక కీని విడుదల చేస్తామని తెలిపారు. ప్రాథమిక కీపై అభ్యంతరాలను ఆన్‌లైన్ ద్వారా ఈనెల 14వ తేదీ ఉదయం పది గంటల వరకు స్వీకరిస్తామని పేర్కొన్నారు. వివరాల కోసం అభ్యర్థులు https://eapcet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

ఇంటర్ విద్యలో అక్రమార్కులకు పెద్దపీట

- నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్లు, ఓడీలు
- స్పాట్ వాల్యుయేషన్ రెమ్యూనరేషన్‌ను విడుదల చేయాలి
- చర్యలు తీసుకోకుంటే మెరుపు ఉద్యమం
- టిప్స్, టిగ్లా హెచ్చరిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియట్ విద్యలో గందరగోళం నెలకొందనీ, అక్రమార్కులకు పెద్దపీట వేస్తున్నారని తెలంగాణ ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి (టిప్స్), తెలంగాణ ఇంటర్మీడియెట్ గవర్నర్‌మెంట్ లెక్చరర్ల అసోసియేషన్ (టిగ్లా) విమర్శించాయి. బోర్డులో నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్లు, ఓడీలు ఇస్తున్నారని తెలిపాయి. ఇంటర్ ప్రాక్టికల్, వార్షిక పరీక్షల విధులు, స్పాట్ వాల్యుయేషన్‌లో పాల్గొన్న ఉద్యోగులకు రెమ్యూనరేషన్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశాయి. ఈ అంశాలపై చర్యలు తీసుకోకుంటే మెరుపు ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించాయి. ఈ మేరకు టిగ్లా అధ్యక్షులు, టిప్స్ సమన్వయకర్త మైలారం జంగయ్య, టిప్స్ రాష్ట్ర కన్వీనర్, టిగ్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల రామకృష్ణగౌడ్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అవినీతి, అక్రమార్కులపై ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఈ సందర్భంగా తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇంటర్ బోర్డులో డిప్యూటేషన్లు, ఓడీలు ఇచ్చారని పేర్కొన్నారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు, వార్షిక పరీక్షలు ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్‌లో జరిగాయనీ, ఆ తర్వాత స్పాట్ వాల్యుయేషన్ చేపట్టారని గుర్తు చేశారు. ఆ ఉద్యోగులకు ఇంకా రెమ్యూనరేషన్ చెల్లించకపోవడం దారుణమని విమర్శించారు. ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా స్పందించటం లేదనీ, ఆడిట్ నెపం చూపుతూ దాటవేత ధోరణితో అధికారులు వ్యవహరిస్తున్నారని తెలిపారు.

ఈ వైఖరి మార్చుకోకుంటే ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ముందు ఉద్యమం తప్పదని హెచ్చరించారు. అవినీతి అక్రమాలకు పాల్పడ్డారంటూ కమిషనర్ కార్యాలయంలో పనిచేస్తున్న డీడీ ఎం లక్ష్మారెడ్డిపై తదుపరి క్రమశిక్షణ చర్యలు, ఖమ్మం డీఐఈవో అక్రమాలపై చర్యలు తీసుకోవాలంటూ ప్రభుత్వం ఆదేశించినా, నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రభుత్వ ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా 13 ఏండ్లుగా డిప్యూటేషన్, ఓడీగా పనిచేస్తున్న వై శ్రీనివాస్‌ను జాయింట్ సెక్రెటరీగా కొనసాగించడం, ఎనిమిదేండ్లుగా వసుంధర దేవిని డిప్యూటీ సెక్రటరీగా డిప్యూటేషన్, ఓడీగా కొనసాగిస్తుండడం గందరగోళానికి గురిచేస్తున్నదని తెలిపారు. అనేక అక్రమాలకు పాల్పడిన ఖమ్మం జిల్లా నయాబజార్ కాలేజీ ప్రిన్సిపాల్ కె రామారావును గద్వాల్ జిల్లా గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీ చేసినప్పటికి ఏడు నెలలుగా అతను ఆ కాలేజీలో చేరలేదని పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా మళ్లీ ఖమ్మంలోని నయాబజార్ కళాశాలకు ఆగమేఘాల మీద ఆయనకు బదిలీ ఉత్తర్వులు ఇవ్వటానికి అధికారులు ప్రయత్నించారని వివరించారు. రంగారెడ్డి జిల్లా రాయదుర్గం కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్న ఉపేందర్‌ను కుత్బుల్లాపూర్‌కు బదిలీ చేయడం పలు అనుమానాలకు దారితీస్తున్నదని తెలిపారు. ఈ గందరగోళంపై తగిన చర్యలు తీసుకోకపోతే టిప్స్, టిగ్లా ఆధ్వర్యంలో త్వరలో మెరుపు ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

నేడు టీఎస్‌ఆర్జేసీ పరీక్ష ఫలితాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాల సంస్థ నడుపుతున్న 35 గురుకుల జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యాసంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం గతనెల 21న నిర్వహించిన టీఎస్‌ఆర్జేసీ సెట్ రాతపరీక్ష ఫలితాలు శనివారం విడుదల కానున్నాయి. ఈ మేరకు ఆ సంస్థ కార్యదర్శి సి హెచ్ రమణకుమార్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. టీఎస్‌ఆర్జేసీ ప్రవేశ పరీక్ష మార్కులు శనివారం http://tsrjdc.cgg.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని తెలిపారు. విద్యార్థులు హాల్‌టికెట్ నెంబర్ నమోదు చేసి మార్కులను తెలుసుకోవాలని సూచించారు. మెరిట్, రిజర్వేషన్ ప్రకారం ఎంపికైన విద్యార్థులకు సమాచారం రెండు, మూడు రోజుల్లో తెలియజేస్తామని వివరించారు. రాష్ట్రంలో ఇంగ్లీష్ మీడియంలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీలో 35 జూనియర్ కాలేజీల్లో ప్రవేశం కోసం పదో తరగతి పరీక్షలకు హాజరైన రాష్ట్రంలోని 73,527 మంది విద్యార్థులు దరఖాస్తు చేసిన విషయం చేసిన విషయం తెలిసిందే. వారిలో గతనెల 21న నిర్వహించిన రాతపరీక్షకు 61,442 (84 శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారు.

కాంగ్రెస్ ట్రాక్ రికార్డ్ దోచుకోవడమే

- ఆ పార్టీవి ఓటు బ్యాంకు రాజకీయాలు
- ఆర్ఆర్ ట్యాక్సే కాదు రజాకార్ ట్యాక్స్ కూడా ఉంది : ఎల్బీ స్టేడియం బహిరంగ సభలో ప్రధాని మోడీ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అవినీతి పేరిట దేశాన్ని దోచుకున్న ట్రాక్ రికార్డు కాంగ్రెస్ పార్టీదని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం చేసి ఇక్కడ మతపర రిజర్వేషన్లు అమలు చేస్తున్నారనీ, దాన్ని దేశవ్యాప్తం చేయాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందని ఆరోపించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హైదరాబాద్‌లో ఆ పార్టీ బలమైన అభ్యర్థిని నిలపలేదని విమర్శించారు. అందుకే తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంను కాదని బీజేపీని గెలిపిద్దామనే నిర్ణయానికొచ్చారన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో బీజేపీ ఎంపీ అభ్యర్థులు కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, మాధవీలత, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బూరనర్సయ్య గౌడ్ గెలుపు కోరుతూ ప్రచార సభను నిర్వహించారు. దీనికి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఆ సభలో మోడీ మాట్లాడుతూ..జూన్ నాలుగో తేదీన 140 కోట్ల ప్రజల సంకల్పంతో దేశం గెలువబోతున్నదన్నారు. సీఏఏ, యూసీసీ, ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాఖ్, ఆత్మనిర్భర్ భారత్ విరోధులకు ఓటమి తప్పదని స్పష్టం చేశారు. తమ పాలనలో ప్రపంచంలోనే భారత్ ఐదో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందనీ, టెక్నాలజీలో ముందు వరుసలో ఉందని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో దిల్‌సుఖ్‌నగర్‌లో వరుస బాంబు పేలుళ్లు జరిగాయని గుర్తుచేశారు. ఇప్పుడు అలాంటి బాంబు పేలుళ్లు వినిపిస్తున్నాయా? వాటిని ఆపింది ఎవరు అంటూ సభికుల్ని ప్రశ్నించారు. దేశ ప్రజలంతా బీజేపీకి ఓటేసి ఆ దాడులను అడ్డుకున్నారన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మధ్యతరగతి సంక్షేమం గురించే లేదని విమర్శించారు. రామ మందిరం కట్టడం తప్పా? పూజ చేయడం తప్పా? అని ప్రశ్నించారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీతో ఎంఐఎం దోస్తానా చేయడం వల్ల హైదరాబాద్‌కు ముక్తి లభించలేదన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించట్లేదనటం అవాస్తమన్నారు. తెలంగాణకు నాలుగు వందేభారత్ రైళ్లు ఇచ్చామనీ,



రామగుండంలో ఫర్టిలైజర్ పరిశ్రమ, సమ్మక్క సారలమ్మ యూనివర్సిటీ ఏర్పాటు చేశామనీ, జాతీయ రహదారులను ఇచ్చామని వివరించారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే కాంగ్రెస్‌కు వేసినట్టేననీ, కాంగ్రెస్‌కు వేస్తే ఓటు వృథా చేసుకున్నట్టేనని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ అధిక సీట్లను గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ సొల్యూషన్ సిటీ అనీ, ఇక్కడ ప్రతి సమస్యకూ పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. ఆస్తులపై వారసులకు హక్కు లేకుండా చేయాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. దేశాన్ని విదేశీ కండ్లద్దాల్లో చూసే కాంగ్రెస్‌కు ఐడియా ఆఫ్ ఇండియా అనేదానిపై కనీసం అంచనా కూడా లేదన్నారు. ఒకరు ఢిల్లీలో, మరొకరు ఇక్కడ ఉంటూ ఆర్ఆర్ ట్యాక్స్‌తో తెలంగాణను ఏటీఎంగా మార్చుకున్నారని విమర్శించారు. వారికి రజాకార్ ట్యాక్స్ కూడా తోడైందనీ, అది ఎలా వసూలు చేస్తారనేది పాతబస్తీకెళ్తే తెలుస్తుందని చెప్పారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..తమకు రాహుల్‌గాంధీ, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు అవసరం లేదనీ, ప్రజలిచ్చే సర్టిఫికెట్లు కావాలని చెప్పారు. అబద్ధాలు, అసత్య ప్రచారాలతో కాకుండా ఇచ్చిన హామీలను ముందు పెట్టి ఓట్లు అడగాలని సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. మోడీ లేని భారతాన్ని చూడలేమన్నారు. మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్ మాట్లాడుతూ..బీజేపీ పాలిస్తున్న ఏ రాష్ట్రంలోనూ రిజర్వేషన్లు తీసేయలేదనీ, రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ అసత్య ప్రచారాలు చేస్తున్నదని విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా వచ్చే అవకాశము కూడా లేదన్నారు. రాష్ట్రంలో మళ్లీ నీటి, కరెంటు కష్టాలు మొదలయ్యాయన్నారు. చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందనీ, ఏ చిన్న అవసరానికైనా సీఎం పెద్దన్నదగ్గరకు పోయి అడగాల్సిందేనని చెప్పారు. దేశం మొత్తం మోడీ హవా నడుస్తోందన్నారు. హైదరాబాద్ అభ్యర్థి మాధవీలత మాట్లాడుతూ..ట్రిపుల్ తలాఖ్ తొలగించి ముస్లిం మహిళల గౌరవం పెంచిన ఘనత మోడీదని కొనియాడారు. మోడీ ప్రభుత్వం అభివృద్ధిలో పది అడుగులు ముందుకేస్తే..కొందరు యువతను తప్పుదోవ పట్టిస్తూ వంద అడుగులు వెనక్కి లాగాలని చూస్తున్నారని ఆరోపించారు. భువనగిరి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ..మోడీ మళ్లీ ప్రధాని అవుతారనీ, రిజర్వేషన్లు, రాజ్యాంగం రద్దు కావని చెప్పారు. మోడీ అంటే త్రీడీ అన్నారు. సభలో ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి, అధికార ప్రతినిధి సుభాశ్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

తుంగెడలో 'పోడు' కొట్లాట



- అటవీ శాఖ అధికారులు, గ్రామస్తుల మధ్య తోపులాట
- అటవీ అధికారులకు స్వల్ప గాయాలు
- పోలీస్‌స్టేషన్‌లో ఇరువర్గాల ఫిర్యాదు

నవతెలంగాణ-రెబ్బెన

కుమురంభీం -ఆసిఫాబాద్ మండలం తుంగెడ గ్రామంలో శుక్రవారం అటవీ అధికారులు, గ్రామస్తుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో అటవీ అధికారులు గాయపడ్డారు. తుంగెడ గ్రామ సమీపంలో గతంలో అటవీ అధికారులు ప్లాంటేషన్ ఏర్పాటు చేశారు. దీనికి ఆనుకోని ఉన్న ఆరు హెక్టార్ల భూమి తమదేనని, పూర్వీకుల నుంచి ఈ భూమి ఉందని, దానికి సంబంధించిన పట్టాలు ఉన్నాయంటూ గ్రామానికి చెందిన కొంతమంది సాగు చేయడానికి గతేడాది ప్రయత్నం చేశారు. ఆ సమయంలో తహసీల్దార్ సాయంతో అటవీ శాఖ అధికారులు సర్వే నిర్వహించారు. రైతుల వద్ద ఉన్న పట్టాలు సరైనవి కావని, నిర్ధారణ కావడానికి జాయింట్ సర్వే చేయాల్సి ఉంటుందని అప్పటి తహసీల్దార్ చెప్పడంతో రైతులు సద్దుమణిగారు. నెల రోజుల కిందట రైతులు భూమిలో సాగు చేసే ప్రయత్నం చేయడంతో పంచాయితీ ప్రారంభమైంది. అటవీ అధికారులు అక్కడే టెంటు వేసుకుని వారిని అడ్డుకున్నారు. అప్పటి నుంచి గ్రామస్తులు పోడుకు ప్రయత్నించడం.. అధికారులు వారిని నిలువరించడం జరుగుతూ వస్తోంది. మూడ్రోజుల నుంచి అటవీ సిబ్బంది పెద్ద మొత్తంలో అదే భూమి వద్ద పహారా నిర్వహిస్తుండగా శుక్రవారం గ్రామస్తులు అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలో అధికారులకు, గ్రామస్తులకు తోపులాట జరగడంతో ఐదుగురు అధికారులకు గాయాలయ్యాయి. ఈ ఘటన నేపథ్యంలో పరస్పరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నారు. అటవీ అధికారులు పది మంది గ్రామస్తులపై ఫిర్యాదు చేయగా, గ్రామస్తులు బీట్ అధికారిపై ఫిర్యాదు చేశారు. కేసు నమోదులో పోలీసులు ఆచీతూచీ వ్యవహరిస్తున్నారు.


అధికారులపై దాడి సరైంది కాదు
నీరజ్‌కుమార్ ఫిబ్రెవాల్, జిల్లా అటవీ శాఖ అధికారి

ప్రజలకు మంచి చేసే అడవిని కాపాడటానికి అటవీ అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ సూచనల మేరకే పని చేయాల్సి ఉంటుంది. అలాంటి అధికారులపై ప్రజలు దాడి చేయడం సరైంది కాదు. తుంగెడ పోడు సాగు దారులకు సంబంధించి జాయింట్ సర్వే నిర్వహిస్తున్నాం. గతంలో నిర్వహించిన సర్వేలో రైతులకు ఉన్న పట్టాలు సరైనవి కావని రెవెన్యూ అధికారులు తేల్చేశారు. అయినప్పటికీ రైతుల కోరిక మేరకు జాయింట్ సర్వే నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాం.

డ్రైవర్ నిద్రమత్తుకు ముగ్గురు కార్మికులు మృతి - 33మందికి గాయాలు

లఖింపూర్ (పిలిభిత్) : డ్రైవర్ నిద్రమత్తు ముగ్గురు కార్మికులను బలి తీసుకుంది. ఇటుకబట్టీలో పనిచేసే కూలీలు పిలిభిత్‌లో శుక్రవారం తెల్లవారుజామున మొరాదాబాద్ నుండి లఖింపూర్ ఖేరీకి వాహనంలో వెళుతుండగా, అస్సాం హైవేపై బిజ్నోర్ గ్రామ సమీపంలో డిసిఎం డ్రైవర్ నిద్రపోయాడు. దీంతో డిసిఎం అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురు కూలీలు అక్కడికక్కడే మతి చెందారు. 33 మందికి పైగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను డిసిఎం నుంచి బయటకు తీసి జిల్లా ఆస్పత్రికి తరలించారు. డిసిఎంలో తీవ్రంగా ఇరుక్కున్న డ్రైవర్‌ను మూడున్నర గంటలపాటు శ్రమించిన తర్వాత బయటకు తీయగలిగారు. అతడి పరిస్థితి విషమించడంతో జిల్లా ఆస్పత్రికి తరలించారు. ధ్వంసమైన వాహనాన్ని పోలీసులు బయటకు తీశారు. ప్రమాదం జరిగిన తర్వాత హైవేకి ఇరువైపులా వాహనాలు ఆగిపోయాయి. సమాచారం అందుకున్న డీఎం, ఎస్పీలు కూడా వైద్య కళాశాలకు చేరుకున్నారు. క్షతగాత్రుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డీసీఎంలో దాదాపు 50 మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం. గాయపడినవారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఏపీలో వెంటనే అక్రమ ఇసుక తవ్వకాలను ఆపండి : సుప్రీం



న్యూఢిల్లీ : ఏపీలో అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే ఆపేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వెంటనే మైనింగ్ జరిగే ప్రదేశానికి వెళ్లి అక్కడి పనులను ఆపాలని చెప్పింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకున్నామన్న రాష్ట్ర ప్రభుత్వ వాదనను సుప్రీం తోసిపుచ్చింది. " మీ చర్యలు అన్ని కాగితాలపైనే ఉన్నాయని, క్షేత్రస్థాయిలో కనిపించవు " అని జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా ఆగ్రహం వ్యక్తం చేశారు.

తనిఖీలు ముమ్మరం చేయండి

- ప్రచారం నేటి సాయంత్రం 6 గంటలతో సమాప్తం
- సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ : ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ ఆదేశాలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పోలింగ్‌కు 72 గంటల ముందునుంచి అన్ని బస్తీల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని పోలీసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారులు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు రాత్రివేళల్లో మురికివాడలు, బస్తీలు, సున్నిత ప్రాంతాల్లో తనిఖీలు చేయాలనీ, డబ్బు, మద్యం, బహుమతులు, ఇతర వస్తువుల పంపిణీ జరక్కుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ టీముల్ని ఏర్పాటు చేసి, అంతరాష్ట్ర, సరిహద్దు రాష్ట్రాల వద్ద చెక్‌పోస్టుల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారులు సోషల్ మీడియాపై దృష్టి సారించాలనీ, తప్పుడు సమాచారం ప్రచారంలోకి వస్తే తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ రోజు ఈవీఎమ్‌లలో సాంకేతిక సమస్యలు రాకుండా ఈసీఐఎల్ ఇంజినీర్లు పర్యవేక్షించాలన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నిక ఏర్పాట్లు కూడా పూర్తి చేయాలని చెప్పారు. ఇక్కడ పోలింగ్ ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందన్నారు. లోక్‌సభ స్థానాల్లో ఈనెల 11వ తేదీ సాయంత్రం ఆరు గంటలకల్లా రాజకీయపార్టీలు ప్రచారాన్ని ముగించాలని చెప్పారు.

సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన సిర్పూర్, ఆసిఫాబాద్, చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లెందు, భద్రాచలం, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో మాత్రం 11వ తేదీ సాయంత్రం 4 గంటలకే ఎన్నికల ప్రచారం ముగించాలని ఆదేశించారు. ఈ ప్రాంతాల్లో 13వ తేదీ పోలింగ్ కూడా ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకే జరుగుతుందని వివరించారు. ఓటర్లు తమ ఓటుహక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు.

నేటినుంచి మోడల్ స్కూళ్లలో ఇంటర్ ప్రవేశాలు

- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల సమర్పణకు తుదిగడువు 25

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో ఇంటర్ ప్రథమ సంవత్సరం 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు శనివారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు ఎస్ శ్రీనివాసాచారి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు అర్హులని తెలిపారు. విద్యార్థులకు ఇంగ్లీష్ మాధ్యమంలో ఉచిత విద్యనందిస్తున్నామని పేర్కొన్నారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో ఒక్కో గ్రూపులో 40 సీట్ల చొప్పున ఉంటాయని వివరించారు. మొదటి విడత ప్రవేశాలకు శనివారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. వాటి సమర్పణకు తుది గడువు ఈనెల 25వ తేదీ వరకు ఉందని పేర్కొన్నారు. పూర్తి షెడ్యూల్‌తోపాటు సమాచారం కోసం www.tsmodelschools.com వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

రష్యా విమర్శలను తోసిపుచ్చిన అమెరికా

వాషింగ్టన్ : భారత సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో అమెరికా జోక్యం చేసుకుంటుందన్న రష్యా విమర్శలను అమెరికా గురువారం తోసిపుచ్చింది. తాము భారత దేశ లోక్‌సభ ఎన్నికల్లో జోక్యం చేసుకోవడం లేదని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ పేర్కొన్నారు. ప్రపంచంలోని ఏ ఎన్నికల్లో తాము జోక్యం చేసుకోనట్లే.. భారత్ ఎన్నికల్లోనూ జోక్యం చేసుకోవడం లేదని అన్నారు. భారత దేశ ప్రజలు తీసుకోవాల్సిన నిర్ణయమని రోజువారీ మీడియా కాన్ఫరెన్స్‌లో పేర్కొన్నారు. వాషింగ్టన్ పోస్ట్‌లో ప్రచురితమైన వార్తాకథనం పూర్తిగా ఆరోపణలతో నిండి ఉందని అన్నారు. జ్యూరీ నిర్ధారించేంతవరకు అవి ఆరోపణలేనని అన్నారు. వాటిపై మాట్లాడనని, చట్టపరమైన వ్యవహారం కొనసాగుతుందని అన్నారు. భారత ఆంతరంగిక వ్యవహారాల్లో, ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో అమెరికా జోక్యం చేసుకుంటోందని రష్యా విమర్శించిన సంగతి తెలిసిందే.


వీరంతా గెలిచేనా...!?



- ఓడిన ఎమ్మెల్యేలు లోక్‌సభ బరిలో
- ఈటల, ఆర్ఎస్, రఘునందన్, : బాజీరెడ్డిపై చర్చోపచర్చలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాజకీయాలు ఎప్పుడూ ఒకేలా ఉండవని అందరూ అంటుంటారు. అందులోనూ గెలుపోటములు సహజమేనని సెలవిస్తుంటారు. ఇదంతా ఒక పార్శ్వమైతే, మరో పార్శ్వం కూడా ఉంది. ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో కొంత మంది మాజీ ఎమ్మెల్యేలు తమ అదృష్టాన్ని, అవకాశాన్ని మరోసారి పరీక్షించుకునే పనిలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన కొందరు నేతలు మళ్లీ లోక్‌సభకు పోటీచేస్తున్నారు. మరికొందరు టికెట్లు దక్కక ఉసూరుమంటున్నారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఈనెల 13న పోలింగ్ జరగనుంది. ఇప్పటికే భారత ఎన్నికల సంఘం ఏర్పాటన్నీ చేసింది. రాజకీయ పార్టీలు సైతం ఢీ అంటే ఢీ అంటున్నాయి. పోటాపోటీగా ఎన్నికల ప్రచారానికి దిగాయి. ప్రధాన పార్టీలతోపాటు స్వతంత్రులు, చిన్నా చితకా పార్టీలు ఎన్నికల బరిలో ఉన్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ తదితర పార్టీల నుంచి ఓడిపోయిన వారంతా లోక్‌సభ ఎన్నికల్లో తమ భవితవ్యాన్ని మరోసారి తేల్చుకోనున్నారు. బీజేపీకి చెందిన ఈటల రాజేందర్ హుజురాబాద్‌తోపాటు కామారెడ్డిలోనూ ఓటమిపాలయ్యారు. దీంతో ఆయన్ను సెటిలర్ల ఓట్లు ఎక్కువగా ఉన్న మల్కాజ్‌గిరి నుంచి బీజేపీ బరిలోకి దింపింది. అలాగే దుబ్బాకలో గెలవలేకపోయిన రఘునందన్‌రావును ఆ పార్టీ మెదక్ లోక్‌సభ స్థానం నుంచి పోటీచేయిస్తున్నది. అలాగే బీఆర్ఎస్ నుంచి సైతం పలువురు అదే వరుసలో బరిలోకి దింపింది. ధర్మపురి నుంచి విజయం సాధించలేకపోయిన కొప్పుల ఈశ్వర్‌ను పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం కేసీఆర్ పోటీకి పెట్టారు. అలాగే నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ స్థానం నుంచి ఓడిపోయిన బాజిరెడ్డి గోవర్ధన్‌ను నిజామాబాద్ లోక్‌సభకు నిలబెట్టారు. అలాగే ఆపార్టీ నేత ఆత్రం సక్కుకు అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ టికెట్ నిరాకరించారు. అదే కేసీఆర్ అభ్యర్థుల కొరత నేపథ్యంలో ఆత్రం సక్కును ఆదిలాబాద్ లోక్‌సభ స్థానం పోటీచేయిస్తున్నారు.





ఇదిలావుండగా సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి బీఎస్పీ టికెట్‌పై పోటీచేసి ఓడిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను బీఆర్ఎస్‌లో చేర్చుకుని నాగర్‌కర్నూల్ స్థానం కేటాయించారు. ఇలా చాలా మంది మాజీ ఎమ్మెల్యేలు ఎంపీ టికెట్ల కోసం ప్రయత్నించి విఫలమయ్యారు. కొందరికి అవకాశం రాగా, మరికొందరికి విధి వెక్కిరించింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన వీరంతా, పార్లమెంటుకు గెలుస్తారా ? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈ తరహా పోటీలపై దుబ్బాక ప్రచారం సందర్భంగా 'అసెంబ్లీలో చెల్లని రూపాయి..మెదక్ పార్లమెంటు'లో చెల్లుదా ? అంటూ మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలు రఘునందన్‌రావును ఉద్దేశించి చేసిన సంగతి తెలిసిందే. అయితే ఎక్కువ స్థానాల్లో పోటీపెట్టింది మాత్రం బీఆర్ఎస్ పార్టీనే కావడం గమనార్హం.

క్రిశాంక్‌కు బెయిల్



నవతెలంగాణ-సంతోష్‌నగర్

ఉస్మానియా విశ్వవిద్యాలయం మెస్‌ల మూసివేతపై దుష్ప్రచారం చేసిన కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ క్రిశాంక్‌కు నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. శుక్రవారం విచారణ చేపట్టిన కోర్టు.. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ.25 వేలు, రెండు షూరిటీలు సమర్పించాలని, ప్రతిరోజూ పోలీసుల ముందు హాజరుకావాలని క్రిశాంక్‌ను కోర్టు ఆదేశించింది.



భువనగిరి ఖిల్లాలో ఎర్రదండు

సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ప్రజల్లోకి.. ఉద్యమ ఫలితాలతో.. పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) ఎండీ జహంగీర్‌కు అన్ని వర్గాల మద్దతు

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

విప్లవ పోరాటాలు, ప్రజా ఉద్యమాలకు కేంద్రమైన భువనగిరి ఖిల్లాలో ఎర్రదండు కదం తొక్కుతోంది. సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీ ప్రచారం సాగుతోంది. ఎర్రజెండా గెలుపు కోసం కార్యకర్తలు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా సాధించిన ఫలితాలను ప్రజలకు వివరిస్తూ.. ప్రజా సమస్యలపై నిర్ధిష్టమైన ప్రణాళికలతో సీపీఐ(ఎం) ప్రచారం నిర్వహిస్తోంది. ప్రజల నుంచి పార్టీ అభ్యర్థి జహంగీర్‌కు అపూర్వ ఆదరణ లభిస్తోంది. మిగతా పార్టీల్లోనూ చర్చనీయాంశమవుతోంది.

భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు కమ్యూనిస్టుల పోరాట చరిత్ర కలిగినవే. నాటి సాయుధ రైతాంగ పోరాటం మొదలు నేటి మూసీ ప్రక్షాళన ఉద్యమాల వరకు ఎన్నో ప్రజా ఉద్యమాలను నడిపిన ఘనత కమ్యూనిస్టులకు దక్కుతుంది. పార్లమెంట్ పరిధిలో భువనగిరి, ఆలేరు, జనగాం, తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడు, ఇబ్రహీంపట్నం ఒకప్పుడు కమ్యూనిస్టు ఉద్యమాలకు కంచుకోటలు. ఈ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కమ్యూనిస్టు నాయకులు ప్రజా ప్రతినిధులుగానూ ప్రాతినిధ్యం వహించారు. భువనగిరిలో రావినారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, తుంగతుర్తిలో బీఎన్‌రెడ్డి, మల్లు స్వరాజ్యం, నకిరేకల్‌లో ధర్మభిక్షం, నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి, అత్యధిక కాలం నర్రా రాఘవరెడ్డి, ఆలేరులో ఆరుట్ల కమలాదేవి, జనగామలో ఏసీ రెడ్డి నర్సింహారెడ్డి ప్రాతినిధ్యం వహించారు. వారు ప్రాతినిధ్యం వహించిన సమయంలో చేసిన అభివృద్ధి నేటికీ పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసింది. ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, భూమి లేని వ్యవసాయ కూలీలకు భూ పంపిణీ కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోయాయి. భువనగిరి పార్లమెంట్ పరిధిలో కమ్యూనిస్టుల ప్రాబల్యంతో అత్యధికంగా పేదలకు వ్యవసాయ భూములు పంపిణీ చేశారు. ఇప్పటికీ ఆ కుటుంబాలు ఎర్రజెండా అభిమానులు గానే.. ఎర్రజెండాకు అండగా నిలబడుతున్నారు.

ప్రజా ఉద్యమాల ఫలితాలతో ప్రజల్లోకి..

గత ఉద్యమాల ఫలితాలను, సమస్యలను ప్రజలకు వివరిస్తూ సీపీఐ(ఎం) కార్యకర్తలు ప్రచారం సాగిస్తున్నారు. భవిష్యత్‌లో ప్రజల కోసం చేపట్టబోయే పోరాటాలను ప్రజలకు చెబుతూ వారి మద్దతును కూడగడుతున్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని అత్యధిక గ్రామాల నుంచి ప్రవహిస్తున్న 'మూసీ' ప్రక్షాళన కోసం ఇటీవల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి జహంగీర్ నేతృత్వంలో ఉద్యమాన్ని చేపట్టారు. ఈ ఉద్యమం ఫలితంగా రాష్ట్రంలో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దాంతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలు, రైతుల నుంచి సీపీఐ(ఎం)కు మంచి ఆదరణ లభిస్తోంది.

భువనగిరి, నకిరేకల్ ప్రాంతాల్లో సాగు నీటి కోసం ఎన్నో ఏండ్లుగా సతమతమవుతున్న రైతుల పక్షాన సీపీఐ(ఎం) చేపట్టిన ఉద్యమాల ఫలితంగా

కమ్యూనిస్టుల ఫలితమే.. సాగునీటి ప్రాజెక్టులు

ఈ ప్రాంతంలో రెండు సాగు నీటి అవసరాల కోసం ధర్మారెడ్డి పల్లి, పిల్లాయిపల్లి కాలువల ను ప్రభుత్వాలు ప్రారంభించాయి. దాంతో వేలాది మంది రైతులకు లబ్ది చేకూరుతున్నది. ఇలా అనేక ఉద్యమాల ఫలితంగా ప్రజా సమస్యలు పరిష్కరించిన చరిత్ర గల కమ్యూనిస్టులకు అవకాశం ఇస్తే ఉద్యమాలకు మద్దతు ఇచ్చిన వారవుతారని చెప్పడం ప్రజలను ఆలోచింప జేస్తోంది. ఈ ప్రాంత చరిత్రను మరొక్క సారి గుర్తు చేసుకుంటూ ఓటర్లు సీపీఐ(ఎం) అభ్యర్థిని ఆదరిస్తున్నారు. ఘనస్వాగతం పలుకుతున్నారు.



కృష్ణయ్యపై దాడి పట్ల బీసీ సంఘాల ఖండన

నవతెలంగాణ -హైదరాబాద్

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, వైఎస్ఆర్సీపీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ సంఘాల ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం కాచిగూడలోని అభినందన్ గ్రాండ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంఘాల ప్రతినిధులతో కలిసి బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం మాట్లాడారు. శ్రీకాళహస్తిలో బీసీల ఆశాజ్యోతి ఆర్.కృష్ణయ్యపై తెలుగుదేశం పార్టీ గుండాలు జరిపిన దాడిని ప్రజలందరూ ఖండించాలన్నారు. కృష్ణయ్యపై దాడిని యావత్ 70 కోట్ల బీసీలపై దాడిగా పరిగణిస్తున్నామని, ఇలాంటి పిరికిపంద రాజకీయాలు చేస్తే ఎవరూ భయపడరని తెలిపారు. దాడి చేసిన వారిని, దాడి చేయించిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో కృష్ణయ్య చేస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండడాన్ని తట్టుకోలేకే భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. మరోసారి ఇలాంటి దాడులకు పాల్పడితే తిరిగి ప్రతిదాడులు చేస్తామని హెచ్చరించారు. 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో బహుజన వాదులంతా ఈ దాడిని గుర్తుంచుకొని బీసీ వ్యతిరేకులకు ఓటు ద్వారా సమాధానం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ నేతలు వేముల రామకృష్ణ, సుధాకర్, ఉదయ్ నేత, చౌటపల్లి సురేష్, నందగోపాల్, రాందేవ్, చందు, మట్టా జయంతి తదితరులు పాల్గొన్నారు.

గొప్ప సాంకేతిక విప్లవకారుడు ఏఎస్‌రావు

• మాడభూషి శ్రీధర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఏఎస్‌రావు దేశం గర్వించదగ్గ గొప్ప సాంకేతిక విప్లవకారుడని నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ ప్రశంసించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దాశరధి థియేటర్స్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఏఎస్‌రావు బయో డాక్యుమెంటరీని ఎస్వీకే కార్యదర్శి ఎస్ వినయ్‌కుమార్ అధ్యక్షతన ప్రదర్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ నేడున్న పరిస్థితుల్లో ఏఎస్‌రావు లాంటి గొప్ప మానవతా వాదులను సమాజం గుర్తు చేసుకోవాల్సిన అవసరం పెరిగిందన్నారు. 'ఏఎస్‌రావు అమర్‌రహే అని నినదిద్దాం..ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుందాం' అంటూ సూచించారు. సినీ దర్శకులు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఒక వ్యక్తిపై డాక్యుమెంటరీని తీయటం చాలా కష్టంతో కూడుకున్న పని అని తెలిపారు. మనిషి జీవితంలో చాలా పార్శ్వాలుంటాయనీ, వాటిలో అభివృద్ధికరమైన అంశాన్ని తీసుకుని డ్యాక్యుమెంటరీ తీయటం అభినందనీయమని అన్నారు. పురోగమన సిద్ధాంతం చనిపోకూడద న్నారు. దాన్ని సజీవంగా ఉంచటం, నేటి సమాజానికి అందించటం అత్యంత అవసరమని నొక్కి చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ సాహితీ రాష్ట్ర కార్యదర్శి కె ఆనందాచారితో పాటు భరద్వాజ్, వేణుగోపాల్, రవీంద్రగోపాల్, వీకే ప్రేమ్‌చంద్, ఎస్ సోమశేఖర్, జి యాదగిరి రావు, పీబీ చారి, బీడీఎల్ సత్యనారాయణ మాట్లాడుతూ ఆకలి మనిషికి గొప్ప గురువని చెప్పారు. .అది మనుషులకు ఉంటుంది కానీ..కులాలకు, గోత్రాలకు ఉండదని గుర్తు చేశారు. ఏఎస్‌రావు తన జీవితంలో ఎన్నో కష్టాలు పడ్డారని చెప్పారు. వాటి నుంచి సమాజంలో ఉన్న అసమానతలను తరచి చూశారన్నారు. ఆ పరిణామాలు ఆయనలో అనేక మార్పులను తీసుకొచ్చాయని తెలిపారు. శ్రామికుల పట్ల ప్రేమను పెంచుకున్నారనీ, వారిని ప్రేమించారని చెప్పారు. అందువల్ల ఏఎస్‌రావు జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం డాక్యుమెంటరీలో నటించిన నటీ నటులను సన్మానించారు.

ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి




నవతెలంగాణ-తొర్రూరు

ఎన్‌సీటీఈ ఇచ్చిన వివరణ, హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు మేరకు టెట్‌పై అడ్డంకులు తొలగినందున ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొర్రూర్‌లో సంఘం నాయకులు ఎ.మురళీకృష్ణ అధ్యక్షతన శుక్రవారం జరిగిన టీఎస్ యూటీఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో టెట్‌పై ఎన్‌సీటీఈ ఇచ్చిన వివరణ, టెట్‌తో నిమిత్తం లేకుండా ఎస్జీటీలు, పండిట్‌లు, స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు ఇవ్వాలని హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులతో ఉపాధ్యాయుల్లో నెలకొన్న సందిగ్ధత తొలగిందని తెలిపారు. ఇప్పటికైనా ఎన్నికలు ముగియగానే ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను తీవ్ర గందరగోళానికి గురి చేసిన టెట్ అంశాన్ని పరిష్కరించకుండా నిర్లిప్తంగా వ్యవహరించిన రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని అన్నారు. గత అక్టోబర్‌లో బదిలీ అయి రిలీవ్ చేయని ఉపాధ్యాయులను పార్లమెంటు ఎన్నికలు ముగిసిన వెంటనే రిలీవ్ చేయాలని, మల్టీ జోన్-2లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు వెంటనే చేపట్టాలని కోరారు. బకాయి ఉన్న నాలుగు వాయిదాల డీఏను విడుదల చేయాలని, ఈ-కుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జీఓ 317 బాధితులకు న్యాయం చేయాలని, మోడల్ స్కూల్స్‌ను విద్యాశాఖ పరిధిలోకి తీసుకుని 010 హెడ్ ద్వారా వేతనాలు ఇవ్వాలని కోరారు. గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలని, విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికే పాఠశాలల్లో విద్యావాలంటీర్లను, పారిశుధ్య కార్మికులను నియమించాలని, ఉచిత విద్యుత్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఏ.శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.స్వప్న, జిల్లా కోశాధికారి కె.నాగమల్లయ్య, కార్యదర్శులు ఎ.వెంకన్న, డి.హుస్సేన్, ఎస్.జనార్దన చారి, కె.బిక్షపతి, పి.మంజుల, ఎం.మంజుల, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జి.వివేక్ పాల్గొన్నారు.

ప్రచారానికి తెర.. ప్రలోభాలకు ఎర..

నేటితో ముగియనున్న పార్టీల క్యాంపెయిన్

- మూగబోనున్న మైకులు
- మొదలుకానున్న ప్రలోభాలు
- రాష్ట్రాన్ని చుట్టేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ
- భువనగిరిలో తనదైన శైలిలో సీపీఐ (ఎం) ప్రచారం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల కోసం రాష్ట్రంలో మండుటెండల్లో కొనసాగిన రాజకీయ పార్టీల ప్రచారానికి శనివారం సాయంత్రం తెరపడనుంది. దీంతో ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి గత 20 రోజులుగా హోరెత్తిన మైకులు మూగబోనున్నాయి. ఇక ఓటర్లకు తాయిలాలు, ప్రలోభాల ప్రహసనం షురూ కానుంది. ఇంటింటి ప్రచారం పేరిట ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ధనిక పార్టీలన్నీ... తమ తమ 'సాధనాలను' సిద్ధం చేసుకున్నాయి. విచ్చలవిడిగా డబ్బు, మద్యాన్ని పంపిణీ చేసేందుకు ఆయా పార్టీలు రంగం సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈసీ ఆదేశాల మేరకు రెండు రోజులపాటు మద్యం షాపులు మూతపడనున్న నేపథ్యంలో ఇప్పటికే తగినంత స్టాక్‌ను పార్టీల నేతలు నిల్వ చేసుకున్నట్టు సమాచారం. ప్రచారం పరిసమాప్తమైన తర్వాతి రోజైన ఆదివారం ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించకూడదనీ, న్యూస్ ఛానళ్లలో మాట్లాడకూడదనీ, ప్రకటనలు జారీ చేయకూడదని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఆ మరుసటి రోజైన సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది.

ఎన్నికల ప్రచారంతో ఇన్ని రోజులపాటు రాష్ట్రం హోరెత్తింది. క్యాంపెయిన్ నిమిత్తం బీజేపీ తరపున ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తోపాటు ఆ పార్టీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రాష్ట్రంలో ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక తెలంగాణలో పర్యటించారు. ఇక సీఎం రేవంత్... కాంగ్రెస్‌కు అన్నీ తానై ప్రచారాన్ని ముందుండి నడిపించారు. బీఆర్ఎస్ తరపున ఆ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ట్రబుల్ షూటర్ హరీశ్‌రావు ప్రచార బాధ్యతలను భుజానికెత్తుకున్నారు. సీపీఐ (ఎం) తాను పోటీ చేస్తున్న భువనగిరిలో కేంద్ర ప్రభుత్వ విధానాలను, బీజేపీ మతోన్మాద చర్యలను ప్రజలకు విడమరిచి చెప్పింది. కాషాయ పార్టీ మూడోసారి అధికారంలోకొస్తే దేశానికి రాబోయే పెను ప్రమాదాలను వివరిస్తూ ముందుకు సాగింది. పేదల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే బీజేపీని ఓడించటమొక్కటే మార్గమని సూచించింది. అందువల్ల కమలం పార్టీని ఓడించాలంటూ సీపీఐ(ఎం) పిలుపునిచ్చింది. ఆ పార్టీ అభ్యర్థి ఎండీ జహంగీర్... బూర్జువా పార్టీలకు భిన్నంగా తనదైన శైలిలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు.

రాష్ట్రాన్ని చుట్టేసిన రేవంత్...

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా పీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు దీటుగా ప్రచార సభలు నిర్వహించారు. పార్టీ ప్రచారాన్ని మొత్తం తన భుజస్కంధాలపై వేసుకున్నారు. ఏప్రిల్ 6న తుక్కుగూడలో జరిగిన జనజాతర సభతో తన ఎన్నికల క్యాంపెయిన్‌ను మొదలు పెట్టి, మొత్తం 27 రోజుల్లో 57 సభలు, కార్నర్ మీటింగ్‌లు, రోడ్‌షోలతో ఆయన ప్రచారాన్ని హోరెత్తించారు. కొన్నిసార్లు రోజుకు నాలుగైదు సభలకు హాజరయ్యారు. తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ ప్రచారం చేయాలంటూ కాంగ్రెస్ అధిష్టానం ఆదేశించటంతో కర్నాటక, కేరళలో సైతం ఆయన క్యాంపెయిన్ నిర్వహించారు. అక్కడి బహిరంగ సభలు, రోడ్‌షోల్లో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్ గాంధీ నామినేషన్ కార్యక్రమానికి సైతం హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణంలో సైతం కాంగ్రెస్‌కు ప్రచారం నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తూ రేవంత్ ప్రచారాన్ని పదునెక్కించారు. బీజేపీ మూడోసారి అధికారంలో కొస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. దీనిపై మోడీ, అమిత్ షా సైతం వివరణలు ఇవ్వాల్సి వచ్చింది.

బాస్ యాత్రతో బీఆర్ఎస్‌లో జోష్...

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో డీలా పడ్డ బీఆర్ఎస్‌కు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర... మాంచి ఊపునిచ్చింది. ఏప్రిల్ 24 నుంచి శుక్రవారం వరకూ మొత్తం 17 రోజులపాటు ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలో కరెంట్, నీటి కష్టాలు మొదలయ్యాయంటూ అధికార పార్టీపై విమర్శలు గుప్పిస్తూ తనదైన శైలిలో ఓటర్లను ఆకర్షించేందుకు ఆయన ప్రయత్నించారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు కూడా పలు నియోజకవర్గాల్లో క్యాంపెయిన్ నిర్వహించి, క్యాడర్‌లో జోష్ నింపారు.

మరోసారి మతవాదమే...

లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి ఎక్కువ సీట్లు గెలిచేందుకు పావులు కదుపుతున్న బీజేపీ... అందుకనుగుణంగా మరోసారి హిందూవాదాన్ని ఎత్తుకుంది. ఆ వాదాన్ని ఎక్కించేందుకు ఆ పార్టీ జాతీయ నేతలు కాలికి బలపం కట్టుకుని రాష్ట్రంలో కలియదిరిగారు. వీరిలో మోడీ అయితే తెలంగాణలో సుడిగాలి పర్యటనలు నిర్వహించారు. ఆయన దాదాపు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ పర్యటించారు.

అతివలకు ప్రతిష్టాత్మకం 'చునావ్'

- లోక్‌సభ బరిలో ఆరుగురు
- కొత్తవారితోపాటు సీనియర్ల పోటీ
- ఇప్పటివరకు రాష్ట్రం నుంచి పార్లమెంటుకు ఇద్దరే
- ఈసారి ఎందరో..?



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తాజా పార్లమెంటు ఎన్నికలు అతివలకు ప్రతిష్టాత్మకం కానున్నాయి. దేశంతోపాటు రాష్ట్రంలోనూ 18వ లోక్‌సభ ఎన్నికల బరి విపరీతంగా క్రేజ్ కలిగిఉంది. ప్రపంచమంతా భారత ఎన్నికలవైపు చూస్తున్న క్రమంలో తెలంగాణ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో ఆరుగురు మహిళలు రంగంలో ఉండటం గమనార్హం. రాష్ట్రంలో నాలుగో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఇతర అభ్యర్థులు ఉన్నా, ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తుండటంతో రాజకీయ విశ్లేషకుల దృష్టి వీరిపై పడింది. వీరిలో ముగ్గురు రాజకీయాలకు కొత్త కాకపోయినా, లోక్‌సభకు పోటీచేయడం మొదటిసారి కావడం తెలిసిందే. మూడు ప్రధాన పార్టీల నుంచి పార్లమెంటుకు మహిళా అభ్యర్థులు ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. పురుష అభ్యర్థులతో సమానంగా చెమటోడుస్తున్నారు, తాము కచ్చితంగా గెలుస్తామనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. వీరంతా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి పోటీ చేస్తూ ఎన్నికల్లో తమ సత్తా చాటే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తం 17 స్థానాలకు 525 మంది బరిలో ఉన్నారు. ప్రధాన పార్టీల నుంచి పోటీచేస్తున్నవారిలో ఆరుగురు మహిళలు కావడం తెలిసిందే. కాంగ్రెస్ నుంచి ముగ్గురు, బీఆర్ఎస్ ఒక్కరు, బీజేపీ నుంచి ఇద్దరు పోటీలో ఉన్నారు.

వీరే..ఆ ఆరుగురు

మల్కాజ్‌గిరి నుంచి వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునితా మహేందర్‌రెడ్డి ఎన్నికల ముందే కాంగ్రెస్‌లో చేరి టికెట్ సాధించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన సిట్టింగ్ సీటు అయిన మల్కాజ్‌గిరి నుంచి మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి భార్య అయిన సునితారెడ్డిని నిలబెట్టారు. అలాగే వరంగల్ నుంచి మాజీ మంత్రి కడియం శ్రీహరి కూతరు డాక్టర్ కె కావ్య వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి బరిలో ఉన్నారు. తను కూడా మందు బీఆర్ఎస్ టికెట్ తీసుకుని అనంతరం కాంగ్రెస్‌లో చేరారు. అలాగే ఆదిలాబాద్‌లో ఆత్రం సుగుణమ్మ పోటీలో ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి మహబూబాబాద్ సిట్టింగ్ ఎంపీ మాలోతు కవిత మరోసారి పోటీచేస్తున్నారు. విజయం సాధిస్తాననే నమ్మకంతో ఉన్నారు. ఇక బీజేపీ నుంచి మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానం నుంచి ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ రంగంలో ఉన్నారు. గెలుపు బావుటా ఎగరేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అలాగే హైదరాబాద్ నుంచి కొంపెల్లి మాధవీలతను బరిలోకి దించారు. ఆయా పార్టీల నుంచి పోటీచేస్తున్న ఆరుగురు అభ్యర్థులు ప్రచారంలో పోటీపడుతున్నారు. మహిళలను ఆకర్షించేలా ప్రచారం చేస్తున్నారు.

ఇప్పటివరకు ఇద్దరే

తెలంగాణ ఆవిర్భావం తర్వాత రాష్ట్రం నుంచి ఇద్దరు మహిళలు లోక్‌సభలో అడుగుపెట్టారు. ఆ ఇద్దరు బీఆర్ఎస్‌కు చెందిన వారే కావడం గమనార్హం. 2014లో నిజామాబాద్ లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందిన మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఒకరు కాగా, మహబూబాబాద్ నుంచి విజయం సాధించిన మాజీ మంత్రి రెడ్యానాయక్ కూతురు మాలోతు కవిత మరోకరు. వచ్చే 13వ తేదీ సోమవారం జరిగే ఎన్నికల్లో ఎంత మంది మహిళా అభ్యర్థులు పార్లమెంటుకు వెళతారో జూన్ మూడున తేలనుంది. అంతవరకు వేచిచూడాల్సిందే.

కవిత పాత్రపై ఈడీ తొలి చార్జిషీట్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాం మనీలాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాత్రపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చార్జిషీట్ దాఖలు చేసింది. కవితతో పాటు ఈ కేసులో సహ నిందితులుగా ఉన్న మరో నలుగురి పాత్రపై ఇందులో పేర్కొంది. ఈ మేరకు శుక్ర వారం రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ తరపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్‌కె మట్ట దాఖలు చేశారు. ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్, సెక్షన్ 45, 44(1) ప్రకారం ఈ అనుబంధ చార్జిషీట్ ను కోర్టులో సమర్పించారు. అలాగే 224 పేజీలతో సప్లమెంటరీ చార్జిషీట్‌లోని బ్రీఫ్ అంశాలను ప్రత్యేకంగా కోర్టుకు సమర్పించినట్లు తెలిసింది. కాగా, ఈనెల 7 కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపుపై విచారణ సందర్భంగా... త్వరలో కవిత పాత్రపై చార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు ఈడీ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. అందులో భాగంగా చార్జిషీట్ ను సమర్పించారు. కాగా, వచ్చే వారం ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై కూడా ఈడీ చార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు తెలిసింది.

60 రోజుల్లో చార్జిషీట్

గరిష్టంగా ఏడేండ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉన్న కేసుల్లో 60 రోజులపాటు అరెస్ట్ చేసిన నిందితులపై చార్జిషీట్ దాఖలు చేయాల్సి ఉంటుందని న్యాయ నిపుణులు చెబుతు న్నారు. అలాగే లిక్కర్ స్కాంలో అరెస్టైన కవితతో పాటు, ఇతరులు నిందితులుగా తేలితే గరిష్టంగా ఏడేండ్ల శిక్ష పడే అవకాశం ఉంది. అయితే, మనీలాండరింగ్ కేసులో మార్చి 15 న కవితను ఈడీ అరెస్ట్ చేసింది. ఈ నెల 15తో ఆమెను ఈడీ అరెస్ట్ చేసి 60 రోజులు ముగుస్తాయి. దీంతో గడవులోపు ఆమె పాత్ర పై తాజాగా ఈడీ చార్జిషీటు దాఖలు చేసినట్లు కోర్టుకు తెలిపింది. కాగా, ఈడీ కేసులో మే 14 వరకు, సీబీఐ కేసులో మే 20 వరకు కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ ట్రయల్ కోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసింది.

ఇప్పటి వరకు 18 మంది అరెస్ట్

ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, సీఎం అరవింద్ కేజ్రీవాల్, డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌తో పాటు మొత్తం 18 మందిని ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. సంజయ్ సింగ్ ఒక్కరికి మాత్రమే ఈ కేసులో రెగ్యులర్ బెయిల్ వచ్చింది. అయితే ఈ కేసుకు సంబంధించి నవంబర్ 25, 2022 లో సీబీఐ తొలి చార్జిషీట్ దాఖలు చేయగా... తర్వాతి రోజు ఈడీ చార్జిషీట్ వేసింది. కాగా, ప్రస్తుతం కవితతో పాటు, మరో నలుగురి పేర్లను చేర్చుతూ తాజాగా ఏడో చార్జిషీట్‌ను కోర్టుకు సమర్పించింది. మరో వైపు సౌత్ గ్రూప్‌లో కీలకంగా వ్యవహరించిన శరత్ చంద్రా రెడ్డి, మాగుంట శ్రీనివాస్, ఆయన కుమారుడు రాఘవ రెడ్డి అప్రూవర్లుగా మారడంతో వాళ్లకూ బెయిల్ మంజూరైంది.

కవితస న్నిహితుడిగా దర్యాప్తు సంస్థలు పేర్కొంటు న్న అభిషేక్ బోయినపల్లి అనారోగ్య కారణాలదష్ట్యా మధ్యంతర బెయిల్‌పై బయట ఉన్నారు.

కవిత బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా

ఈడీకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ

ఢిల్లీ లిక్కర్ స్కాం మనీలాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణను ఢిల్లీ హైకోర్టు ఈనెల 24కు వాయిదా వేసింది. అలాగే కవిత పిటిషన్‌పై తమ స్పందన తెలపాలని ఈడీకి నోటీసులు జారీ చేసింది. లిక్కర్ స్కాంలో రౌస్ అవెన్యూ (ట్రయల్) కోర్టు ఈనెల 6న బెయిల్ నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అక్రమ అరెస్ట్, అనారోగ్య సమస్యలను పేర్కొంటూ ఆమె న్యాయవాది మోహిత్ రావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ జరిపారు. కవిత తరపు సీనియర్ న్యాయవాదులు విక్రమ్ చౌదరి, నితేష్ రాణా, మోహిత్ రావులు హాజరయ్యారు. ఈడీ తరపున న్యాయవాది జోహెబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. కవితను ఈడీ అక్రమంగా అరెస్ట్ చేసిందని, ఈడీ విచారణ సందర్భంగా సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయాన్ని కవిత న్యాయ వాది విక్రమ్ చౌదరి కోర్టుకు తెలిపారు. ట్రయల్ కోర్టులో తమ వాదనలు సరిగా వినిపించేందుకు అవకాశం దక్కలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. బెయిల్ పిటిషన్ పై తమ వాదనలు వినిపిం చేందుకు అవకాశం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. అయితే ఈ వాదనలను ఈడీ జోహెబ్ హుస్సేన్ ఖండించారు. ఇరువైపు వాదనలు విన్న ధర్మాసనం ఈనెల 24న ఈ పిటిషన్ పై విచారణ చేపడతామని వెల్లడించింది.

నగరంలో డ్రగ్స్ సరఫరా

- ముగ్గురు నిందితుల అరెస్ట్
- రూ.3లక్షల డ్రగ్స్ స్వాధీనం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముగ్గురు నిందితులను ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.3 లక్షల 11.34 గ్రాముల కొకైన్, 3.66 జీఎంఎస్ డ్రగ్స్‌తోపాటు ద్విచక్రవాహనం, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం డీసీపీ రష్మి పెరుమాల్ తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్‌కు చెందిన అబ్దుల్ సాయి శరత్, అబ్దుల్ శ్రావణ్ బేగంపేట్‌లో నివాసముంటున్నారు. 2019లో హైదరాబాద్‌కు వచ్చిన ఇద్దరూ బంజారాహిల్స్‌లో రెస్టారెంట్‌లు ప్రారంభించారు. వీరికి యూసుఫ్‌గూడలో నివాసముంటున్న శ్రీవాస్తవ్ రిషబ్ పరిచయమయ్యాడు ముగ్గురూ మద్యానికి బానిసలుగా మారారు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో డ్రగ్స్ సరఫరా చేయాలని నిర్ణయించుకున్నారు. ముంబయికి చెందిన డ్రగ్స్ సరఫరాదారునితో చేతులు కలిపారు. ముంబయి నుంచి కొరియర్ ద్వారా డ్రగ్స్‌ను తెప్పించు కుంటున్న నిందితులు..నగరంలో కావాల్సిన వారికి, తెలిసిన వారికి సరఫరా చేస్తున్నారు. పోలీసులు గుర్తించకుండా ఎన్వలప్ కవర్‌లో డ్రగ్స్‌ను చేరవేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు నెక్లెస్ రోడ్డులోని జలవిహార్ వద్ద ప్రత్యేక నిఘా వేసి ముగ్గురిని అరెస్టు చేశారు. తదుపరి విచారణ కోసం నిందితులను లేక్ పోలీస్‌లకు అప్పగించినట్టు డీసీపీ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
శనివారం | మే 11, 2024 | www.navatelangana.com

కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కమిషనర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ కుంట్లూర్ గ్రామనికి చెందిన బద్దం భూపాల్ రెడ్డి, గ్యారాల హరిబాబులు శుక్రవారం కమిషనర్ రవీందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద అంబర్ పేట మున్సిపల్, కుంట్లూర్ గ్రామ రెవెన్యూ సర్వే నెం. 201పి లో ప్లాట్ నెం. 540, 541 లో 600 గజాల స్థలాన్ని గతంలో కొనుగోలు చేసినట్లు ఫిర్యాదు పేర్కొన్నారు. తమ ప్లాట్ల వద్దకు వెళ్లకుండా భాస్కర్ రావు అనే వ్యక్తి ఇక్కడ ఇంటి నిర్మాణాలు చేపడుతూ ఇండ్ల చుట్టూ నిబంధనలకు విరుద్ధంగా కాంపౌండ్ వాల్ నిర్మిస్తూ మమ్ములను అడ్డుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు. ఈ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ ట్రాలీ ఆటో డ్రైవర్స్ యూనియన్ సీఐటీయూ మే డే సందర్భంగా శుక్రవారం చంపాపేట్ ఇండియా పెట్రోల్ బంకు పక్కన జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రావణ్ కుమార్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు, యూనియన్ అధ్యక్షులు కృష్ణ, కార్యదర్శి టి సత్తయ్య, బి.బాలక్రిష్ణ, వి.గణేష్, టి.తిరుపతి, వి.వాణి, డి.వెంకటరయ్య, యం.రమేష్, టి.అంజి, వెంకటేష్ సేట్, లింగం, జి.సాయికుమార్ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) భువనగిరి అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింహారావు

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింహారావు ప్రజలను కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం, అనాజిపూర్ గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంతో పాటు, ఉపాధి హామీ కూలీలను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామని, రిజర్వేషన్లను ఎత్తివేస్తామని చెప్పే బీజేపీ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే కార్మిక, రైతు చట్టాల్ని నిర్వీర్యం చేస్తూ, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు.

పది సంవత్సరాల కాలంలో నిత్యవసర సరుకుల ధరలు పెరిగి సాధారణ, సామాన్య ప్రజల బతుకు భారంగా మారిందని, బతకలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే పేదల జీవితాలు బాగుపడాలంటే.. కమ్యూనిస్టు పార్టీలు అధికారంలోకి రావాలని అన్నారు. ప్రజా సమస్యలపై పార్లమెంట్ లో ప్రశ్నించే ప్రజా గొంతుక ఎండి జహంగీర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నరసింహ, మండల కమిటీ సభ్యులు వరకాల ముత్యాలు, గుండె శివకుమార్, కావలి జంగయ్య, ఎరుకల కృష్ణ గౌడ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులందరికీ అండగా కాంగ్రెస్

- రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్ రెడ్డి రాంరెడ్డి



నవతెలంగాణ- నాగోల్

రాష్ట్రంలోని ఆర్యవైశ్యులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. నాగోలు డివిజన్లోని కో-ఆపరేటివ్ కాలనీలో గల రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, రాష్ట్ర టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకే తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో ఆర్యవైశ్యులు కాంగ్రెస్‌కు అండగా నిలవాలని కోరారు. హస్తం గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస గుప్త, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, పబ్బ చంద్రశేఖర్, నాగోల్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మంజుల రెడ్డి, డా. ఏఆర్ గుప్త, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'బ్రాహ్మణులందరూ కాంగ్రెస్ పార్టీ వైపే..'



నవతెలంగాణ - చైతన్యపురి

బ్రాహ్మణులందరూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు అన్నారు. కొత్తపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రజింత్ రెడ్డికి ఓటేసి గెలిపించాలని బ్రాహ్మణులను కోరారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ పురోగతి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో బ్రాహ్మణ సామజికవర్గ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టబోతున్నారని తెలిపారు. పీవీ నరసింహారావుని దేశంలోనే అత్యున్నత పదవి ప్రధాన మంత్రిగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఈ సందర్భంగా గుర్తుచేశారు. చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కోసం సమిష్టిగా కృషిచేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

కాసానికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ - చైతన్యపురి

చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా ఆర్కేపురం డివిజన్ చిత్రా లేఔట్‌లో శుక్రవారం డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బండారి మల్లేష్ ముదిరాజ్, సిద్దగోని ముత్యాలు గౌడ్, అన్వర్, సజ్జద్, నిరంజన్, జిల్లా ముత్యాలు పాల్గొన్నారు.

కాసానిని ఎంపీగా గెలిపించండి : ఆకుల అరవింద్ కుమార్

నవతెలంగాణ - ఎల్బీనగర్

చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను ఎంపీగా గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఆకుల అరవింద్ కుమార్ ప్రజలను కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసిందని ఆరోపించారు. సంక్షేమం, అభివృద్ధిని విస్మరిస్తే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగ్గిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. అనంతరం సరూర్‌నగర్ డివిజన్‌లో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముది రాజ్ కు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఇంటూరి అంకిరెడ్డి, మాజీ కౌన్సిలర్ దర్పల్లీ అశోక్, సీనియర్ నాయకులు లోకసాని కొండల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పందుల రాజు, పోలే అరవింద్, మహిళా రాష్ట్ర నాయకులు సుశీల రెడ్డి రిషి, కట్ట ప్రవీణ్, జహీర్, ఇస్మాయిల్, నరేష్, పెరుమాళ్ళ, అభిలాష్, గోపాల్, ప్రత్యూష్, శ్రీనివాస్, ఐ.రమేష్ గౌడ్, మారగోని యాదగిరి గౌడ్, కొండ గిరిగౌడ్ పాల్గొన్నారు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - బడంగ్‌పేట్

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజలను కోరారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న పహాడి షరీఫ్ ప్రీమియర్ పంక్షన్ హాల్లో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ విజయం కోసం ప్రతీ ఒక్కరు సైనికులుగా పనిచేయాలని కోరారు. ముఖ్యంగా పార్టీ మారిన నాయకులకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జల్‌పల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కమీషన్ల కోసం మరో పైప్‌లైన్ నిర్మాణం

కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



నవతెలంగాణ - హయత్‌నగర్

హయత్ నగర్‌లో ఉన్న కుమ్మరికుంట నిండడానికి పై కాలనీల నుండి వరద నీటి కాల్వ ఉన్నప్పటికీ.. అధికారులు మాత్రం కమీషన్ల కోసం మరో పైప్ లైన్ నిర్మిస్తున్నారని స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ హయత్ నగర్‌లో ప్రస్తుతం ప్రధానంగా కుమ్మరి కుంట, బాతుల చెరువులు ఉన్నప్పటికి వర్షపు నీరు కుమ్మరి కుంట నిండి బాతుల చెరువులోకి వెళ్తుందన్నారు. కానీ ఎన్నడూ లేని విధంగా అధికారులు మాత్రం కమీషన్ల కోసం బాతుల చెరువుకు సపరేట్ పైప్ లైన్ నిర్మించడం ఏంటని ప్రశ్నించారు. అంతేకాకుండా ఓ వైపు ప్రజలు తాగునీరు కోసం ఇబ్బంది పడుతుంటే.. అధికారులు నిర్లక్ష్యంతో మంచినీటి పైప్ లైన్లు ధ్వంసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుమ్మరి కుంట కట్టపై రోడ్డు నిర్మించడానికి ఇరిగేషన్ అధికారులకి పలుమార్లు వినతి పత్రం ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదన్నారు. కానీ కమీషన్ల కోసం అనవసరమైన పైప్ లైన్ లు నిర్మిస్తున్నారని కార్పొరేటర్ మండిపడ్డారు. అధికారులు వెంటనే ధ్వంసమైన మంచినీటి పైప్ లైన్‌కు మరమ్మతులు చేయాలని, లేనిచో గ్రామస్తులతో కలిసి ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఆయన వెంట మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

భారత్ నిర్మాణ్ లిమిటెడ్ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ - చైతన్యపురి

భారత్ నిర్మాణ్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో దక్షిణ భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా ఫామ్ ల్యాండ్స్‌ను ఆగ్రోఫారెస్ట్రీ విధానంలో అభివృద్ధి చేస్తూ అసలుసిసలైన ఫార్మ్ లాండ్స్‌ను అన్ని హంగులతో ప్రజలకు అందుబాటులో ఉంచామని సంస్థ అధినేత బాలకృష్ణంరాజు తెలిపారు. ఆర్కేపురం మార్గదర్శి కాలనీలో భారత్ నిర్మాణ్ లిమిటెడ్ సంస్థ నూతన కార్యాలయాన్ని చైర్మన్-మేనేజింగ్ డైరెక్టర్ బాలకృష్ణంరాజు శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత్ నిర్మాణ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పదేండ్లుగా హైదరాబాద్ సిటీ, నారాయణఖేడ్ టౌన్‌లలో, నాందేడ్ హైవేకి దగ్గరగా, సంగారెడ్డి జిల్లాలో, హైదరాబాద్-ముంబై జాతీయ రహదారి మీదుగా, జే.ఎన్.టీ.యూ, నింజ్ ప్రాజెక్టులకు అతి సమీపంలో 200 ఎకరాలలో తమ ప్రాజెక్టులను ఏర్పాటు చేశామని వివరించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో మహాఘని, రెడ్ శాండిల్, మలబార్ నీమ్, అలోవేరా, సీజన్ల వారీగా పండ్లు, కూరగాయల ఉత్పత్తులను చేపడుతున్నామని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని తమ ప్రాజెక్టులలో అన్ని హంగులతో సకల సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. తమ ప్రాజెక్టులలో ప్లాట్లను కొనుగోలు చేసిన కస్టమర్లకు ప్రతి సంవత్సరం రూ.1 లక్ష విలువ గల ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలను కల్పిస్తున్న ఏకైక సంస్థ భారత్ నిర్మాణ్ లిమిటెడ్ అని, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ప్లాటింగ్ డెవలప్మెంట్ రంగంలో ఏకైక పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ కావటం భారత్ నిర్మాణ్ లిమిటెడ్ యొక్క ప్రత్యేకత అని తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఈస్ట్ హైదరాబాద్ ప్రాంతంలో గల తమ కస్టమర్లు, రియల్టర్లకు, ఏజెంట్లకు అందుబాటులో ఉండేందుకే ఈ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పోలోజు లక్ష్మణ్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

రాగిడికి మద్దతుగా భారీ ర్యాలీ



నవతెలంగాణ- హయత్‌నగర్

మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ నుండి ఓల్డ్ ఏరియా వరకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన తరువాత ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ప్రజలు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ ర్యాలీలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, జగదీష్ యాదవ్, యస్ధని, రాంకోటి రుద్ర యాదగిరి, విజయ్ భాస్కర్ రెడ్డి, కడమంచి ఆనంద్, జగదీష్ గౌడ్, అనిల్, రాకేష్, పలువురు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్లు జూన్ వరకు అందుబాటులోకి తేవాలి

- ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్ -2 పనులను పరిశీలించిన ఎండీ



నవతెలంగాణ - సిటీబ్యూరో

ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో విస్తరించిన గ్రామాలు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలకు తాగునీటి సరఫరా చేసేందుకు జలమండలి చేపట్టిన ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్ - 2లోని ప్యాకేజీ 2లో ఉన్న మల్లంపేట (3 ఎంఎల్ సామర్థ్యం) రిజర్వాయర్‌ను సుదర్శన్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. అనంతరం అదే మండలంలోని బాచుపల్లి ఫిల్లింగ్ స్టేషన్‌ను సందర్శించిన ఆయన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్యాకేజీలో నిర్మిస్తున్న 38 రిజర్వాయర్లకు గానూ ఇప్పటికే 13 పూర్తయి అందుబాటులోకి వచ్చాయన్నారు. మిగిలిన 25 రిజర్వాయర్ల నిర్మాణ పనులు సైతం 90 శాతం పూర్తయినట్లు తెలిపారు. వాటి పనుల్ని త్వరితగతిన పూర్తి చేసి ఈ జూన్ వరకు అందుబాటులోకి తీసుకు రావాలని సూచించారు. ఇందులో కొత్తగా 1250 కిలో మీటర్ల మేర కొత్త పైపు లైన్ వేస్తున్నామని.. ఇది దాదాపు పూర్తి కావచ్చినట్లు తెలిపారు. అలాగే ఇన్ లెట్, అవుట్ లెట్ పనులు పరిశీలించి త్వరగా పూర్తి చేయాలన్నారు. రిజర్వాయర్ల ప్రాంగణాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కోసం సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం రిజర్వాయర్ల ప్రాంగణంలో నిర్మించి పంప్ రూమ్‌ను ఎండీ పరిశీలించారు. కుత్బుల్లాపూర్ మండలంలో మొత్తం 8 రిజర్వార్లు నిర్మిస్తున్నారు. వీటి సామర్థ్యం 17 ఎంఎల్. 265 కిలోమీటర్ల మేర పైపు లైన్ వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఓఆర్ఆర్ సీజీఎం టీడీ శ్రీధర్, జీఎం సంతోష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పట్నం సునీతా మహేందర్ రెడ్డికి మద్దతుగా సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ- ఎల్బీనగర్

మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. చంద్రమోహన్ అన్నారు. చంపాపేట డివిజన్ బైరాములగూడ సాయి నగర్ కాలనీలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డికి మద్దతుగా శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్యతో కలిసి చంద్రమోహన్ మాట్లాడారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ దాని మిత్రపక్షాలను ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 10 సంవత్సరాల మోడీ పాలన ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం, లౌకిక విలువల మీద దాడి చేస్తున్నది, మతం, కులాల పేరుతో ప్రజల దృష్టిని మర్లిస్తున్నది, మత ప్రాతిపదికన ప్రజల మధ్య విభజన సృష్టిస్తున్నది, ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నది మోడీ ప్రభుత్వమే అని అన్నారు. ఈ సారి మళ్లీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. రాజ్యాంగాన్ని రద్దు చేసి, మత రాజ్యం స్థాపించాలని ప్రయత్నిస్తున్నది ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశాన్ని పట్టి పీడిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి వామపక్షాల బలం మాత్రమే చాలదు.. దేశంలోని లౌకిక శక్తులన్నీ ఇందుకోసం పూనుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే లక్ష్యంతో ఉన్న ప్రతిపక్షాలన్నీ ఇండియా పేరుతో ఒక సమూహంగా ఏర్పడ్డాయి.. అందులో ప్రధాన పాత్ర వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధికారంలో ఉందన్నారు. అందుకే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, కేవీపీఎస్ సర్కిల్ కార్యదర్శి బిట్ర దుర్గారావు, వై గణేష్ ఉప్పు ఏసు, బి గోపి, దానియేలు, బి గోపి, యు. గోపమ్మ, బి. కోటేశ్వరి, యు. దేవి, మాదవి పాల్గొన్నారు.



నవతెలంగాణ - చైతన్యపురి

మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సరూర్నగర్ సర్కిల్ సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శి సిహెచ్ వెంకన్న, సర్కిల్ కమిటీ సభ్యుడు పల్లెపాక వీరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తపేట డివిజన్ న్యూ మారుతీ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి, కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. కుల, మతాల మధ్య చిచ్చుపెట్టే బీజేపీని ప్రజలందరూ ఏకతాటిపై వచ్చి ఓడించాలని కోరారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



నవతెలంగాణ - చైతన్యపురి

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన సరూర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దాదాపు 45 సంవత్సరాల వయసుగల వ్యక్తి మృతదేహం లభ్యమైనట్టు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి.. విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

గడ్డం రంజిత్ రెడ్డికే మా మద్దతు

- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త

నవతెలంగాణ - సిటీ బ్యూరో

ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న మా కలను నిజం చేసిన కాంగ్రెస్ పార్టీకి మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని, చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రచార కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని శేర్లింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ నరేన్ గార్డెన్లో చేవెళ్ల పార్లమెంటు ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సతీమణి, టీటీడి బోర్డు సభ్యురాలు సీతా రెడ్డి, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, అఫిజ్ పేట కార్పొరేటర్ శేర్లింగంపల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే జగదీశ్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మురళి , ఆర్య మహా సభ చైర్మన్ అమరవాది లక్ష్మి నారాయణ, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వా సుజాత, ఐవీఎఫ్ రాష్ట్ర ట్రెజరర్ నరేష్ గుప్త, లక్ష్మయ్య గుప్త, ఆర్య వైశ్య ఐక్య వేదిక అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రభాకర్ గుప్త, శ్రీధర్, రంగారెడ్డి జిల్లా ఐవీఎఫ్ అధ్యక్షుడు రజినీకాంత్, ఐవీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్ వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ , కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల విస్తృత ప్రచారం నిర్వహించారు. ధన్‌పల్ రెడ్డి,సీత రామ్ రెడ్డి,డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రభు గౌడ్,కాసుల పోచయ్య గౌడ్,బాల్ రెడ్డి, యాదగిరి,శ్రీకాంత్ యాదవ్,భాను చందర్, గోపాల్, కెవిఎల్ రావు, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.
నవతెలంగాణ-కాప్రా



కాంగ్రెస్‌తోనే మల్కాజిగిరి అభివృద్ధి సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-కీసర
మల్కాజిగిరి పార్లమెంట్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. గోధుమకుంట గ్రామం అనుబంధ హెవీన్ డౌన్ కాలనీ నుంచి అధ్యక్షులు చీర కుమార్, ఎంపీటీసీ కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో 40మంది మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సునితా మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వంగేటి పర్వత్ రెడ్డి , మంచాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోడీలో ఓటమి భయం మొదలైంది



- సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-కాప్రా
బీజేపీకి లొంగని సీఎంలపై మోడీ కుట్ర పూరిత కేసులు బనాయిస్తున్నారని,మోడీలో ఓటమి భయం మొదలైందని సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ మల్కాజిగిరి అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో హెచ్‌బీ కాలనీ, మంగపురం, వెంకటేశ్వర కాలనీ, శ్రీనివాస నగర్ తదితర ప్రాంతాల్లో కరపత్రాలను ఓటర్లకు పంచుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ కొన్ని సందర్భాల్లో దిగజారీ మాట్లాడుతున్నారన్నారు. బీజేపీ వ్యతిరేక పార్టీల ముఖ్యమంత్రులపై ఈడీ, ఐటీ, సీబీఐ చట్టాన్ని ప్రయోగిస్తున్నారని చెప్పారు. ఇప్పటికే ఇద్దరు ముఖ్యమంత్రులను జైల్లో పెట్టారని, మూడో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నోటీసులు ఇచ్చారని అన్నారు. రేవంత్‌ను అరెస్టు చేస్తే బీజేపీకి పుట్టగతులుండవన్నారు. మతోన్మాద బీజేపీ నిరంకుశ పాలనకు పరాకాష్టగా మారిన బీఆర్ఎస్‌ను ఓడించాలని వారు పిలుపునిచ్చారు. తనకు కుటుంబం లేదంటున్న మోదీ... దత్త పుత్రులైన అంబానీ, అదానీలతో పాటు 29 మంది కార్పొరేట్ శక్తుల కోసమే పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. రూ.14 లక్షల కోట్లు ఎగవేసిన వీరిని మోడీ ప్రభుత్వం కాపాడుతున్నదని, అవినీతి చేయను అంటున్న మోడీ దత్తపుత్రులంతా అవినీతిపరులేనని, ఇందులో ఆరుగురు మోడీ పేరు ఉన్నవారే అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, సీపీఐ కాప్రా పట్టణ కార్యదర్శి లక్ష్మీనారాయణ, సీపీఐ నియోజకవర్గ నేతలు, నారా నర్సింహా, కపాకర్, శోభ, రాజేశ్వరి, కిష్టమ్మ శివాని, లలిత, నీలంబరి,యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ ..?

- వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేంద్ర గౌడ్, కౌన్సిలర్ చాపరాజు, రొయ్యపల్లి మల్లేష్ గౌడ్
- ఎమ్మెల్యే మల్లారెడ్డి నైనా తీసుకుందాం కానీ.. వీరిని తీసుకోవద్దంటున్న నేతలు

నవతెలంగాణ- మేడ్చల్
మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా రెడ్డి,నర్సింహ రెడ్డి దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారనే వార్తలు రావడంతో మేడ్చల్ లో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. చైర్ పర్సన్ దంపతులు పదవి,ఆస్తులు కాపాడుకునేందుకే కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. చైర్ పర్సన్ పదవిని కాపాడుకునేందుకు వారు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. మున్సిపల్ చైర్ పర్సన్ పదవి కాలం మరో ఆరు నెలల్లో ముగిస్తున్నప్పటికీ ఈ పదవిని దక్కించుకునేందుకు ఎవరికి వారు పావులను కదుపుతున్నారు.



కాంగ్రెస్ కు 18 మంది కౌన్సిలర్లు

మేడ్చల్ మున్సిపల్ మున్సిపాలిటీలో మొత్తం 23 మంది కౌన్సిలర్లు ఉన్నారు. ఇందులో 18 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు కాగా నలుగురు బీఆర్ఎస్,ఒకరు బీజేపీ కౌన్సిలర్ ఉన్నారు.బీఆర్ఎస్ నుండి ఇద్దరు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరడంతో కాంగ్రెస్ కు బలం మరింత పెరిగింది. చైర్ పర్సన్ పై అవిశ్వాసం పెట్టాలంటే 16 మంది కౌన్సిలర్లు ఉంటే సంఖ్య సరిపోతుంది. ప్రస్తుతం కాంగ్రెస్ కు 18 మంది కౌన్సిలర్లు ఉండడంతో చైర్ పర్సన్ దీపిక రెడ్డి పై అవిశ్వాసం పెడితే కాంగ్రెస్ అవిశ్వాసం నెగ్గె అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ పరిణామాలను దష్టిలో పెట్టుకొని చైర్ పర్సన్ దంపతులు కాంగ్రెస్ వైపు చూస్తున్నట్టు సమాచారం. ఇందుకోసం వారు కాంగ్రెస్ లో చేరేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నట్టు సమాచారం. ఇందులో భాగంగానే కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసి సుదీర్ఘ చర్చలు జరిపినట్టు తెలిసింది.

వ్యతిరేకిస్తున్న పలువురు నేతలు

మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి దంపతులను కాంగ్రెస్ పార్టీలోకి రానివ్వకుండా పలువురు నేతలు అడ్డుకుంటున్నారు. బీఆర్ఎస్ లో ఉండి చైర్ పర్సన్ పదవిని చేపట్టి ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ లోకి వచ్చి చైర్ పర్సన్ పదవిని కాపాడుకునే ప్రయత్నం చేయడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. అవసరం ఉంటే ఎమ్మెల్యే మల్లారెడ్డి నైనా పార్టీలోకి తీసుకుం దాం కానీ మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహ రెడ్డిలనులను మాత్రం తీసుకొద్దంటూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పై పలువురు నేతలు ఒత్తిడి తెస్తున్నట్టు సమాచారం. ఒకవేళ వారిని పార్టీలోకి ఆహ్వానిస్తే తాము పార్టీని వీడడానికి సిద్ధంగా ఉన్నామని వారు పార్టీ అధిష్టానానికి చెప్పినట్టు తెలిసింది. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా వేచి చూస్తున్నట్టు తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఈ విషయంపై ఓ నిర్ణయం తీసుకుందామని ఆ పార్టీ ఆలోచనలో ఉన్నట్టు సమాచారం.

సునితా మహేందర్ రెడ్డిని గెలిపించండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎన్.సబిత



నవతెలంగాణ-ఘట్కేసర్
కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎన్.సబిత అన్నారు. పోచారం మున్సిపల్ రాజీవ్ గహకల్ప ఎనిమిదో వార్డులో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.సబిత మాట్లాడుతూ పార్లమెంట్ న్నికల్లో బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం హస్తం గుర్తుకే ఓటేయాలని కోరారు. మోడీ ప్రభుత్వం ఎమర్జెన్సీని మించిన నియంతత్వ పోకడలకు పోతున్నదని విమర్శించారు. ఈసారి బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసి మత రాజ్యం స్థాపించాలని ప్రయత్నిస్తున్నదని తెలిపారు. కుల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా కుల వివక్షను కొనసాగించేందుకు కోరుకుంటున్నదని పేర్కొన్నారు. ఈ చర్యలు ప్రజలు శాంతియుత సహజీవనానికి దేశ సమైక్యతకు శ్రామికుల ఐక్యతకు ప్రమాదకరం అన్నారు. ఈ ఎన్నికల్లో మోడీని గద్దె దించడం ద్వారా దేశాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న అన్ని పోరాటాలకు సీపీఐ(ఎం) అండగా నిలుస్తున్నదన్నారు. అయితే ప్రభుత్వాన్ని గద్దె దించడానికి వామపక్షాల బలం మాత్రమే చాలదని, దేశంలోని లౌకిక శక్తులన్నీ ఇందు కోసం పూనుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. ఇదే లక్ష్యంతో ఉన్న ప్రతిపక్షాలన్నీ ఇండియా పేరుతో ఒక సమూహంగా ఏర్పడ్డాయని, అందులో ప్రధాన పాత్ర వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధికారంలో ఉందన్నారు. భువనగిరి స్థానం తప్ప మిగతా 16 స్థానాలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జి.నాగమణి చల్లగొండ అరుణ, కే.అనసూయ, కప్పల శోభ, కే.భారతమ్మ, రామక్క, అండాలు, బి.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ చైతన్య ర్యాలీ



నవతెలంగాణ-సిటీబ్యూరో
పార్లమెంటు ఎన్నికల్లో నూటికి నూరు శాతం ఓటింగ్ జరిగే విధంగా చేపడుతున్న ప్రక్రియలో స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 118 గ్రామ సమాఖ్యల ద్వారా అవగాహనా కార్యక్రమాలు చేపట్టారు. జిల్లాలోని 3,384 స్వయం సహాయక సంఘాల ద్వారా సుమారు 10 వేల పైచిలుకు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామాల్లో ఓటరు చైతన్య ర్యాలీలీల ద్వారా ఓటర్లను చైతన్య పరుస్తూ సమావేశాలు ఏర్పాటు చేశారు. గ్రామంలోని ఓటర్లందరూ నూటికి నూరు శాతం ఓటింగ్ జరగాలని అవగాహన కల్పించారు. ఓటర్లతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలో స్వీప్‌కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తూ అత్యధిక ఓటింగ్ జరిగే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నారు. అన్ని గ్రామాల్లో మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు చైతన్య ర్యాలీలు నిర్వహించారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.బాలమల్లేష్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ-మల్కాజిగిరి
మతోన్మాద బీజేపీని ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి సునితా మహేందర్‌రెడ్డిని గెలిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.బాలమల్లేష్, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు పిలుపునిచ్చారు. మల్కాజిగిరి సర్కిల్ గౌతిమినగర్ డివిజన్ జే.ఎల్.ఎస్.ఎల్ నగర్‌లో వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలిక ఇండ్ల పట్టాల సమస్య ఉందని స్థానికులు తెలిపారు. గత 40, 50 సంవత్సరాల నుంచి 400 పక్కా ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్నామని, మౌలిక వసతులు మున్సిపాలిటీ కల్పిస్తున్నా కూడ ఈ స్థలాలు తమవంటూ ప్రభుత్వ ఎండోమెంట్స్ అధికారులు అప్పుడప్పుడు వచ్చి నోటీసులు జారీ చేసి భయభ్రాంతులకు గురుచేస్తు ఇండ్లు ఖాళీ చేసి వెళ్లి పోవాలని బెదిరిస్తున్నారాని మైనంపల్లికి బాధితులు మొర పెట్టుకున్నారు, ఎండోమెంట్ కింద ఉన్న అన్ని ఇంటి స్థలాలకు ఇండ్లకు, పట్టాలు ఇప్పించే బాధ్యత తనదేనని, మీరు ఎవ్వరు దిగులు, టెన్షన్ పడాల్సిన అవసరం లేదని మన కాంగ్రెస్ ప్రభుత్వం మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి (కొండ సురేఖ సహకారంతో వారితో మాట్లాడి చర్చించి అందరికి ఇంటి హక్కులు, పట్టాలు ఇప్పించే బాధ్యత తనదేనని మైనంపల్లి స్పష్టం చేశారు. పట్నం సునీతా మహేందరెడ్డిని అత్యధిక మెజారితో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్.బాలమల్లేష్ ప్రసంగిస్తూ 2014 ఎన్నికల ముందు బీజేపీ ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయలేదని తెలిపారు. సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డిజి. సాయిలు గౌడ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి, మల్కాజిగిరి మండల కార్యదర్శి టి.యాదయ్య గౌడ్, సీపీఐ మల్కాజిగిరి మండల కార్యదర్శి టి.యాదయ్య గౌడ్, సహాయ కార్యదర్శి కె.అశోక్, మండల నాయకులు బి.యాదగిరి, డిజి. నరేంద్ర ప్రసాద్ గౌడ్, ఆర్. వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఓటుతో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం



- ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర

నవతెలంగాణ-కాప్రా
ఓటు అనే ఆయుధం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందామని, ప్రతీ పౌరుడు మే 13న జరగనున్న ఎన్నికల్లో బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటుకు నోటు రాజకీయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర పిలుపునిచ్చారు. ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఓటు విలువ తెలుసుకో... దేశ భవిత మలుచుకో పేరిట ఓటింగ్ శాతాన్ని పెంచే అవగాహన కార్యక్రమాన్ని ఈసీఐఎల్‌లో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కల్లూరు ధర్మేంద్ర,ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు మాట్లాడుతూ ప్రపంచంలోనే 144 కోట్ల జనాభా కలిగిన అతిపెద్ద దేశంలో ప్రస్తుతం 18వ లోకసభకు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో 97 కోట్ల మంది ఓటు హక్కు కలిగి ఉన్నారని దేశ ఎన్నికల కమిషన్ ప్రకటించిందన్నారు. దేశ గతిని మార్చేది, వ్యవస్థలో మార్పునకు నాంది పలికేది ఓటేనన్నారు. ఓటు హక్కుకు పేరు నమోదు చేసుకోవడం, వినియోగించుకోవడంలో భారత పౌరులు ముఖ్యంగా యువత అంతులేని అలసత్వాన్ని ప్రదర్శించుచుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదు. హైదరా బాద్ నగరవాసులంటే కాస్త చైతన్యవంతులని... ఓటు హక్కు వినియోగంలో మాత్రం వారు చాలా వెనుకబడి ఉన్నారన్నారు. ఏ ఎన్నిక చూసినా మిగతా రాష్ట్ర మంతా ఒక తీరు, రాజధాని ఒక తీరు అన్నట్టుగా ఉంటోందని, పోలింగ్ శాతం పెంపునకు లెట్స్...ఓట్ లాంటి స్వచ్ఛంద సంస్థలు, వాకథాన్లు, రన్లతో అవగాహన కార్యక్రమాలు చేపట్టినా, ప్రజలు, ఉద్యోగులు మాత్రం పట్టనట్లే వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాజధాని చుట్టు పక్కల 24 అసెంబ్లీ స్థానాలు ఉంటే కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే 50 శాతం ఓటింగ్ దాటుతోందని, సరాసరి మాత్రం 40 శాతం మించడంలేదన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో దాదాపు 10 లక్షల మంది ఐటీ నిపుణులు ఉన్నారని, వీరిలో సగం మంది కూడా ఓటు హక్కును వినియోగించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నేతలు మహేష్, కిరణ్, రవి, గిరి, ఓటర్లు అనుపమ, పరమేశ్వర, నదీమ్, రమ్య, సంజన, మధురిమ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ వైస్ చైర్మెన్ దామన్నగారి ప్రభాకర్



నవతెలంగాణ- మేడ్చల్
గుండ్లపోచంపల్లి మున్సిపల్ బీఆర్ఎస్ వైస్ చైర్మెన్ దామన్నగారి ప్రభాకర్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా దామన్న ప్రభాకర్‌కు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి కాంగ్రెస్‌కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బేరి ఈశ్వర్, నరేందర్ రెడ్డి, మారేపల్లి సుధాకర్, సాకరబోయిన మల్లేష్ ముదిరాజ్, రాజేందర్ ముదిరాజ్, ఫిలిప్స్, లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాచారంలో ఎమ్మెల్యే మహా పాదయాత్ర



నవతెలంగాణ-కాప్రా
బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్‌తో పాటు నాచారం డివిజన్‌లో శుక్రవారం మహా పాదయాత్ర చేపట్టారు. నాచారం చౌరస్తా నుండి బాబా నగర్ గుండా రామ్ రెడ్డి నగర్, నాచారం ఓల్డ్ విలేజ్ అంబేద్కర్ నగర్, భవాని నగర్, సాయి నగర్, రాఘవేంద్ర నగర్, ఇందిరానగర్, శాంతి గార్డెన్స్ వరకు పాదయాత్ర నిర్వహించి ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాచారం డివిజన్‌లోని ఏ వీధిలో వెళ్లిన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తున్నదని ప్రజలు తప్పక కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తించి ఎలాగైతే హైదరాబాద్‌లో ఎమ్మెల్యేలను గెలిపించారో అలాగే రాగిడి లక్ష్మారెడ్డిని కూడా గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పాదయాత్రలో సుమారు రెండువేల మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి



నవతెలంగాణ-కాప్రా
కాప్రా సర్కిల్ హౌసింగ్ బోర్డ్‌లోని మహాత్మా బసవేశ్వర విగ్రహం వద్ద శుక్రవారం కాప్రా వీరశైవ సమాజం ఆధ్వర్యంలో మహాత్మా బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ప్రభు దాస్, బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య, గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు హాజరై బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరశైవ సమాజం అధ్యక్షులు దేశాయి బండేగౌడ, ప్రధాన కార్యదర్శి ఉల్లం బాలరాజు, కోశాధికారి యావపురం రవి, సమాజ పెద్దలు యావపురం విశ్వనాథం, ప్రకాష్, ఈశ్వరయ్య, జ్ఞానేశ్వర్, శివానంద్, మస్కరి శివ, తదితరులు పాల్గొన్నారు.

బసవేశ్వర మహరాజ్‌కు నివాళ్లు..

మల్లాపూర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలు ఇందిరా నగర్ చౌరస్తాలో బసవేశ్వర మహరాజ్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే హెచ్‌బీ కాలనీ, రాజీవ్ నగర్‌లోని అంబేద్కర్ , జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి, వాడ వాడలా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మల్లాపూర్ డివిజన్‌ల్లో హెచ్‌బీ కాలనీ, మల్లాపూర్, నాచారం వరకు పాదయాత్రగా సాగిన ర్యాలీ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ తదితరులు పాల్గొన్నారు.



బసవేశ్వర జయంతి సందర్భంగా మజ్జిగ చలివేంద్రం..

మహాత్మా బసవేశ్వర 891వ జయంతి సందర్భంగా కాప్రా వీరశైవ సమాజం, యువ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఈసీఐఎల్ చౌరస్తాలో మజ్జిగ, పులిహోర ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, కొత్త రామారావు, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, నాయకులు కొత్త అంజిరెడ్డి రాఘవరెడ్డి పెద్ది నాగరాజు గుప్తా లు హాజరై బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకుముందు హౌసింగ్ బోర్డ్ కాలనీలోని బసవేశ్వర విగ్రహం వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శైవ సమాజం సభ్యులు యావపురం విశ్వనాథం, గంగా ఈశ్వరయ్య, ఎంఈఓ శశికుమార్, బండే గౌడ, కొప్పు నూరు రాజేశ్వర్, యావపురం రవి, భీమ్ శంకర్, తదితరులు హాజరయ్యారు.



ఘనంగా పుష్కర వార్షిక బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-కాప్రా
కాప్రాలోని అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ఉపాలయమైన శ్రీ జయ మంగళ పంచముఖ ఆంజనేయ స్వామి పుష్కర వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ద్వారా తోరణ ధ్వజ కుంభారాధన, లక్ష్మీ నారాయణ సహిత గరుడ ఇష్టి, పూర్ణాహుతి, ధ్వజారోహణం, తీర్థ ప్రసాద గోష్టి, విష్ణు సహస్రనామ పారాయణం, దేవత ఆహ్వానం, శ్రీ సూక్తా ఇస్తి, నివేదన తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. యజ్ఞ ఆచార్యులు ఆనంద్, కిరణ్ ఆధ్వర్యంలో యజ్ఞక్రతువు కొనసాగుతోంది. ఈవో కష్ణమాచార్యులు, క్లర్క్ శ్రీనివాస్ కార్యనిర్వహణ క్రతువు బాధ్యతలు చూస్తుండగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమ నిర్వాహకులు నందనంపాటి రామంజనేయులు, శ్రీమాన్, తులసి రామ్, కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది ఇతర సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.కార్యక్రమంలో వీహెచ్‌పీ కేంద్ర కమిటీ సభ్యులు రాఘవులు, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు గ్రామ పెద్దలు మాజీ చైర్మెన్ మహేష్ గౌడ్, అశోక్ గౌడ్, మురళి పంతులు కుమారస్వామి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పరిశీలన



నవతెలంగాణ-జవహర్ నగర్
ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, పోలింగ్ కేంద్రాలలో తగిన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని రచన స్కూల్, గవర్నమెంట్ ఫైరింగ్ కట్ట స్కూల్, జవహర్ నగర్ పబ్లిక్ హై స్కూల్, ప్రైమరీ స్కూల్ పోలింగ్ స్టేషన్‌లలో మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పోలింగ్ రోజు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ మాధవ చారి, ఏఈ రాజ శేఖర్, జూనియర్ అసిస్టెంట్ పాండు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణప్ప, కృష్ణా రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక చైతన్యాన్ని పెంపొందించిన బసవేశ్వరుడు



- ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, 129 - సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీ బసవేశ్వర చౌక్ వద్ద గల బసవేశ్వర విగ్రహానికి శుక్రవారం ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పూలమాలలు వేసి బసవేశ్వరుని సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన కవితలతో ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని సంఘసంస్కర్త బసవేశ్వరుడన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, వీరశైవ లింగాయత్ సంఘం అధ్యక్షులు నాగరాజ్ గౌడ, గౌరవాధ్యక్షులు ప్రకాష్, రుద్ర కుమార్, బస్వ రాజు, బద్రప్ప, అమర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

సునీతా మహేందర్ రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు

- బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్



నవతెలంగాణ-బాలానగర్

మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గం సీపీఐ (ఎం) ఇన్‌చార్జి ఐలాపురం రాజశేఖర్, శంకర్ తదితరులు ప్రచారం చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా శుక్రవారం బాలానగర్ డివిజన్ చెరబండరాజు నగర్, రాజుకాలనీ, వినాయక్ నగర్, కళ్యాణి నగర్, తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహ, కృష్ణవేణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించండి.. సునితను గెలిపించండి







- సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం
- చర్లపల్లి వివేకానందనగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-సిటీబ్యూరో

బీజేపీని ఓడించండి.. సీపీఐ(ఎం) బలపర్చిన మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డిని గెలిపించాలని సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం పిలుపునిచ్చారు. శుక్రవారం చర్లపల్లి వివేకానంద నగర్ కాలనీలో పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి పి.సత్యం, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజవర్గం ఇన్‌చార్జి కోమటి రవి మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) విజ్ఞప్తి చేస్తున్నదన్నారు. ఇందుకు హస్తం గుర్తుకు ఓటేయాలని తమ పార్టీ కోరుతున్నట్టు తెలిపారు. పదేండ్ల మోడీ పాలన ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ఎమర్జెన్సీని మించిన నియంతత్వ పోకడలు పోతున్నదనీ, రాజ్యాంగ మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం, లౌకిక విలువల మీద దాడి బీజేపీ చేస్తున్నదన్నారు. మతం, రాముడి పేరుతో ప్రజల దృష్టిని మరలిస్తున్నదన్నారు. మత ప్రాతిపదిక మీద ప్రజల మధ్య విభజన సృష్టిస్తున్నదన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నదన్నారు. ఈసారి మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్నే రద్దు చేసి మత రాజ్యం స్థాపించాలని బీజేపీ ప్రయత్నిస్తున్నదన్నారు. కులవ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా కులవివక్షను కొనసాగించేందుకు పూనుకుంటున్నదన్నారు. ఈ చర్యలు ప్రజల శాంతియుత జీవనానికి, దేశ సమైక్యతకు, శ్రామికుల ఐక్యతకు ప్రమాదకరం అన్నారు. ఈ ఎన్నికల్లో మోడీని గద్దె దించడం ద్వారా దేశాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న అన్ని పోరాటాలకు సీపీఐ(ఎం) అండగా నిలుస్తున్నదన్నారు. ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేయడం ద్వారా కేరళ వామపక్ష ప్రభుత్వం దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. ప్రజాస్వామ్యం, లౌకిక విలువల పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) నిరంతరం పోరాడుతున్నదనీ, ప్రస్తుత పరిస్థితుల్లో దేశాన్ని పట్టి పీడిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి వామపక్ష లౌకిక వాదులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. దేశంలోని లౌకిక శక్తులన్నీ ఇందుకోసం పూనుకోవాల్సిన అవసరం ఉన్నదనీ, ఇదే లక్ష్యంతో ఉన్న ప్రతిపక్షాలన్నీ 'ఇండియా కూటమి పేరుతో సమూహంగా ఏర్పడ్డాయనీ, అందులో ప్రధాన పాత్ర వహిస్తున్న కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలో ఉన్నదని తెలిపారు. రాష్ట్రంలో భువనగిరి స్థానం తప్ప మిగతా 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జే.చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసులు, రాథోడ్ సంతోష్, కాప్రా మండల కమిటీ సభ్యులు సీహెచ్ ప్రసాద్, దుర్గయ్య, సఫియా సుల్తానా, ఎం.శ్రీనివాస్, పార్టీ వివేకానంద కాలనీ నాయకులు లక్ష్మీనారాయణ, రామారావు, శ్రీను, మన్మధరావు, బ్రహ్మానందం, పార్టీ నాయకులు జీవీ రావు, సోమాచారి, ఆదం, వసంతరావు, కొండల్‌రెడ్డి, పాల్గొన్నారు.

సునీతా మహేందర్ రెడ్డి గెలుపు తథ్యం



- ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వంగాల శ్రీనివాస్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు తథ్యమని ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వంగాల శ్రీనివాస అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇండియా కూటమి, సీపీఐ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. శుక్రవారం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గిరినగర్ బస్తీలో మాజీ కౌన్సిలర్లు వంగాల చంద్రమ్మ, పి.నరసయ్య, పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకొచ్చి ధన్ జన్ యోజన అకౌంట్లో జమ చేస్తానని ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కూడా తొలగించి నిరంకుశ పాలన పట్ల ప్రజలు పూర్తిగా విసిగిపోయారని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం ఉన్నటువంటి భారతీయుల్లో మతం పేరుతో మత విద్వేషాలు ఆర్ఎస్ఎస్ అజెండాను అమలుపరచి మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావాలని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తీసుకువచ్చిన భారత రాజ్యాంగాన్ని మార్చాలని రిజర్వేషన్లు రద్దు చేయాలని మోడీ చేస్తున్నారన్నారు. ఆదాని, అంబానీ లాంటి బడా పెట్టుబడిదారుల కొమ్ముగాస్తున్న బీజేపీ సర్కార్‌ను గద్దె దించాలని పిలుపునిచ్చారు. ప్రజలు బీజేపీ చెప్తున్న మాయమాటలకు సరైన జవాబు తమ ఓటు హక్కుతో తెలియజేయాలని లౌకిక వాదాన్ని కాపాడాలని సీపీఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి యాకూబ్, నాయకులు విద్యాసాగర్,ఖాదర్ భాయ్, గులాం,ఇమాంబి,పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డికి అత్యంత సన్నిహితులు పంగా శ్రీనివాసరావుగా పుట్టినరోజు సందర్భంగా కే.ఎస్.ఆర్ సమక్షంలో కేక్ కటింగ్ జరిగింది. ఈ సందర్భంగా కే.ఎస్.ఆర్ శాలువాతో సతరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫణి, ప్రసాద్, ఏలూరి సత్య నాని , మౌళేశ్వర రావు, వర్మ రాజు, ప్రశాంత్ రెడ్డి, ఆది రెడ్డి, కృష్ణంరాజు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్

మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట



- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హైదర్ నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధి నిజాంపేట్ రోడ్డులోని అల్లాపూర్ సొసైటీ విజేత గ్రీన్ హోమ్స్‌లో చేపడుతున్నటువంటి యూజీడి పైప్ లైన్ నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి, కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ యూజీడీ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సంగమేశ్వర రావు, లోకేష్, అప్పి రెడ్డి, ఆనంద్, రమణ,అప్పారావు, జగదీశ్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో కాంగ్రెస్ జోరు ప్రచారం

- కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాన్ని జోరుగా హోరెత్తించింది. నియోజకవర్గ పరిధిలోని మూసాపేట, కేపీహెచ్‌బీ డివిజన్‌లో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్‌లు పాల్గొన్నారు. అనంతరం పాదయాత్రలతో రోడ్డు షోలతో శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను, ప్రజలను కలుస్తూ కరపత్రాలను పంచుతూ ఓట్లు అడుగుతూ ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. అనంతరం ఇందు ప్రాజెక్ట్‌లో, విష్ణు విస్తారా అసోసియేషన్లతో సునీత మహేందర్ రెడ్డి, బండి రమేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుంచి తనకు భారీ మద్దతు లభిస్తుందని, లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో తన గెలుపు ఖాయమన్నారు. ఈ సందర్భంగా వారు స్థానికంగా నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకురాగా ఎన్నికల అనంతరం వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సత్యం శ్రీరంగం, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

దళారుల చేతుల్లో విషపూరితంగా మారుతున్న పండ్లు

- సీఆర్‌వో రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రైతు పండించిన నాణ్యతమైన పండ్లు మార్కెట్‌లో దళారుల చేతిలో విషపూరితంగా మారి వినియోగదారులకు చేరుతున్నాయి అని వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు అన్నారు. ఇటీవల వినియోగదారుల హక్కుల సంస్థకు ఇందిరా పార్కు వద్ద ట్రాలీ ఆటోలో నాచురల్ ఫ్రూట్ పేరుతో పెద్ద మొత్తంలో మామిడికాయలు (నేచురల్ ఫ్రూట్ అంటే.. కెమికల్ వాడని పండు) అంటూ అమ్ముతున్నారని వినియోగదారుడి ఫిర్యాదు మేరకు శుక్రవారం సీఆర్‌వో సభ్యులు నిజానిజాలు తెలుసుకోవడానికి ఇందిరాపార్కులోని వ్యాపారస్తుని వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ఆటో ట్రాలీ చుట్టూ ఆర్టిఫిషియల్ కెమికల్ ప్యాకెట్లు కనిపించడంతో ఆటోలో ఉన్న 20 బాక్సులను చెక్ చేసినట్టు తెలిపారు. ఒక్కో డబ్బాలో 10 కిలోల మామిడి కాయల చొప్పున 20 డబ్బాలు, 200 కిలోల మామిడి కాయలు ఉన్న విషయం గుర్తించినట్టు పేర్కొన్నారు. డబ్బా విప్పి చూస్తే 10 కిలోల్లో ఒకటి నుంచి ఆరు చైనా కెమికల్ ప్యాకెట్లు డైరెక్ట్ పండ్ల మధ్యలో ఉంచడాన్ని గమనించామనీ, వెంటనే కొనడానికి వచ్చిన వినియోగదారులకు ఎఫ్ఎస్ఎస్ఏఐ సూచనలు పాటించకుండా పండించిన మామిడి పండ్లు హానికరమని అవగాహన కల్పించినట్టు తెలిపారు. దోమలగూడ పోలీస్ స్టేషన్‌లో ఆ వ్యాపారిపై ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. సీఐ శ్రీనివాస్ రెడ్డి ఆ మామిడి కాయలను చెక్ చేసి దాదాపు 60 నుంచి 70 ప్యాకెట్లు అందులో నుంచి తీసిన ఆధారాలను చూపించడంతో ఆ మామిడి కాయలను చెక్ చేసి హానికరమని తెలుసుకున్న పోలీస్ సిబ్బంది వెంటనే ఆ పండ్లను నాలాలో పడేసేలా సూచనలు ఇచ్చారని తెలిపారు. దాదాపు 200 కిలోల మామిడి కాయలను ఆ వ్యాపారస్తుని చేతుల మీదగా గాంధీనగర్‌లో ఉన్న నాలాలో పారబోయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌వో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడపర్తి శివకుమార్, వలాల రవి యాదవ్, సెక్రెటరీ రాజు యాదవ్, జాయింట్ సెక్రెటరీ దుర్గాస్వామి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సత్తన్న పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



- మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ కోరారు. ఆయన మూసాపేట్ మజీద్, జనతా నగర్ మజీద్‌ల సమీపంలో ముస్లిం సోదరులను కలిసి ఓటు అభ్యర్థించారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నాయకత్వం ఏమి లేని కారణంగా దేశంలో అసమర్థ పాలన నడుస్తోందని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలంటే అది కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఆయన అన్నారు. కేవలం 5 నెలల పాలనలో కాంగ్రెస్ రాష్ట్రాన్ని 5 ఏండ్లు వెనక్కి నెట్టిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, నర్సింహ, దస్తగిరి, శ్రీనివాస్, కృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేసి గెలిపించాలి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తప్పుడు మాటలతో అబద్ధాలతో ప్రభుత్వాన్ని ఏర్పరిచిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, స్థానిక కార్పొరేటర్ సభిహ గౌసుద్దిన్‌తో కలిసి 5000 మందితో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్‌లో ఎక్కడ కూడా మంచినీటి సమస్య లేకుండా కరెంట్ సమస్య లేకుండా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన బీఆర్ఎస్‌ని 72,000 పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలిపించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా భారీ బైక్ ర్యాలీని విజయవంతం చేయడానికి బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, స్థానిక సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలలతో కలసి స్థానిక నాయకులతో కలిసి బైక్ ర్యాలీగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీమంత్రి కేటీఆర్ సహకాంతో అనేక అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. అదే విధంగా మల్కాజిగిరి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి జరగాలంటే పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆవుల రవీందర్ రెడ్డి ఓటర్లను కోరారు.



ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి



- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అండగా.. కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని నాలుగు నెలల పాలనలో రాష్ట్ర ప్రజలు పూర్తి స్థాయిలో విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్ ప్రాంతంలో గల "మజీద్ ఈ మొహమ్మదీయ" మసీదు వద్ద ముస్లిం సోదరులను కలిసి మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను విస్మరించారన్నారు. ప్రచారంలో ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని రాష్ట్రంలో 12 మంది కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మైనారిటీ నాయకులు మొహమ్మద్ ఖాజా, మజీద్ మత పెద్దలు, స్థానిక కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

వాకర్స్‌తో ఎమ్మెల్యే పాదయాత్ర



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం, కూకట్‌పల్లి డివిజన్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి, ఉదయం 6 గంటల నుంచి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం పార్కులు, క్రీడా ప్రాంగణాలు ఎలాంటి సౌకర్యాలు లేవని..కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక బాలానగర్‌లో ఫ్లైఓవర్లు నిర్మించి, ట్రాఫిక్ సమస్యను నిర్మూలించారని తెలిపారు. అదేవిధంగా యువత ఆడుకోవడానికి ఇండోర్ స్టేడియంలో, షటిల్ కోర్టులు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. వ్యాయామం చేసుకోవడానికి పార్కులు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అలాంటి ప్రభుత్వానికి మళ్లీ ఓటు వేస్తామని ప్రజలందరూ ఏకకంఠంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి మద్దతు తెలిపారు.

ప్రజా సంక్షేమానికి పనిచేసేది బీఆర్ఎస్

- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేసేది బీఆర్ఎస్ అని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట, శ్రీనివాస కాలనీ, లేక్ వ్యూ కాలనీ, గౌతమి నగర్‌లో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కేసీఆర్‌ని గుర్తు పెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆరు గ్యారెంటీలంటూ.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమల్లో విఫలమైందని, ఇంటింటికీ వెళ్లి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. ఓట్లు అడిగేందుకు వచ్చే ఆపార్టీ నేతలను నిలదీయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నీటి సమస్య, కరెంటు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. సంక్షేమ పథకాల అమల్లో బీఆర్ఎస్ ది ఒక చరిత్ర అని, దానిని ఎవరూ చెరిపేయలేరని అన్నారు. కలిసి కట్టుగా పనిచేస్తే చేవెళ్ల ఎంపీ స్థానం బీఆర్ఎస్‌దే అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇచ్చిన ఘనత కేసీఆర్ సర్కారు దే అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకొని,గొప్పగొప్ప సంక్షేమ పథకాలు అమలు చేసిన పార్టీ బీఆర్ఎస్ అని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వీరశైవ లింగాయత్ సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి

- కార్పొరేటర్ కొలుకుల జగన్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంలోని వీరశైవ సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. శుక్రవారం మహాత్మా బసవేశ్వర 891 జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని జగద్గిరిగుట్ట వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు కోనాపురం మల్లికార్జున్ ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరయ్యారు. బసవేశ్వరుని విగ్రహానికి ఆయనతో పాటు కులసంఘం పెద్దలు, కమిటీ సభ్యులు విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల పాలనలో అన్ని వర్గాల సంక్షేమంతో పాటు వీరశైవ లింగాయత్‌ల అభ్యున్నతికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

బాటసారులకు మజ్జిగ పంపిణీ..



నవతెలంగాణ-కల్చరల్

గాంధీ నగర్ ఇండియన్ బ్యాంక్ అపార్టుమెంట్స్ వద్ద అపార్టుమెంట్ వాసీ వర లక్ష్మిచలివేంద్ర కేంద్రంలో బాట సారుల కు నిమ్మ, కొత్తిమీర, పుదీనా కలిపిన మజ్జిగ పంపిణీ చేశారు.అపార్టుమెంట్ కమిటీ మల్లీఖార్జున, సింహాచలం, చిట్టి బాబు, రాజు ఇతర సభ్యులు మాట్లాడుతూ ప్రతి రోజూ బాట సారులకు చలివేంద్ర ఏర్పాటు చేశామని వందల సంఖ్యలో బాట సారులు దాహార్తి తీర్చుకుంటున్నారని తెలిపారు.

రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-అల్వాల్



రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నాగిరెడ్డి కాలనీ బీహెచ్ఈఎల్ కాలనీలలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, శ్రీనివాస్, రాజు, వి ఎస్ రాజు, వీణ, శ్రీమతి రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వం సిద్ధం..

- మూడంచెల భద్రత
- అందుబాటులోకి 'పోల్ క్యూ రూట్ యాప్'
- ఎంసీఎంసీ అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించరాదు
- 72,48 గంటలు కీలకం, నిబంధనలు విధిగా పాటించాలి
- మే 11 సాయంత్రం 6గంటల తర్వాత జిల్లా యేతర వ్యక్తులు ఎవరూ ఉండకూడదు
- 3986 పోలింగ్ కేంద్రాలలో వంద శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు
- 1250 మంది మైక్రో అబ్జర్వర్ల నియామకం
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ రంగంలోకి ప్రత్యేక బలగాలు: సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో పార్లమెంట్, ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిష నర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. పోలింగ్‌కు 72 గంటలు, 48 గంటలు అత్యంత కీలకం కావడంతో ప్రత్యేక నిఘా వేశామ న్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. శు క్రవారం టూరిజం ప్లాజాలో పోలింగ్ నిర్వహణ, ఏర్పాట్లు, తీసుకుంటున్న చర్యలపై నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ రిటర్నింగ్ అధికారి దురిశెట్టి అనుదీప్, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ రిటర్నింగ్ అధికారి, సీఈవో మధుకర్ నాయక్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మీడియా ప్రతినిధులతో వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ జిల్లాలో హైదరాబా ద్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు, సికింద్రా బాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మ్యాన్ పవర్, మెటీరియల్ వంద శాతం పూర్తయిందని, ఈవీఎం కమిషనింగ్ పూర్తయిందని, పోలింగ్‌కు ముందు జరగాల్సిన ప్రక్రియ అంతా పూర్తయిందని తెలిపారు. జిల్లాలోని 3986 పోలింగ్ కేంద్రాలలో వంద శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, 1250 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించావ ని తెలిపారు. క్రిటికల్, పోలింగ్ కేంద్రాల బయట కూడా వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 14,292 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారని, హోమ్ ఓ టింగ్ ద్వారా సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో 362 మంది, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 119 మంది, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గంలో 55 మంది తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని వివరించారు. ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు 7 మంది ఓటు హక్కు వినియోగించు కున్నారని తెలిపారు. జిల్లాలో సీ విజిల్ యాప్ ద్వారా ఇప్పటివరకు 339 ఫిర్యాదులు రాగా, అన్ని ఫిర్యాదులను పరిష్కరించామని, ఆయా ఎన్‌ఫోర్స్ మెంట్ బందాలతో మరింత నిఘా పెట్టామని తెలిపారు. వేసవి తీవ్రత దశ్య పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆయా ఏర్పాట్లు షామియానా త్రాగు నీరు తదితర అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్‌తో మెడికల్ టీం ఉంటుందని తెలిపారు. ఓటర్లకు పోల్ క్యూ రూట్ యాప్‌ను అందుబాటులో ఉంచామన్నారు. ఓటరు క్యూలో ఎంత మంది ఉన్నారు. ఎంత సమయం పడుతుంది అన్న వివరా లు ఓటర్లు ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు .దానితో పాటు పోలింగ్ కేంద్రాల లోకేషనే చూసుకోవచ్చన్నారు. పోలింగ్ సిబ్బంది కోసం మే 12, 13న ఫ్రీ ట్రాన్స్‌ఫోర్టు సౌకర్యం కల్పిస్తున్నామని, అందుకోసం జిల్లాలో సుమారు 37 పాయింట్స్ గుర్తించామని తెలిపారు. సాక్ష్యం యాప్ ద్వారా ఇప్పటివరకు 311 మంది ఫ్రీ పికప్, ఓటు వేసిన తర్వాత తిరిగి డ్రాప్ చేయాలని అభ్యర్థన పెట్టారని, వారందరికీ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. వారికి పోలింగ్ కేంద్రం వద్ద సరిపోనూ వీల్ చైర్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ అయిన మే11 సాయంత్రం ఆరు గంటల నుండి జిల్లాలో జిల్లా యేతర వ్యక్తులు, ఇతర నియోజకవర్గం వారు ఈ నియోజక వర్గంలో ఎవరూ ఉండకూడదని స్పష్టం చేశారు. అన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు అప్రమత్తతో క్షేత్ర స్థాయిలో పని చేస్తారని, కళ్యాణ మండపాలు, హోటల్లు, లాడ్జింగ్లు ,తదితరాలు తనిఖీ చేస్తారని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా ఈ నెల 12, 13వ తేదీలలో ప్రింట్ మీడియాలో ఎంసిఎంసి అనుమతి లేకుండా ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 42 కోట్ల 27 లక్షల 88 వేల 386 రూపాయ ల విలువ గల నగదు, లిక్కర్, గంజా, బంగారం, వెండి ప్లాటినం తదితరా వస్తువులను సీజ్ చేశామన్నారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా 4.56 కోట్ల నగదు,11.65లక్షల రూపాయల విలువ గల వెండి, బంగారం, ప్లాటినం తది తర వస్తువులను విడుదల చేశామని చెప్పారు. అనంతరం నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ నెల 11న సాయంత్రం 6:00 గంటల నుండి ప్రచార కార్యక్రమా లపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుం దని, జిల్లాలో మద్యం షాపులను మూసివేస్తున్నట్లు తెలి పారు. ఓటర్లను ప్రభావితం చేసేవిధంగా ఎవరు ప్రయత్నించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 72 గంటలు,48 గంటల ముందు, పోలింగ్ రోజు ఏమి చేయాలి ఏవి చేయకూడదు అన్న విషయాలపై అవగాహన కల్పిస్తు న్నామని తెలిపారు. ఓటర్లను తరలించడం, ఒకే ఓటర్ వివిధ ప్రాంతాల్లో ఓటు వేసే వారిపై దష్టి కేంద్రీకరిస్తామని, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఈ సీఐ గైడెన్స్ మేరకు ఎన్నికలు సజావుగా జరిగేలా పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్, జిల్లా ఎన్నికల అడిషనల్ కమిషనర్ అలివేలు మంగతాయారు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్‌లో వివిధ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గన్ ఫౌండ్రి లోని గవర్నమెంట్ మహబూబియా బాలికల జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఇసీ, హెచ్ఈసీ, ఎంఈసీ కోర్సు లలో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని గవర్నమెంట్ మహబూబి యా బాలికల జూనియర్ కళాశాల రికార్డ్ అసిస్టెంట్ నాగలక్ష్మి తెలిపారు. శు క్రవారం కళాశాలలో ఆమె మాట్లాడుతూ.. 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన, ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ, సీఇసీ, హెచ్ఈసీ, ఎంఈసీ కోర్సులో నేరుగా చేరేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. విద్యార్థినిలు ఎస్ఎస్‌సీ మెమో జిరాక్స్, రెండు పాస్ ఫోటోలు, ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు జిరాక్స్ దరఖాస్తు జత చేసి కళాశాలలో అందజేయాలన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన కోర్ లో చేరవచ్చునని తెలి పారు. ఈ కార్యక్రమంలో కళాశాల జూనియర్ అసిస్టెంట్ కసి నేమ్. కళాశాల సిబ్బంది ఉమామహేశ్వరి, డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ వోకేషనల్ కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ..

- నాంపల్లి బజార్ ఘాట్ ప్రభుత్వ వోకేషనల్ జూనియర్ కళాశాల



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఇంటర్మీడియట్ రెండు ఏళ్ల వోకేషనల్ కోర్సులకు దరఖాస్తులు స్వీకరి స్తున్నామని నాంపల్లి బజార్ ఘాట్ ప్రభుత్వ వోకేషనల్ జూనియర్ కళాశాల ల్యాబ్ అసిస్టెంట్లు ఎస్ శివ కుమార్, కే వీరేశం తెలిపారు. శుక్రవారం నాంపల్లి బజార్ ఘాట్ లోని ప్రభుత్వ వోకేషనల్ జూనియర్ కళాశాలలోనీ వారి చాంబర్‌లో మాట్లాడుతూ.. పదవ తరగతి పూర్తి చేసి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్మీడి యట్ వోకేషనల్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. ఆటోమొబైల్ ఇంజనీరింగ్ టెక్నీషియన్(ఎఈటి), హోటల్ మేనేజ్‌మెంట్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ టెక్నీషియన్ (ఈఈటి), కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ (సి ఎస్ ఈ),అకౌంటెన్సీ టాక్సేషన్, డెయిరీ, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎంఎల్‌టీ) కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు తో పాటు ఎస్ఎస్ సీ మెమో, రెండు పాస్ ఫోటోలు, ఫోన్ నెంబర్ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని కళాశాలకు నేరుగా వస్తే దరఖాస్తు ఆన్ లైన్ చేసి స్వీకరిస్తామన్నారు. విద్యార్థుల ఈ కోర్సులతో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈఏడాది తమ కళాశాల విద్యార్థులు 68 శాతం రిజల్ట్ సాధించినట్లు తెలిపారు.

ముషీరాబాద్ బోలక్ పూర్‌లో పద్మారావు గౌడ్ పాదయాత్ర



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని బోలక్ పూర్ డివిజన్‌లోని బడి మజీద్ వద్ద సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలను బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో యువ నాయకుడు ముఠా జై సింహ, రాష్ట్ర నాయకుడు షర్ఫుద్దీన్ డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, మీడియా ఇన్‌చార్జీ ముచ్చుకుర్తి ప్రభాకర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా బసవేశ్వర 891వ జయంతి

నవతెలంగాణ-అల్వాల్



మహాత్మా బసవేశ్వర 891వ జయంతి వేడుకలను శ్రీనివాస నగర్ కాలనీ లో వీరశైవ లింగాయత్, లింగ బలిజ సమాజం, అల్వాల్ వారిచే బసవేశ్వరుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. బసవేశ్వరుని బసవన్న అని కూడా పిలుస్తారు. సమాజంలో కూల వ్యవస్థను వర్గ విభేదాలను ,లింగ వివక్షను, సమూలంగా వ్యతిరేకించి అభ్యుద లింగాయత్ ధర్మాన్ని స్థాపిం చారని కొనియాడుతూ సమాజం ఐక్యంగా ఉండి, అల్వాల్లో విగ్రహ ప్రతిష్ట కోసం పాటుపడాలని సభ్యులను కోరారు. సంఘం తరపున సమాజం పేదవా రికి ఆదుకోవాలని సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్వైజర్స్ మృత్యుంజయ, శివ ప్రసాద్, శోభన్ బాబు, ప్రెసిడెంట్ భుజంగం, జనరల్ సెక్రెటరీ వీరేశం, వైస్ ప్రెసిడెంట్ కరుణాకర్ ,శ్రీకాంత్, నాగేశ్వర్, కోశాధికారి కుమారస్వామి, మంజుల ,శారద, శాంత, చంద్రికలు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- సుల్తాన్ బజార్ ట్రాఫిక్ ఎస్ఐ సుధాకర్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపితే చట్ట పరంగా ఖఠిన చర్యలు ఉంటాయని సుల్తాన్ బజార్ ట్రాఫిక్ ఎస్ఐ సుధాకర్ హెచ్చరించారు. శుక్రవారం కోఠి బ్యాంక్ స్ట్రీట్ లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనంపై ట్రిపుల్ రైడింగ్ చేస్తే జరిమానా విధిస్తామన్నారు. అధిక పొల్యూ షన్ వెదజల్లే వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నా మన్నారు. వాహనదారులు హారన్ నిషేధించే ట్రాఫిక్ గుర్తు ఉన్న ప్రదేశంలో అనవసరంగా హారన్ మోగిస్తే చాలాన్ విధిస్తామన్నారు. ఫోర్ వీలర్ నడుపుతున్నప్పుడు వాహన దారులు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌ను లేనివారికి వాహనం ఇస్తే చట్టపరంగా చర్యలతో పాటు జైలు శిక్ష అనుభవిస్తారన్నారు. 14 ఏళ్లలోపు పిల్లలుకు వాహనాలు ఇవ్వవద్దన్నారు. పిల్లల వాహనాలు ఇస్తే వెహికల్ ఓనర్లు పై కేసు నమోదు చేసి చాలాన్ తోపాటు జైలుశిక్ష అనుభవిస్తారన్నారు. లైసెన్స్, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే మోటర్ వెహికల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మోటార్ వెహికల్ నిబంధనల ప్రకారం వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. బుల్లెట్ వాహనాలక స సైలెన్సర్లతో వింత శబ్దాలతో తోటి వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తే వాహనాలను సీజ్ చేసి లైసెన్స్ రద్దు చేస్తామని వాహనదారులకు హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ట్రాఫిక్ ఎస్ఐ సోమశేఖర్ ,ఏఎస్ఐ మహేందర్, ట్రాఫిక్ పోలీసులు ప్రదీప్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఆర్.కృష్ణయ్యపై దాడి చేసిన నిందితులను శిక్షించాలి

నవతెలంగాణ-ముషీరాబాద్



ఎంపీ ఆర్.కృష్ణయ్య పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బీసీ లిబరేషన్ టైగర్ ఫోర్స్ జాతీయ అధ్యక్షులు రామ్ గోపాల్ యాదవ్ డిమాండ్ చేశారు. బీసీల జాతిపిత దళపతి ఆర్ కృష్ణయ్య పై దాడి అమానుషం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని శుక్రవారం విద్యానగర్ బీసీ భవన్ లో విలేకరుల సమావేశంలో రాంగోపాల్ యాదవ్ మాట్లాడుతూ వెనకబడ్డ తరగతుల వెలుగు, బీసీల దళపతి, జాతిపిత ఆర్. కృష్ణన్న పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడులో బండరాయితో గుర్తు తెలియని దుండగులు దాడి చేయడం అమానుషం - హేయమైన చర్య అన్నారు. బానిసత్వానికి బలైపోతున్న బీసీలలో వారి బతుకులలో సర్వోన్నతమైన మార్పుకు కృషి చేస్తున్న నాయకుడు కృష్ణన్న అన్నారు. తినడానికి తిండి లేని కుటుంబాలలో వారి బతుకులలో చైతన్యం రగిలించడానికి నిరంతరంగా గత 40 సంవత్సరాలుగా ప్రభుత్వాలతో పోరాడుతున్నారు. చదువుకు దూరమై బ్రతుకు దూరమై బతకలేకపోతున్నా వారికి విశ్వవిద్యాలయ స్థాయి విద్యతో పాటు అంతర్జాతీయంగా అనేక దళిత దేశాలలో విద్యను అందుకోవడానికి జ్యోతిరావు పూలే విద్యా పథకం కల్పిం చారన్నారు. అనేక పోరాటాలు చేసి. గురుకుల విద్యాలయా లు, నవోదయ విద్యాలయాలు స్థాపించడానికి తోడ్పడ్డారు. ఈ దాడికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కనుసనలో జరిగిందని దీనిని యావత్ బీసీ సమాజం ఖం డించాలన్నారు. 48 గంటల్లో దాడికి పాల్పడిన నిందితు లను గుర్తించి కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో బీసీ లేబరేషన్ టైగర్ ఫోర్స్ జాతీయ ఉపాధ్యక్షులు వేణుమాధవ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పిన నరేంద్ర మోడీ

- మతతత్వ బీజేపీని వెంటనే గద్దె దింపాలి
- సీపీఐ(ఎం) నగర నాయకులు ఎం మహేందర్



నవతెలంగాణ-అంబర్‌పేట

దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ఆదానీ, అంబానీలకు దోచిపెడుతూ ప్రజల మధ్య మతవిద్వేషాలు రెచ్చగొడుతూ ఓట్లు దండుకోవాలనే కుట్ర కుతంత్రాలు చేస్తున్నారని అలాంటి వారికి ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పాలని సీపీఐ(ఎం) నగర నాయకులు ఎం.మహేందర్ అన్నారు. శుక్రవారం అంబర్‌పేట నియోజకవర్గ పరిధిలోని ఇండియా కూటమి బలపరిచిన సికింద్రాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకొస్తే సిలిండర్ ధర రూ.2000 పెట్రోల్ ధర రూ.250 నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతాయని అలాంటి వారికి మరొక అవకాశం ఇవ్వకూడదని మతతత్వ రాజకీయాలు చేసేవారికి ప్రజల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గాడుకుంటున్న బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

పోలింగ్ కేంద్రాల్లోకి.. నో ఐడీ నో ఎంట్రీ

- హైదరాబాద్ పార్లమెంట్ ఆర్వో, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

పోలింగ్ కేంద్రాల్లో నో ఐడీ నో ఎంట్రీ అమలు చేయాలని హైదరాబాద్ పార్లమెంట్ నియో జకవర్గ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. శు క్రవారం హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లోని కార్వాన్, బహదూర్ పూర అసెంబ్లీ సెగ్మెంట్ల లోని పోలింగ్ కేంద్రాలను, నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఉన్న చార్మినార్ డీఆర్సీ సెంటర్లలలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కనీస వసతులు కల్పించాలన్నారు. పోలింగ్ ముందు రోజు సిబ్బంది ఉండడానికి గదులను, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కేంద్రాల్లో కనీస వసతులు చల్లని తాగునీరు, కరెంటు, టాయిలెట్స్, షేడ్స్, షామి యానా, ఫర్నిచర్, కూలర్స్‌ను ఏర్పాటు చేయాల న్నారు. పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన పాఠశాల ల్లోని ఆయా, అటెండర్లు, సిబ్బంది ఎవరూ ఉండకుం డా చూడాలన్నారు. అంతకు ముందు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని డీఆర్సీ కేంద్రంలో ఉన్న పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. నేడు సాయంత్రం 5గంటల తర్వాత పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తయిన వెంటనే అట్టి పోలింగ్‌కు బ్యాలెట్ బాక్స్‌లను, హోమ్ ఓటింగ్‌కు సంబంధించిన బ్యాలెట్ బాక్స్‌లను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచి పటిష్ట నిఘా భద్రత మధ్య ఉంచాల న్నారు. మెటల్ డిటెక్టర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వెంకటా చారి, ఏఆర్వోలు, సెక్టార్ల అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్. కృష్ణయ్యపై దాడి పిరికి చర్య



- జాతీయ యువజన సంఘం అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్

నవతెలంగాణ-అంబర్‌పేట

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యపై శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడులో దాడికి పాల్పడిన ముఠాల ను వదిలేది లేదంటూ జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ హెచ్చరిక జారీ చేశారు. ఆర్. కృష్ణయ్యపై దాడి యావత్ బీసీ సమాజంపై దాడిగా పరిగణిస్తుందన్నారు. భౌతిక దాడులకు పాల్పడితే తిరిగి ప్రతిదాడులు చేస్తామని హెచ్చరించారు. 13న జరగబోయే ఎన్నికల రోజున బహుజన వాదుల ంతా ఈ దాడిని గుర్తుంచుకొని, బీసీ వ్యతిరేకులకు మీ ఓటు ద్వారా సమాధానం చెప్పాలన్నారు. ఉన్నత విద్యావంతుడు నిత్యం బీసీ అభివృద్ధి కోసమే పోరాడుతుంటే ఓర్వలేక దాడి చేస్తారా! అని ప్రశ్నించారు. దాడుల నేపథ్యంలో ఆర్.కృష్ణన్నకు మరింత భద్రత ఏర్పాటు చేయాలని ఎలక్షన్ కమిషన్ను డిమాండ్ చేశారు. దాడిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపట్టాలని అన్ని జిల్లాల బీసీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో ప్రవీణ్ ముదిరాజ్, నాగరాజు, విశాల్, రాజ్ కుమార్, మాపు నాగు, రోహిత్, లోకేశ్, గిరిధర్, వినోద్, రాజేశ్, లడ్డు సింగ్, కార్తీక్, మల్లికార్జున్, సందీప్, వికాస్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

దానం నాగేందర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

- సీపీఐ (ఎం) ముషీరాబాద్ కార్యదర్శి ఎం.దశరథ్



నవతెలంగాణ-ముషీరాబాద్

సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఐ (ఎం) ముషీరాబాద్ కార్యదర్శి ఎం.దశరథ్ ప్రజలను కోరారు. నియోజకవర్గంలోని బోలక్ పూర్ డివిజన్ క్రాంతి నగర్ గొల్లోళ్ల బస్తీ రంగానగర్ రాంనగర్ బాగ్‌లింగంపల్లిలోని దానం నాగేందర్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దశరథ్ మాట్లా డుతూ మత విద్వేషాలను రెచ్చగొట్టే బీజేపీ పార్టీని ఓడించాలని పిలుపు నిచ్చారు. పదేండ్ల మోడీ పాలన ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని మోడీని గద్దెదించి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కోరారు. దేశంలో ఆర్థిక అసమా నతలు పెరిగాయని ఇప్పటికే రూ.17.46 లక్షల కోట్ల బ్యాంకుల అప్పు ఎగవేసిన బడా బాబులకు మళ్ళీ అప్పులిచ్చేందుకు మోడీ సిద్ధమైందన్నారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మోడీ మోసాలకు బలి కావద్దని ఇండియా కూటమిలోని కాంగ్రెస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు యం.క్రిష్టా స్వామి,పి.వేంకటేష్, నర్సింగ్ రావు, సిరికొండ శ్రీనివాస్, సి.తిరుపతి, రాజు, గద్వాల్ శేఖర్, రాంచందర్, యం.ఆనంద్, యం.లక్ష్మి, యం.రేఖ, యం.వనజ, సబితా, కమిటీ సభ్యులు రమేష్‌చ వెంకటమ్మ ఏఏకె.పాషా కె.వీరయ్య, శ్రీనివాస్ మల్లయ్య రాజు,

మున్నూరు కాపు అభ్యర్థులను గెలిపించుకుందాం

నవతెలంగాణ-బంజారాహిల్స్



రానున్న పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉన్న మున్నూరు కాపు అభ్యర్థులను గెలిపించుకుందామని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ ఆ సామాజిక వర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వం రావు మాట్లాడుతూ కాపులంతా ఏకతాటి పైకి రావాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. బీసీలలో అత్యధిక జనాభా గలిగిన కాపు సామాజిక వర్గం రాజకీయంగా తీవ్ర వెనుకబాటును అనుభవిస్తుంద న్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు గడుస్తున్నా బీసీల పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాములు ఎన్నికల్లో కాపు సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థుల కోసం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే సికింద్రాబాద్ నుంచి బరిలో ఉన్న దానం నాగేందర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్య దర్శి వి. వెంకటేశ్వర్లు, యువజన విభాగం అధ్యక్షుడు దేశెట్టి శివ,మహిళా అధ్య క్షురాలు బండారి లత, ఆకుల బాలకృష్ణ, తెల్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల్లో ప్రవేశానికి 15 నుంచి 30 వరకు దరఖాస్తుకు అవకాశం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరానికి కార్పొరేట్ కాలేజీల్లో ప్రవేశానికి పదో తరగతిలో 7 జీపీఏ, ఆ పైన మార్కులు పొందిన ప్రభుత్వ, ఎయిడెడ్, గురుకుల, ప్రభుత్వ వసతి గృహాల్లో చదివిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వికలాంగ విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఈ నెల 15 నుంచి 30వ తేదీ వరకు ఈ-పాస్ వెబ్‌సైట్ (telanganaepass.cgg.gov.in) ద్వారా నమోదు చేసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ జి.వినోద్‌కుమార్ తెలిపారు. మొదటి విడుత ఎంపికైన విద్యార్థుల జాబితా జూన్ 3వ తేదీన ప్రకటించనున్నట్టు తెలిపారు. ఎంపికైన విద్యార్థుల సర్టిఫికెట్స్, విద్యార్థుల కన్ఫర్మేషన్ జూన్ 6వ తేదీ జరుగుతుందని తెలిపారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-శామీర్‌పేట

మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా అలియాబాద్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మేడ్చల్ మాజీ శాసన సభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి సుధీర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయమని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో ముద్దం రాఘవరెడ్డి, మాజీ వార్డు సభ్యుడు పోచంపల్లి శ్రీనివాస్, ఏళ్ళ నర్సింహా, కొంగ సాయిబాబు, శ్రీను, కూరాకుల వెంకటేష్, మేడి రాజు, గాదె బాలకృష్ణ, గాదె కృష్ణ, శ్రీను చారీ ఉన్నారు. ఈ కార్యక్రమంలో అలియబాద్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కంఠం కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు యాష్కీ శంకర్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు టి యాదగిరి, సీనియర్ నాయకులు మేడి మల్లేష్, జమాల్పూర్ ఈశ్వర్, టి రాము, కిట్టు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మతం పేరుతో చిచ్చురేపుతున్న బీజేపీ, మజ్లిస్‌లు



- పాతబస్తీని మజ్లిస్ ఎంపీ ఎందుకు అభివృద్ధి చేయలేదు
- తెలంగాణలో అల్లర్లు సష్టించేందుకు బీజేపీ కుట్ర : సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

బీజేపీ, మజ్లిస్ పార్టీలు మతం పేరుతో ఎన్నికల్లో ప్రజల మధ్య చిచ్చురేపుతూ రాజకీయాలు చేస్తున్నాయని, హైదరాబాద్‌లో అల్లర్లు సష్టించే మజ్లిస్ పార్టీకి ఓటు వేస్తారా... లేక వ్యాపారాలు అభివృద్ధి చేసే కాంగ్రెస్‌కు ఓటు వేస్తారో ప్రజలు తేల్చుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ గోషామహల్ నియోజక వర్గంలోని బేగంబజార్ చత్రి వద్ద కాంగ్రెస్ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సమీర్ ఉలి ఉల్లాతో కలసి రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఈ ఎన్నికలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయన్నారు. గత 40ఏండ్లుగా ఉన్న మజ్లిస్ అధినేత, ఎంపీ పాతనగరాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. నగరం అభివద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. మూసినది, ఔటర్ రింగ్ రోడ్‌ను అభివృద్ధి చేయడం తన బాధ్యత అని తెలిపారు. బీజేపీ తెలంగాణలో అల్లర్లు సష్టించి రాష్ట్రంలో ఉన్న ఐటీ కంపనీలు గుజరాత్‌కు తరలించే కుట్ర లు చేస్తున్నదని మండిపడ్డారు. ఈ అన్ని కుట్రలు ఛేదించాలంటే రాష్ట్రంలో అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలిపించాలని కోరారు. ఈ రోడ్డు షోలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, హైదరాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి సంజయ్ కుమార్ యాదవ్, శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ గోషామహల్ నియోజకవర్గం నాయకులు నంద కిషోర్ వ్యాస్, సీపీఎం నాయకులు పి.నాగేశ్వర్, మమత సంతోష గుప్తా, పురుషోత్తం, ఆశిష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగి రాహుల్ మృతిపై విచారణ జరపాలి

- వేధింపులకు గురిచేసిన అధికారిణిని తక్షణమే తొలగించాలని సీపీఐ(ఎం) డిమాండ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

కార్మిక ఉపాధి కల్పనా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదినికి పీఏగా పనిచేస్తున్న రాహుల్ అనే ఉద్యోగి రాణి కుముదిని వేధింపుల కారణంగానే గుండెపోటుతో చనిపోయాడని సచివాలయ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు తీవ్రంగా ఆరోపిస్తున్నందున రాహుల్ చనిపోయిన ఘటన పై విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. రాణి కుముదిని వ్యవహార శైలి, వేధింపులపై ఆ శాఖలో ఉన్న అనేకమంది ఉద్యోగులు తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తున్నారని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పదవీవిరమణ పొందిన అధికారులందరినీ రిలీవ్ చేసిన ప్రభుత్వం రిటైరైన ఈ అధికారిణిని ఎందుకు కొనసాగించిందో అర్థం కావడం లేదన్నారు. రాణి కుముదిని కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న సమయంలో కార్మిక శాఖ, ఈఎస్ఐలో అనేక అక్రమాలు, అవినీతి జరుగుతున్నాయని సీపీఐ(ఎం) పలుసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. కార్మిక శాఖలో బోగస్ డెత్ క్లెయిమ్స్, వందల కోట్ల లేబర్ సెస్ ఎగవేత, స్కిల్ డెవలప్మెంట్ పేరిట దోపిడీ, టార్గెట్లు పెట్టి వసూళ్ల ఇలా అనేకం జరిగాయన్నారు. అన్ని రకాల అక్రమాలకు కార్మికశాఖ, సెక్రటేరియట్టే కేంద్ర బిందువుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఈఎస్ఐలో టెలీ మెడిసిన్ పేరుతో కొన్ని సంస్థలు గతంలో టెండర్లు లేకుండానే అక్రమంగా కాంట్రాక్టులు పొందాయని తెలిపారు. ఆ సంస్థలకు నిధులు నిలిపివేయగా రాణికుమిదిని హయంలో నిధులు విడుదల చేశారని గుర్తు చేశారు. నానో రే మెడికల్ టెక్నాలజీస్ సంస్థకు రూ.10 కోట్లు, జలం ఎన్విరాన్మెంటల్ లిమిటెడ్ సంస్థకు రూ.80 లక్షలు విడుదల చేశారన్నారు. ఇదో భారీ కుంభకోణమని, ఇలాంటి అక్రమాలు అనేకం కార్మిక శాఖ, ఈఎస్ఐలలో జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రజా దర్బార్‌లో సైతం ఫిర్యాదులు చేసినట్టు తెలిపారు. ఇప్పటికైనా రాణి కుముదినిని తక్షణమే బాధ్యతల నుండి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్మిక శాఖ, ఈఎస్ఐలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై తగిన చర్యలు చేపట్టాలన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేద్దాం



- పౌరులు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- క్షేత్రస్థాయిలో సిబ్బంది అలర్ట్‌గా ఉండాలి
- కలిసికట్టుగా పనిచేస్తే మంచి ఫలితాలు
- సిబ్బందికి దిశానిర్దేశం చేసిన సీపీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

శనివారం సాయంత్రం ఆరుగంటలతో ఎన్నికల ప్రచారం ప్రక్రియ పూర్తికావడంతో పోలీస్ అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. పోలింగ్‌కు మరికొద్ది సమయం ఉండడంతో ఎలాంటి అంవాఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు. నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 13వేల పోలీస్ సిబ్బందితో పాటు కేంద్రబలగాలు, ఇతర రాష్ట్రాల నుంచి అదనపు సిబ్బందిని ఉపయోగిస్తున్నారు. దాదాపు 383 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించిన పోలీస్ అధికారులు అక్కడ ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు. ప్రతి క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రత్యేక బలగాలను మొహరించారు. నగరంలో పౌరులు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకున్నారు. పార్లమెంట్ ఎన్నిక నేపథ్యంలో నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో చేపట్టిన చర్యలపై పోలీస్ సిబ్బందికి సీపీ వివరించారు. శుక్రవారం బంజారాభవన్‌లో ప్రత్యేక సమావేశాన్ని సీపీ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్ఐ ర్యాంక్ నుంచి పై అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బందితోపాటు పలువురు పాల్గొన్నారు. నగరంలో చేపట్టిన భద్రత, తీసుకుంటున్న చర్యలపై సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డితో పాటు జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ వారికి వివరించారు. ఒక టీమ్‌గా పని చేయాలని ఆదేశించారు. జోన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు, రూట్ మొబైల్, స్పెషల్ స్ట్రైకింగ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. భద్రతలో భాగంగా పలు ప్రాంతాలల్లో ఏర్పాటు చేసే పికెట్ల వద్ద సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. 48గంటలు ఎంతో కీలకమని అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘావేయాలన్నారు. అత్యవసరమైతే అప్పటికప్పుడు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై వివరించారు. ఈవీఎంల తరలింపులు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రతపై వివరించారు. అభ్యర్థులు ఇంటింటి ప్రచారం నిర్వహించే సమయంలో 5 మంది లేదా అంతకంటే ఎక్కువగా ఉంటే ఆరా తీయ్యాలన్నారు. 200 మీటర్ల ఆంక్షలను ఎవరు అతిక్రమించినా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల నాయకులు, గన్‌మెన్లు సైతం 100మీటర్ల పరిధి దాటొద్దన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగర కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి, అదనపు సీపీ విక్రమ్ సింగ్ మాన్, జాయింట్ సీపీ సత్యనారాయణతోపాటు డీసీపీలు, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-నాగోల్



ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీ సులు తెలిపిన వివరాలు ప్రకారం.. నాగోలు డివిజన్ బండ్ల గూడ మత్తు కూడా లోగల ఆనంద్ నగర్‌లో వెంకటేశ్వర కాలనీకి చెందిన మల్లె వెంకటేష్ (34)కు మద్యం తాగే అలవాటు ఉంది. రోజు మద్యం సేవించే వాడు. దీంతో ఈనెల 4న భార్యతో గొడవ పడగా ఆమె తన పిల్లలతో సహా నాగోల్ డివిజన్ ఆనంద్ నగర్‌లో గల సహభావన టౌన్షిప్ లో ఉన్న తన తల్లి ఇంటికి వెళ్లింది. ఇదిలా ఉండగా ఆనంద్ నగర్‌లో ఉన్న అద్దె ఇంట్లో వెంకటేష్ ఎవరూ లేని సమయంలో చీర సహాయంతో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గురువారం మధ్యాహ్నం 100 డయల్ ద్వారా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు నాగోల్ పోలీసులు తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

కంటోన్మెంట్‌లో ఎమ్మెల్యే ప్రచారం



నవతెలంగాణ-కంటోన్మెంట్

బీఆర్ఎస్ కంటోన్మెంట్ అభ్యర్థి నివేదితకు మద్దతుగా శుక్రవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్ కలిసి 6వ వార్డులో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్నకు ప్రజలంతా సంపూర్ణ మద్దతు ఇవ్వాలని రాజశేఖర్ రెడ్డి కోరారు. వార్డు పరిధిలోని మహాత్మానగర్ లో బీఆర్ఎస్ ప్రచారానికి మంచి స్పందన లభించింది.

మాజీ మంత్రి సతీమణిని కలిసిన నివేదిత



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న శుక్రవారం మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సతీమణి స్వర్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ ఉప ఎన్నికల్లో తనకే ఓటేయాలని నివేదిత కోరారు. ఈ సందర్భంగా నివేదితను తలసాని స్వర్ణ ఆశీర్వదించారు. తప్పకుండా తమ ఆశీస్సులుంటాయని దీవించారు. నివేదిత సాయన్న భారీ మెజార్టీతో గెలిచి రావాలని ఆకాంక్షించారు. ఈ భేటీలో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరి, సీనియర్ నాయకులు హరి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేదు

- హైదరాబాద్ పార్లమెంట్ ఆర్వో, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున కేంద్రాల్లోకి సెల్‌ఫోన్ తీసుకెళ్లేందుకు అనుమతి లేదని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఈనెల 13వ తేదీన పోలింగ్ కేంద్రాలలోకి సెల్‌ఫోన్‌లను అనుమతి లేనందున హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఓటర్లు, ఎన్నికల సిబ్బంది ఈ విషయాన్ని గమనించి సెల్ ఫోన్‌లను పోలింగ్ కేంద్రాల వద్దకు తీసుకురావద్దని ఆయన సూచించారు.

వచ్చే రెండు రోజులు కీలకం..!

- పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థుల గెలుపోటములు నిర్ణయించే సమయం
- కుల సంఘాలు, బస్తీ కమిటీల కీలక నేతలు, ప్రభావిత వ్యక్తులపై దృష్టి
- నిఘా కండ్లకు దొరక్కుండా పంపిణీ వ్యవహారాలు
- ప్రత్యర్థుల కార్యక్రమాలు, శిబిరాలపై నిఘా
- నేటి సాయంత్రంతో ప్రచార కార్యక్రమాలపై నిషేధం



నవతెలంగాణ-సిటీబ్యూరో

లోక్‌సభ ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. పార్టీల ప్రచారానికి కొన్ని గంటలే గడువు ఉంది. ఆ తర్వాత పోలింగ్‌కు మిగిలివున్న 48గంటలు అభ్యర్థులకు అతి కీలకం. అభ్యర్థుల జయపజయాలను ఈ చివరి రెండు రోజులే నిర్ణయిస్తాయి. ఈ కీలక సమయంలో ఏ మాత్రం తేడాగా వ్యవహరించిన కథ అడ్డం తిరిగినట్టే. అందుకే ఇప్పుడంతా గ్రేటర్‌లో వచ్చే 48 గంటలపైనే జోరుగా చర్చ సాగుతోంది.

గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి-మేడ్చల్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఓటర్లను ఆకర్షించడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలు అస్త్రశస్త్రాలను ప్రయోగించాయి. గెలుపే లక్ష్యంగా ఆయా పార్టీల నుంచి బరిలో నిలిచిన అభ్యర్థులు అనేక కోణాల్లో తమ ప్రచారాలను కొంత పుంతలను తొక్కించారు. ఇందులో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలు తమ తమ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల్లో ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశాయి. కాగా ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం) కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో సీపీఐ(ఎం) సభ్యులు, కార్యకర్తలు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ.. ఆయన గెలుపునకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇక సీపీఐ(ఎం) మినహా.. మిగతా పార్టీల అభ్యర్థులు ప్రచారంతో పాటు లోలోపల వ్యవహారాల నిర్వహణపై సైతం దృష్టిపెట్టారు. ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకోవడంతో ఇప్పుడు అభ్యర్థుల దృష్టంతా రానున్న 48 గంటల పైనే పడింది. ఎందుకంటే ఇది అభ్యర్థుల గెలుపోటములు నిర్ణయించే కీలక దశ కావడంతో ప్రత్యర్థుల వేసే ఎత్తులకు పైఎత్తులు వేయాలి. అందు కోసం వారంత భారీ కసరత్తునే చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా ప్రత్యర్థి వర్గంలోని కీలక నేతలను తమవైపు తిప్పుకునే ఎత్తుగడ, స్వతంత్ర అభ్యర్థులను టార్గెట్ చేయడం, ముఖ్య కార్యకర్తలు, కులపెద్దలు, సంఘాలు, పార్టీలకు దూరంగా ఉన్నవాళ్లు, బస్తీ కమిటీలు, ఓటర్లను ప్రభావితం చేసే వ్యక్తులతో బేరాసారాలు సాగించేదుకు ఇదే కీలక సమయం. గ్రూప్ ఓటర్లపై ప్రత్యేక దృష్టి, డబ్బు-మద్యం పంపిణీ, వారి వారి డిమాండ్లను బట్టి ఎక్కడికక్కడ సంతృప్తిపరిచే చర్యలు, మధ్యవర్తుల్ని పెట్టి భవిష్యత్ హామీలు, ప్రతీ ఇంటిపై నిఘా, స్థానికంగా లేనివారిని ఓటింగ్ సమయానికి రప్పించడం, తమ పట్ల ఉండే సానుకూలతను బ్యాలెట్‌గా మార్చుకోవడం, ప్రత్యర్థి కార్యకలాపాలు, శిబిరాలపై నిరంతర పర్యవేక్షణ, చివరి వరకూ తమ కార్యకర్తలు, సానుభూతిపరులు చేజారి పోకుండా, నిలబడేలా చూసుకోవడం వంటి ఎన్నో ముఖ్య ఘట్టాలు ఉంటాయి. అయితే ఈ విషయాల్లో అభ్యర్థులు తీసుకునే నిర్ణయాలే వారి గెలుపోటములను నిర్ణయిస్తాయనే దాంట్లో ఎలాంటి సందేహం లేదు.

నోట్ల కట్టలు బయటకొచ్చే సమయం..!

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ముగింపు స్టేజీకి చేరింది. దీంతో లోపల దాగిన నోట్ల కట్టలు, మద్య సీసాలు బయటకొచ్చే సమయం దగ్గరపడింది. ఆయా పార్టీల అభ్యర్థులు డబ్బులు, మద్య బాటిళ్ల పంపిణీకి సంబంధించి ఇప్పటికే ముఖ్యమైన కేంద్రాలకు, కార్యకర్తల ఇండ్లకు తరలించారు. అక్కడ నుంచి బూత్ స్థాయిల్లోకి, చివరగా ఓటర్లకు చేరే వరకు జరుపాల్సిన రహస్య పంపిణీపైన అభ్యర్థులు దృష్టి పెడుతారు. అదే సమయంలో ప్రత్యర్థులు జరిపే పంపిణీలను పసిగట్టి, వాటిని ఎండగట్టడం, మీడియా, పోలీసులు, ఎన్నికల సంఘం దృష్టికి తెచ్చే విధంగా తమ టాస్క్‌ఫోర్స్ బృందాలతో నిఘా పనులు కూడా చేస్తుండడం కనిపిస్తుంటాయి. ఇక అన్ని పార్టీల్లో అభ్యర్థులు ఈ రెండు రోజులు తమ పార్లమెంట్ నియోజవర్గం పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లపైనే దృష్టిసారిస్తారు. తమ గెలుపు కోసం విశ్వ ప్రయత్నాలు కూడా చేస్తారు.



ఆదం సంతోష్ కుమార్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ కు ఓటు వేయండి అంటూ సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్లో పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్ కుమార్ శుక్రవారం డివిజన్ నాయకులతో కలిసి అడ్డగుట్టలో పాదయాత్ర చేపట్టారు. ఇంటింటి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. దానం నాగేందర్ గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి దానం నాగేందర్ ను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అడ్డగుట్ట డివిజన్ నాయకులు బూతుల కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

కేటీఆర్‌పై దాడి అమానుషం : తుంగ బాలు



నవతెలంగాణ-ఓయూ

నిర్మల్ జిల్లా భైంసాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై జరిగిన దాడి అమానుషమని,ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకే సిగ్గు చేటు అని బీఆర్ఎస్ నాయకులు తుంగబాలు ఒక ప్రకటనలో అన్నా రు. తారక రాముడిపై స్వామి మాలలో ఉండి దాడి చేసిన వారిని ఆంజనేయ స్వామి కూడా క్షమించడని తెలిపారు. హింసను నమ్ముకొని గెలవాలనుకోవడం మీది అయితే అహింసతో అందరి మనస్సులు గెలుచుకోవడం బీఆర్ఎస్ నైజం అన్నారు. దశాబ్ద కాలంలో బీఆర్ఎస్ పాలనలో ఎక్కడ రాజకీయ నాయకులపై ఇటువంటి దాడులను ప్రోత్సహించలేదని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఎక్కడా దాడులు చేయకుండా సకల జనులను సమన్వయం చేసుకుం టూ,స్వరాష్ట్రం సాధించిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. మతం ముసుగులో బీజేపీ, ప్రభుత్వంలో ఉంటూ ప్రేక్షక పాత్ర పోషించిన పోలీసుల పాత్రలో కాంగ్రెస్ రెండు ఒకటే అనిఈ దాడితో మరోసారి రుజువు అయ్యిందని ఆరోపిం చారు. ఓటమిని అంగీకరించలేని వారే, ఇతరుల ఉన్నతిని ఓర్చుకోలేని వారే దాడు లు చేస్తారు తప్ప మరెవ్వరూ కాదన్నారు. దాడులు చేస్తున్నారు అంటే ఓడిపోతున్నారు అని అర్థం అని... ఇలాంటి దాడులు మరొక్కసారి చేస్తే కాంగ్రెస్, బీజేపీలే బాధ్యత వహించాలని హెచ్చరించారు.



బడే మసీదు వద్ద కార్పొరేటర్ ప్రచారం

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శుక్రవారం అస్మత్ పేట్ పెద్ద మసీద్ సుభాని మసీద్ ప్రాంతాలలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయం కోసం పాదయాత్ర నిర్వహించారు. సుభాని మజీద్ దగ్గర ముస్లిం సోదరులను కలిసి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్ రావు, సయ్యద్ యజాజ్ భాయ్, మిరాజ్, పెంటన్న, షర్ఫుసోఫీ, రాజు, మహేష్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

సత్తా చూపిన బోయిన్‌పల్లి సీఎంఆర్ హైస్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయిన్‌పల్లి సీఎంఆర్ హైస్కూల్లో విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. 10.10 జీపీఏ ముగ్గురు బాలురు, ఐదుగురు అమ్మాయిలు సాధించారు. అలాగే 9.8 ఐదుగురు అమ్మాయిలు, ముగ్గురు అబ్బాయిలు, 9.7 ఆరుగురు అబ్బాయిలు, ఒక అమ్మాయి సాధించారు. క్రమశిక్షణకు మారుపేరు.. క్రీడలకు పుట్టినిల్లు.. సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికైన బోయిన్‌పల్లి సీఎంఆర్ పాఠశాల విద్యార్థులు గత దశాబ్దంగా ప్రభంజనం చాటుతూ వస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఫలితాలు సాధించడానికి నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉండడం, క్రమశిక్షణకు మారుపేరుగా కరస్పాండెంట్ మేనేజ్మెంట్ పనిచేస్తుండటమే కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. ఉపాధ్యాయులు ప్రతి విషయంలో విద్యార్థులపై శ్రద్ధ చూపుతారని వారు పేర్కొంటున్నారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధనే కాకుండా తెలుగు సాంస్కృతిని కాపాడేందుకు ముఖ్యమైన పర్వదినాల ప్రాముఖ్యత తెలియజేస్తూ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తూ ఉంటారు. అలా విద్యార్థులలో చైతన్యం నింపుతుంటారు అలాగే సమ్మర్ క్రీడలు, విహారయాత్రలకు కూడా విద్యార్థులను తీసుకుపోయి మనోవికాసాన్ని పెంపొందిస్తుంటారు.

మోడీది ఓబీసీ కాదు

- బీజేపీని ఓడించకుంటే దేశానికి పెను ప్రమాదం
- టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్



నవతెలంగాణ-ఓయూ

మోడీ ఒరిజనల్ ఓబీసీ కాదని,బీజేపీని ఓడించకుంటే దేశానికి పెను ప్రమాదం అనిటీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10 ఏండ్లు మోడీ దేశ సంపదను అదానీ, అంబానీ జేబులు నింపాడని, దేశానికి చేసింది శూన్యం అన్నారు. మోడీ నిజమైన బీసీ కాదని నకిలీ బీసీ అని, బీసీ కులంలో చేరి 20 ఏండ్లు అవుతుందని ఆరోపించారు. తన రాజకీయం కోసం బీసీ కార్డ్‌ను వాడుతున్నారని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ అభివద్ధికి ఏమైనా చేశాడా అని నిలదీశారు. హైదరాబాద్‌లో పాన్ షాప్ ల రిబ్బన్ కట్ చేశాడు అని ఎద్దేవా చేశారు. రోహిత్ వేముల ఆనాడు బీజేపీ నేతల ప్రమేయం తోనే మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. రోహిత్ వేముల కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. యూనివర్సిటీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం అన్నారు.ఎన్నికల కోడ్ తరువాత ఓయూను ముఖ్యమంత్రి సందర్శిస్తారన్నారని తెలిపారు. ఓయూ సమస్యలపై సీఎం ఆలోచన చేస్తారుని చెప్పారు. రాష్ట ఏర్పాటుని వ్యతిరేకించిన మోడీ కి ఓట్లు అడిగే హక్కు ఉందా ? అని ప్రశ్నించారు. స్వేచ్ఛ తో ప్రేమ తో అన్న దమ్ముల మధ్య ఉన్న తెలంగాణలో మతం చిచ్చు పెడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారం లోకి వస్తే రాజీవ్ గాంధీ పేరిట ఫెలోషిప్ లు యూనివర్సిటీ విద్యార్థులకు ప్రవేశ పెడుతారన్నారు. కాంగ్రెస్‌కు అండగా యూనివర్సిటీల విద్యార్థి, నిరుద్యోగ లోకం ఏకంకావాలని పిలుపు నిచ్చారు. ఎన్ ఎస్ యు ఐ ఓయూ నేత మెడ శ్రీను, చంద్రశేఖర్, వినయ్, సాయి, ఓంకార్ గౌడ్ , పాండు, సతీష్ యాదవ్, చందు గౌడ్, శ్రవణ్ యాదవ్, పాల్గొన్నారు.

స్టేట్ ఎలిజిబిలీ్టీ టెస్ట్ రిజిస్ట్రేషన్ ఫీజులను తగ్గించాలి

- పీడీఎస్‌యూ నాయకులు



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్- 2024 రిజిస్ట్రేషన్ ఫీజులను తగ్గించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సెట్ కన్వీనర్ (మెంబర్ సెక్రటరీ) ప్రొఫెసర్ నరేష్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ నేతలు ఎస్.నాగేశ్వర రావు, ఎస్. సుమంత్ లు మాట్లాడుతూ సెట్ అర్హత పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల నుండి అధిక ఫీజులు చేయడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు ఎటువంటి ఫెలోషిప్ పథకాలు ఇవ్వకుండా, విద్యార్థుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేయాలని ప్రభుత్వం భావించడం భావ్యం కాదన్నారు. ఫీజులు చెల్లించలేక విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారాయని అవేదన వ్యక్తం చేశారు. సామాన్య ,మధ్యతరగతి, నిరుపేద విద్యార్థులకు సెట్ అర్హత సాధించాలనే తపన ఈ భారీ ఫీజులు వల్ల కలగానే మిగిలిపోతున్నదని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పోటీ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధమవుతూ హైదరాబాద్ లాంటి మహానగరాల్లో ఉంటూ రూమ్ రెంటు, పుస్తకాల ఖర్చులకు డబ్బులు లేని పరిస్థితులను రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే మంత్రులు ఈ అంశంపై స్పందించి విద్యార్థులకి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ ఓయూ జాయింట్ సెక్రెటరీ రుక్మత్ పాషా, కోటేశ్వరరావు,రాము పాల్గొన్నారు.

సమస్యలను తెలిసిన నన్ను గెలిపించండి

- కాంగ్రెస్ కంటోన్మెంట్ అసెంబ్లీ అభ్యర్థి శ్రీ గణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

ప్రజల సమస్యలు తెలిసి వాటి పరిష్కారానికి కృషి చేసే తనలాంటి నాయకుడికి ఓటేసి గెలిపించాలని కాంగ్రెస్ కంటోన్మెంట్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి శ్రీ గణేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అయన శుక్రవారం 6వ వార్డు తాడ్ బండ్ శిఖ్ విలేజ్ లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రదాయత్ర చేస్తూ హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఏ పదవి లేకుండా గత 15 సంవత్సరాలుగా నిత్యం ప్రజల మధ్య ఉండి సమస్యలను పరిష్కించానని... ఎమ్మెల్యే అయితే ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా తనను, కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతమహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శ్రీ గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆయన నియోజకవర్గంలోని ప్రతి మజీద్ లో ముస్లిం సోదరులు కలిసి తన కరపత్రాలు అందజేశారు.

కాంగ్రెస్‌లో చేరిన హైదర్



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

బోరబండ ఎస్ఆర్‌టీ నగర్ కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హైదర్ శుక్రవారం బీఆర్ ఎస్‌కు రాజీనామా చేసి వంద మందికి పైగా ముస్లిం మహిళలతో కలిసి కాంగ్రెస్ జూబ్లీహిల్స్ నాయ కుడు నవీన్ యాదవ్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దిన్ సతీమణి హబీబా సుల్తానా ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోని ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వమే అండగా ఉంటుం దని తెలిపారు. కార్పొరేటర్ బాబా పసివుద్దీన్, నవీన్ యాదవ్ నాయకత్వంలో పార్టీని బలపరచాలని పార్టీలో చేరినట్టు చెప్పారు.

కాంగ్రెస్‌కు మద్దతుగా సీపీఐ(ఎం) ప్రచారం



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ సికింద్రాబాద్ అభ్యర్థి దానం నాగేందర్ ను గెలిపించాలని సీపీఐ(ఎం) సికింద్రాబాద్ జోన్ కన్వీనర్ అజయ్ బాబు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేష్ అన్నారు. ఇండియా కూటమిలో భాగంగా దానంకు సీపీఐ (ఎం) మద్దతు తెలుపుతుందన్నారు. శుక్రవారం అడ్డగుట్టలో ఏ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాలకు న్యాయం చేసేటట్టుగా వచ్చే ప్రభుత్వాలు ఉండాలని కోరుతూ సీపీఐ (ఎం) ప్రచారం చేస్తున్నదన్నారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ పదేండ్ల కాలంలో దేశాన్ని నాశనం చేస్తూ, ఉన్న ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటుపరం చేస్తూ,ధరలు విపరీతంగా పెంచుతూ మతోన్మాదంతో ప్రజలను ఇబ్బంది పెడుతున్న బీజేపీని ఓడించకుంటే ఇబ్బందులు తప్పవు అన్నారు. 28 పార్టీలు కలిసి దేశంలోని ప్రజలందరి కోసం ఇండియా కూటమిగా ముందుకొచ్చాయని తెలిపారు. ప్రజా సంక్షేమ కోసం , కార్మిక హక్కుల కోసం , రిజర్వేషన్ల కోసం బడుగు బలహీన వర్గాల అభివద్ధి కోసం ఇండియా కూటమి అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ సికింద్రాబాద్ జోన్ కన్వీనర్ అజయ్ బాబు, నగర కార్యదర్శి సభ్యుడు వెంకటేష్,జోన్ నాయకులు,టి. మహేందర్ , ఆర్ మల్లేష్, ఏం గోపాల్,ఎం భీమయ్య, వసంత, సరోజ అమ్మ , లక్ష్మి వనిత పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ : రహమత్ నగర్ డివిజన్ మహాత్మానగర్, వినాయక నగర్ బస్తీల్లో సీపీఐ(ఎం) జూబ్లీహిల్స్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, మోడీ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం ,దేశ అభివద్ధి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చలేదని, ప్రతీ సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందన్నారు. నల్లధనం తీసుకొచ్చి ప్రతీ ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు వేస్తామని వెయ్యలేదన్నారు. ఇండియా కూటమి బలపరిచిన సికింద్రాబాద్ అభ్యర్థి దానం నాగేందర్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాపర్తి అశోక్ ,జె స్వామి ,చంద్రశేఖర రావు ,బిక్షపతి ,ఆర్ నరసింహ, జైపాల్



దానం నాగేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం



- కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రహమత్ నగర్ డివిజన్‌లో శుక్రవారం కాంగ్రెస్ సికింద్రాబాద్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా కాంగ్రెస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌చార్జి వి.నవీన్ యాదవ్ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో ప్రజల్లో చాలా ఆనందం వ్యక్తమవుతోందన్నారు. తమ ఓటు కాంగ్రెస్ పార్టీకే అని ముక్తకంఠంతో చెప్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొంటి సాయనాథ్ యాదవ్, రవి,విక్రమ్,శివ,సత్తి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి



- బీఎస్పీ హైదరాబాద్, సికింద్రాబాద్ అభ్యర్థులు

నవతెలంగాణ-బంజారాహిల్స్

రాజ్యాంగ పరిరక్షణ, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి బీఎస్పీ ప్రధాన లక్ష్యమని ఆ పార్టీ హైదరాబాద్, సికింద్రాబాద్ అభ్యర్థులు బసవ ఆనందం, కష్ణలు అన్నారు. శుక్రవారం సోమాజిగూడ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు... మందిర్, మసీద్ పేరుతో మతకలహాలు సష్టిస్తూ పబ్బం గడుపుతున్న పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు. భారత రాజ్యాంగాన్నే మ్యానిఫెస్టోగా ఉన్న ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని అన్నారు.మహనీయుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న స్వతంత్రాన్ని వారి ఆశయా లకనుగుణంగా,ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. ట్విన్ సిటీస్ ఆశించినంతగా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నిధుల వినియోగంలో గత ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శిస్తూ ఏనుగు గుర్తుపై ఓటు బీఎస్పీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్రంలో బీఎస్పీ 15 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తున్నదని తెలిపారు.



కుటుంబం అంటే ప్రేమా, ఆప్యాయత, అనురాగం, బాధ్యత అన్నీ కలగలిపి ఉండాలి. కేవలం డబ్బు, అవసరాలు తీర్చుకోవడం అనుకుంటే అది కుటుంబమే కాదు. వ్యాపారమవుతుంది. ఇలాంటి వాతావరణంలో పెరిగిన పిల్లలు యంత్రాల్లా తయారవుతారు. ప్రేమ, అనురాగం, అనుబంధాలు అంటే ఏమిటో తెలియకుండానే పెరిగిపెద్దవుతారు. తర్వాత కాలంలో ఎలాంటి ఫీలింగ్స్ లేని వారిగా తయారవుతారు. మరీ ముఖ్యంగా భార్యాభర్తల సంబంధమంటే అనురాగానికి మారుపేరుగా ఉండాలి. కానీ డబ్బే కీలకమనుకుంటే ఎన్నో సమస్యలకు దారి తీస్తుంది. ఆ బంధమే విచ్ఛినమయ్యే పరిస్థితి వస్తుంది. అలాంటి సమస్యతోనే ఐద్వా అదాలత్‌కు వచ్చింది స్వరూప.

పిల్లలకు ప్రేమను పంచండి

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

స్వరూపకు 40 ఏండ్లు ఉంటాయి. ఎంబీఏ పూర్తి చేసింది. పెండ్లయి పదిహేనేండ్లు అవుతుంది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. భర్త విజయ్ చదివింది డిగ్రీనే. అయితే సొంత ట్రైనింగ్ సెంటర్ ఉంది. నెలకు లక్షల్లో సంపాదిస్తాడు. ఆమె ట్రైనింగ్‌కి వెళ్ళినప్పుడే విజయ్ పరిచయమయ్యాడు. అలా ఇద్దరి మధ్య ప్రేమ చిగురించి పెండ్లి చేసుకున్నారు. అయితే వీరి పెండ్లి నాటికే విజయ్‌కు అతని తల్లిదండ్రులు వేరే అమ్మాయితో నిశ్చితార్థం చేశారు. ఆమెను కాదని స్వరూపను పెండ్లి చేసుకున్నాడు. అత్తమామలకు ఇష్టం లేకపోయినా ఏమీ చేయలేని పరిస్థితుల్లో స్వరూపను అంగీకరించారు.

అటు స్వరూప తల్లిదండ్రులు కూడా వీరి పెండ్లిని అంగీకరించలేదు. అప్పటి నుండి వాళ్ళతో ఆమెకు పెద్దగా సంబంధాలు ఏమీ లేవు. అప్పుడప్పుడు తల్లి వచ్చిపోతూ ఉంటుంది. లక్షల్లో సంపాదించే భర్త, దేనికీ లోటు లేకుండా గడిచిపోయేది స్వరూపకు. భర్త సంపాదించి మొత్తం ఆమె చేతికే ఇచ్చేవాడు. నగలు, చీరలు ఏం కావాలన్నా కొనుక్కునేది. స్థలాలు కూడా బాగానే కొన్నారు. విజయ్ తమ్ముడు పెండ్లి కాక ముందు వీరి వద్దనే ఉండేవాడు. అయితే అతను పనేమీ చేయడు. పెండ్లి తర్వాత కూడా పెద్దగా ఆదాయం లేదు. సొంత మరదలినే పెండ్లి చేసుకున్నాడు. చిన్న కొడుకు జీవితం ఎక్కడ నాశనం అవుతుందో అని తల్లిదండ్రులు విజయ్‌తో అప్పుడప్పుడు చిన్న కొడుక్కి డబ్బులు ఇప్పించేవారు. ఇదంతా స్వరూపకు నచ్చేది కాదు.

భర్త బిజినెస్ పని మీద ఎప్పుడూ ఇతర ప్రాంతాలకు వెళుతుండేవాడు. అప్పుడు అత్తమామల బాగోగులన్నీ ఆమే చూసుకునేది. అప్పుడప్పుడు గొడవలు వచ్చినా మామగారితో మాత్రం బాగానే ఉండేది. కానీ అత్తకు, ఈమెకు మాత్రం మాటల్లేవు.



> కరోనా సమయంలో స్వరూప తన పిల్లల్ని తీసుకొని ఆరు నెలలు పుట్టింట్లో ఉండి వచ్చింది. అప్పటి నుండి ఇంట్లో పరిస్థితి మొత్తం మారిపోయింది. ఇంటి పెత్తనం మొత్తం అత్త చేతికి వెళ్ళిపోయింది. భర్త డబ్బులు కూడా స్వరూప చేతికి ఇవ్వడం ఆపేశాడు. మొత్తం ఆయనే చూసుకుంటు న్నాడు. ఇదంతా ఆమె భరించలేకపోయింది.

కరోనా సమయంలో స్వరూప తన పిల్లల్ని తీసుకొని ఆరు నెలలు పుట్టింట్లో ఉండి వచ్చింది. అప్పటి నుండి ఇంట్లో పరిస్థితి మొత్తం మారిపోయింది. ఇంటి పెత్తనం మొత్తం అత్త చేతికి వెళ్ళిపోయింది. భర్త డబ్బులు కూడా స్వరూప చేతికి ఇవ్వడం ఆపేశాడు. మొత్తం ఆయనే చూసుకుంటున్నాడు. ఇదంతా ఆమె భరించలేకపోయింది. పైగా విజయ్ ఎవరితోనే గంటల కొద్దీ ఫోన్లో మాట్లాడేవాడు. మెసేజ్లు చేసేవాడు. లక్షలు లక్షలు డబ్బులు పంపేవాడు. ఎవరని ఆరా తీస్తే అతని ఆఫీసులో పని చేసే అమ్మాయితో సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం తెలిసినప్పటి నుండి భార్యాభర్తల మధ్య ఒకటే గొడవలు. పెద్ద పాప ఇప్పుడు పదోతరగతి చదువుతోంది. చిన్న పాప ఆరో తరగతి. ఆ ఇంట్లో ఎప్పుడూ గొడవలే.

ఈ మధ్య విజయ్ తన బిజినెస్‌ను హైదరాబాద్ నుండి వైజాగ్‌కు మార్చుకుంటానని, ఇక అక్కడే ఉంటాననడం మొదలుపెట్టాడు. భార్యా, పిల్లల్ని ఇక్కడే ఉండమంటాడు. ఇది స్వరూపకు ఇష్టం లేదు. అక్కడికి వెళితే ఉన్న ఆస్థి, డబ్బు మొత్తం తమ్ముడికి ఇచ్చేస్తాడని ఆమె భయం. పైగా విజయ్ లేకుండా ఇద్దరు పిల్లల్ని నేను చూసుకోలేను అంటుంది. అయినా విజయ్ ఇవేవీ పట్టించుకోకుండా వెళ్ళాల్సిందే అని పట్టుబట్టాడు. దాంతో ఏం చేయాలో తోచక తెలిసిన వారు చెబితే సలహా కోసం స్వరూప ఐద్వా లీగల్‌సెల్‌కు వచ్చింది.



> విజయ్ తన బిజినెస్‌ను హైదరాబాద్ నుండి వైజాగ్‌కు మార్చుకుంటానని, ఇక అక్కడే ఉంటాననడం మొదలుపెట్టాడు. భార్యా, పిల్లల్ని ఇక్కడే ఉండమంటాడు. ఇది స్వరూపకు ఇష్టం లేదు. అక్కడికి వెళితే ఉన్న ఆస్థి, డబ్బు మొత్తం తమ్ముడికి ఇచ్చేస్తాడని ఆమె భయం.

విజయ్‌ని పిలిచి మాట్లాడితే 'స్వరూపకు అసలు మాట్లాడడం రాదు. నోరు తెరిస్తే గొడవలే. బూతులు తిడుతుంది. పిల్లల్ని పట్టించుకోదు. టైంకి లేచి స్కూల్‌కి రెడీ చెయ్యదు. ఫైనాన్స్ బిజినెస్ చేస్తుంటుంది. నా దగ్గర, మా నాన్న దగ్గర కూడా డబ్బులు తీసుకుంది. ఇరవై నాలుగ్గంటలూ ఎవరితోనో ఫోన్లు మాట్లాడుతూనే ఉంటుంది. ఆమె ప్రవర్తన నాకు నచ్చడం లేదు. ఇక్కడ ఆమెకు రకరకాల రిలేషన్స్ ఉన్నాయి. వద్దని అంటే నా మాట పట్టించుకోదు. వీటన్నింటికీ దూరంగా ఉండాలనుకుంటున్నాను. పైగా ఇక్కడ ఉంటే నా బిజినెస్‌కు చాలా పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. అదే వైజాగ్‌లో అయితే హెల్ప్ చేసే ఫ్రెండ్స్ ఉన్నారు. నేను నా పిల్లల కోసమే వెళుతున్నాను. వారం వారం వీళ్ళదగ్గరకు వస్తాను' అన్నాడు.

పిల్లల్ని అడిగితే 'మాకు మమ్మీ అయినా డాడీ అయినా ఒకటే. వాళ్ళు ఉన్నా లేకున్నా మాకు పెద్ద తేడా ఏమీ ఉండదు. ఎందుకంటే ఇంట్లో అందరం ఉన్నా ఎవరి పని వాళ్ళు చేసుకుంటాం. ఒకరి గురించి ఒకరం పట్టించుకోము. సరదాగా మాట్లాడుకోవడం, బయటకు వెళ్ళడం లాంటివి ఏమీ ఉండవు. మమ్మీ, డాడీ ఇద్దరూ బిజీ. ఇక నాయనమ్మ, తాతయ్య ఎప్పుడూ కోపంగా ఉంటారు. వాళ్ళతో మాట్లాడాలంటేనే భయం' అంది పెద్దమ్మాయి.

అంతా విన్న తర్వాత ఇద్దరినీ కూర్చోబెట్టి 'విజయ్, ముందు మీరు వైజాగ్ వెళ్ళడం వాయిదా వేయండి. ఇక్కడి నుండే మీ పని చేసుకోండి. మీ పెద్దమ్మాయి పదో తరగతి చదువుతోంది. ఇలాంటి సమయంలో మీరు ఎక్కడో వెళ్ళి ఉండటం మంచిది కాదు. సమస్యల నుండి దూరంగా పారిపోవాలనుకుంటున్నారు. ఇది అస్సలు మంచిది కాదు. పిల్లలకు పంచాల్సిన ప్రేమ పంచకుండా డబ్బు సంపాదిస్తా అంటే ఆ డబ్బు వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఈ వయసులో పిల్లల్ని ఇలా వదిలేస్తే తర్వాత వాళ్ళు మీకు దక్కరు. ముందు కుటుంబంతో సంతోషంగా గడపండి. ఉన్నదాంట్లో సంతోషంగా ఉండడం అలవాటు చేసుకోండి' అని చెప్పి...

స్వరూపతో 'మీరు కూడా చాలా మారాలి. ఫైనాన్స్ బిజినెస్‌లో పడి పిల్లల గురించి సరిగ్గా పట్టించుకోవడం లేదు. కేవలం వాళ్ళ అవసరాలు తీర్చడం మాత్రమే తల్లిదండ్రుల బాధ్యత కాదు, వారికి మీ ప్రేమను పంచాలి. మీరు వారికి తోడుగా ఉన్నారనే భరోసా ఇవ్వాలి. పిల్లలు మాకు ఎవరున్నా ఒకటే అంటున్నారంటే మీతో వారికి ఎలాంటి రిలేషన్ ఉందో అర్థమవుతుంది. కాబట్టి మీరిద్దరూ ఒకరిపై ఒకరు గొడవ పడడం మానేసి ముందు పిల్లల గురించి ఆలోచించండి. భార్యాభర్తలుగా కాకుండా తల్లిదండ్రులుగా ఆలోచించండి. ఇద్దరూ చదువుకున్న వారే అర్థం చేసుకోండి. మీ అహాన్ని కాస్త పక్కన పెడితే చాలు. మీ కుటుంబం సంతోషంగా ఉంటుంది' అని చెప్పాము.

దానికి ఇద్దరూ అంగీకరించారు. విజయ్ వైజాగ్ వెళ్ళడం వాయిదా వేసుకున్నాడు. పిల్లలతో సరదాగా గడుపుతామని, కుటుంబం మొత్తం కలిసి వారం రోజులు టూర్‌కి వెళ్ళి వస్తామని చెప్పి పిల్లల్ని తీసుకొని సంతోషంగా వెళ్ళిపోయారు.

- సలీమ

మండే ఎండలో బయటకు వెళ్లేటప్పుడు...

మండే ఎండలో ఇంటి నుంచి బయటకు అడుగు పెట్టడమంటే ప్రమాదాన్ని ఆహ్వానించినట్టే. రోజు వారీ కూలీలు, ఉద్యోగస్తులు వేసవిలో ఎంత కష్టమైనా బయటికి వెళ్లాల్సిందే. కానీ ఎండలో బయటికి వెళ్లాక ఆరోగ్య సమస్యలు



తలెత్తుతుంటాయి. మండుతున్న ఎండలో వడదెబ్బ సమస్య ఎక్కువగా ఉంటుంది. నిరంతరం చెమటలు బాగా పడతాయి. వేసవిలో వేయించిన ఆహారాలు, కారంతో కూడిన ఆహారాన్ని తింటే అజీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. అందుకే ఎండలో బయటకు వెళ్లేటప్పుడు మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఎలాంటి ఆహారాలు తినాలో ఇక్కడ తెలుసుకుందాం..

ఎండలో బయటకు వెళ్లేవారు తప్పనిసరిగా తమతోపాటు ఒక నీళ్ల బాటిల్ తీసుకెళ్లాలి. బస్సులో ఉన్నా, కాలినడకన వెళ్తున్నా తప్పకుండా నీళ్ల బాటిల్ తీసుకెళ్లాలి. దాహంగా లేకున్నా అప్పుడప్పుడు నీరు తాగాలి. అలాగే పెరుగు, తాజా పండ్ల రసం వంటి శీతల పానీయాలు కూడా ఈ సీజన్‌లో చాలా ఆరోగ్యకరమైనవి.

ముదురు రంగు దుస్తులను వేసుకోవడం మానుకోవాలి. లేత రంగు దుస్తులు ధరించాలి. వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించడం మంచిది. అలాగే, ఎండ నుంచి ముఖాన్ని రక్షించుకోవడానికి టోపీలు, సన్ గ్లాసెస్, గొడుగులను ఉపయోగించవచ్చు. ఎండ వేడి నుంచి రక్షణ పొందడానికి కాటన్ స్కార్ఫ్‌తో తల, ముఖాన్ని కవర్ చేసుకోవాలి.

వేసవిలో టీ, కాఫీలకు దూరంగా ఉండాలి. ఇందులోని కెఫిన్ శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తుంది. ఇది శరీర ఉష్ణోగ్రతనూ పెంచుతుంది. శీతల పానీయాలకు కూడా దూరంగా ఉండాలి. వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి సీజనల్ ఫ్రూట్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలి.

వేసవిలో బయట దొరికే నూనె-మసాలా ఆహారాన్ని తీసుకోవడం నివారించాలి. ఇంట్లో వండిన భోజనం తినాలి. తేలికపాటి భోజనం తినడం ఇంకా మంచిది. ఈ వేసవిలో ప్రొటీన్లు, ప్రాసెస్డ్ ఫుడ్ తినకపోవడమే మంచిది. అవసరమైతే పెరుగు, పెరుగు అన్నం, పప్పు వంటి ఆహారాలు తినాలి. ఆహారంలో ఎక్కువ ద్రవం ఉండేలా చూసుకోవాలి. ■

మేం పంపిన డబ్బులు అక్రమార్కుల జేబుల్లోకి..

(మొదటిపేజీ తరువాయి)

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం బీజేపీ జనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. కులాలు, మతాల పేరిట కాంగ్రెస్ పార్టీ దేశాన్ని విడగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని ఆరోపించారు. వినాశకరమైన మతమార్పిడులు, మత రిజర్వేషన్లతో కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ తీసుకొచ్చిన సామాజిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దేశ మూలవాసులైన హిందువులను వదిలి ముస్లిం మైనార్టీలపై ప్రేమ ఒలకబోస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.

అమలుకు వీలుకాని అనేక వాగ్దానాలు ఇచ్చి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ వంచనకు గురిచేసిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టేలా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి బీజేపీ ఎంపీలను గెలిపించాలన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణ, తుంగభద్ర వంటి జీవనదులున్నా నేటికీ భూములకు సాగునీరు అందడం లేదన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ రుణమాఫీ ఎందుకు చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ జాతీయ మాజీ అధ్యక్షులు ఎన్నికలకు ముందు ప్రేమ దుకాణాలు ప్రారంభించి.. ఆ తర్వాత మూసేస్తారని వ్యాఖ్యానించారు. పదేండ్లపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ నేతలు భారీ ప్రాజెక్టుల పేరుతో జేబులు నింపుకున్నారని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ సైతం అదే పని చేస్తుందని వ్యాఖ్యానించారు.దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచ దేశాల ముందు తల ఎత్తుకునేలా పరిపాలన చేస్తున్నామని చెప్పారు. పేదలకు ఇల్లు, యువతకు ఉపాధి, భవిష్యత్‌కు గ్యారంటీ ఇదే మోడీ ఇస్తున్న హామీ అన్నారు. సభలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి డికె.అరుణ, నాగర్‌కర్నూల్ అభ్యర్థి భరత్ ప్రసాద్, నాయకులు నాగురావు, నామాజీ, బ్రహ్మచారి, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, డోకూర్ పవన్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌కు ఈసీ నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

తీసుకుంటామని హెచ్చరించింది. ఈ మేరకు టీపీసీసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీ చైర్మెన్ జీ నిరంజన్‌కు కూడా సమాచార నిమిత్తం నోటీసులు ఇచ్చింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా టీపీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖరరావును అసభ్య పదజాలంతో, అభ్యంతరకరమైన భాషతో వ్యక్తిగతంగా దూషిస్తున్నారనీ, ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమే అని పేర్కొంటూ బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ ఎమ్ శ్రీనివాసరెడ్డి ఎన్నికల సంఘానికి శుక్రవారం ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ సీఎం రేవంత్‌రెడ్డికి నోటీసులు జారీ చేశారు.

బీఆర్ఎస్‌కు క్రిష్టియన్ల మద్దతు

తెలంగాణ క్యాథలిక్ అసోసియేషన్, క్రిష్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్టు క్రిష్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ, క్యాథలిక్ అసోసియేషన్ ప్రతినిధులు ఎం. సోలోమోనురాజు, డేవిడ్, దయాకర్, లియో లెవిస్, జూడే రవి, డేవిడ్ శాంతరాజు, క్లైవియర్, రాజేశ్, అనిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ పార్టీ క్రిష్టియన్ల గురించి ఎంతో ఆలోచించిందని తెలిపారు. క్రిస్మస్ పండుగను గతంలో కాంగ్రెస్ పట్టించుకునేది కాదని పేర్కొన్నారు. కనీసం అధికారికంగా వేడకలు జరిపేందుకు కూడా సంకోచించారని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం క్రిస్మస్ పండుగను అధికారిక పండుగగా గుర్తించి, రెండు రోజులపాటు సెలవులు ప్రకటించిందని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలను కేవలం 50 మంది మత పెద్దలు, నాయకులతో నామమాత్రంగా నిర్వహించిందని తెలిపారు. సెక్యులర్ అనే దానికి బీఆర్ఎస్ పర్యాయపదంగా నిలిచిందని పేర్కొన్నారు.

అంబానీ,అదానీలకే మోడీ నజరానాలు

మోడీయే. ఇక్కడి గోదావరి నీళ్ల ఎత్తుకుపోయే కుట్రకు తెరలేపిండు. ఇప్పటికే గోదావరి జలాలు లేక పక్కనే ఉన్న సజీవ జలధార మానేరు ఎండిపోయింది. మరోవైపు అడ్డగోలు హామీలిచ్చి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఫ్రీ బస్సు తప్ప ఏమీ అమలు చేయలేదు. చేనేతలకు పని కల్పించడం లేదు' అని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ ప్రసంగించారు. అనంతరం సిద్ధిపేటలో జరిగిన సభతో కేసీఆర్ బస్సు యాత్ర ముగిసింది.

లోక్‌సభ ఎన్నికల్లో మూడు పార్టీలు రంగంలో ఉన్నాయని, ఏ పార్టీ ఏం చేసిందో తమందరికీ బాగా తెలుసునని అన్నారు. దేశం, ధర్మం అంటూ మాట్లాడే ప్రధాని మోడీ, హిందూ హిందూ అని మాట్లాడే బండి సంజయ్ మొన్న వేములవాడకు వచ్చి రూపాయి కూడా రాజన్నకు ఇవ్వలేదని విమర్శించారు. కనీసం వేములవాడ దేవస్థానాన్ని బాగు చేస్తామని కూడా చెప్పలేదన్నారు. 'బండి సంజయ్ రూపాయి అడగలేదు.. మోడీ ఇవ్వలేదు' అని ఎద్దేవా చేశారు. బీజేపీ ఎజెండాలో కార్మికులు, పేదలు, ఆటోరిక్షావాళ్లు.. ఇలా ఎవరూ ఉండరని, ఉండేదల్లా అంబానీ, అదానీ లాంటి పెద్దపెద్ద గద్దలే అని విమర్శించారు. అలాంటి లక్షల కోట్ల శ్రీమంతులకు కార్పొరేట్ ట్యాక్స్‌లు రద్దు చేస్తరు కానీ పేదల కోసం ఏమీ చేయరని అన్నారు. విదేశాల్లో నల్లధనం తీసుకొచ్చి ప్రతి పేదోడి ఖాతాలో రూ.15లక్షలు జమ చేస్తామని చెప్పి మోసం చేసిన మోడీని మళ్లీ ఎలా నమ్మేదని ప్రశ్నించారు.

చేనేతలను ఉపాధికి దూరం చేసిన కాంగ్రెస్

తాము అధికారంలో ఉన్నన్ని రోజులు బతుకమ్మ చీరలు, స్కూల్‌డ్రెస్సులు, క్రిస్మస్, రంజాన్ కానుకలను సిరిసిల్ల చేనేతలకు ఆర్డర్లు ఇచ్చి ప్రతి కార్మికునికీ నెలకు రూ.10వేల నుంచి రూ.15వేల ఉపాధి కల్పించామని కేసీఆర్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డర్లు కాదుకదా.. పాత బకాయిలూ చెల్లించకుండా చేనేతలకు ఉపాధిని దూరం చేసిందని వివరించారు. ఇదే విషయమై ప్రభుత్వాన్ని నిలదీస్తే 'నిరోధ్‌లు, పాపడలు' అమ్ముకోండని కాంగ్రెస్ నేతలు అంటే కోపం వచ్చి తాను ఒక మాట అన్నానని తనపై 48 గంటల నిషేధం పెట్టారని గుర్తు చేశారు. సిరిసిల్లకు ఒక టెక్స్‌టైల్ పార్కు కావాలంటే ప్రధాని మోడీ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీగా ఉన్న సంజయ్ ఇక్కడి ప్రజలకు ఏం చేయాలో సోయి లేదని విమర్శించారు. బండి సంజయ్‌కి, వినోద్‌కుమార్‌కి ఏమైనా పోలిక ఉందా.. బండి సంజయ్ మాట్లాడేది ఏ భాషో కూడా అర్థం కాదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పి.. కమ్యూనిస్టు ఉద్యమ నేత, పార్లమెంట్‌లో గళం విప్పే వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించి తెలంగాణ పౌరుషాన్ని చూపాలని పిలుపునిచ్చారు. గోదావరి జలాలను కాపాడుకోవాలన్నా.. మన నేత కార్మికుల బతుకులు బాగుపడాలన్నా పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ రోడ్‌షోలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య సహా పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

బీజేపీ పెట్టుబడిదారుల పార్టీ

రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం ఆలోచించి ఓటు వేయాలి : కేసీఆర్

నవతెలంగాణ- సిద్దిపేట

బీజేపీ పెట్టుబడిదారుల పార్టీ.. అది పేదల అవస్థలు, రైతులు, బడుగు బలహీన వర్గాల, నేతన్నలను పట్టించుకోదు.. అని కేసీఆర్ అన్నారు. సిద్ధిపేటలో జరిగిన రోడ్‌షోలో ఆయన ప్రసంగిస్తూ.. ప్రజల మధ్య విద్వేషాలను సృష్టించే పార్టీ బీజేపీ అని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిందన్నారు. రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం ఆలోచించి ఓటు వేయాలని కోరారు. మన మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి చదువుకున్న వ్యక్తి అని, ప్రజలకు సేవ చేసేందుకు పార్లమెంట్ ఎన్నికల పోటీలో ఉన్నారని అన్నారు. ఆయనను సిద్దిపేట నుంచి లక్ష మెజార్టీ ఇచ్చి గెలిపించుకుందామని కోరారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ.. సిద్దిపేట పేరును చరిత్ర పుటల్లో నిలిపిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. వెంకట్రామిరెడ్డిని ఓటుతో దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి, శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, జెడ్పీ చైర్‌పర్సన్ రోజా శర్మ తదితరులు పాల్గొన్నారు.

కేజ్రీవాల్‌కు బెయిల్

(మొదటిపేజీ తరువాయి)

చూపుతుందని తెలిపారు. దీనికి స్పందించిన జస్టిస్ ఖన్నా "అది (.అమృత్ పాల్ సింగ్ కేసు) భిన్నమైనది" అని అన్నారు. అభ్యర్థి కానప్పుడు ప్రచారానికి ఒక వ్యక్తిని విడుదల చేసినందుకు ఎటువంటి పూర్వా పరాలు లేవని ఎస్‌జీ అన్నారు. దీనిపై జస్టిస్ ఖన్నా "మేము జూన్ 1 వరకు ఆయనకు మధ్యంతర ఉపశమనం ఇస్తూ ఆర్డర్‌ను పాస్ చేస్తున్నాం. సాయంత్రంలోగా ఆర్డర్‌ను అప్‌లోడ్ చేస్తాం" అని అన్నారు. ఈడీ అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై తుది వాదనలు వచ్చే వారంలో ముగిసే ప్రయత్నం చేస్తామని జస్టిస్ ఖన్నా పేర్కొన్నారు.అయితే, లిక్కర్ కేసు గురించి ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్ మాట్లాడొద్దని ఈడీ తరపు న్యాయవాది కోర్టును కోరారు. దీనికి స్పందించిన ధర్మాసనం.. మీరు కూడా అంతకంటే గట్టిగా కౌంటర్ ఇవ్వాలని సూచించింది. 21 రోజులు కేజ్రీవాల్ జైల్లో ఉన్నా బయట ఉన్నా పెద్ద తేడా ఉండదని పేర్కొన్నారు. కాగా, కేజ్రీవాల్‌కు జూన్ 4 వరకు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోరగా.. ఆ అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. జూన్ 2న తిరిగి లొంగిపోవాల్సిందేనని స్పష్టం చేసింది. కాగా కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈడీ గురువారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. శుక్రవారం సాయంత్రం తీహార్ జైలు నుంచి కేజ్రీవాల్ విడదలయ్యాక..అక్కడి వచ్చిన పార్టీ శ్రేణులు,నాయకులకు అభివాదం చేశారు.

మళ్లీ బీజేపీ వస్తే.. వందేండ్లు వెనక్కే..

(మొదటిపేజీ తరువాయి)

చెందాలంటే వంశీచందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించా లని మక్తల్ సభలో పిలుపునిచ్చారు. గత ఎన్నికలకు ఇప్పటి ఎన్నికలకు చాలా తేడా ఉందన్నారు. తెలంగాణ నుంచి అధిక సంఖ్యలో ఎంపీలను గెలిపించుకుని రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి, బాలకిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసుకోవాలంటే ఇండియా కూటమి కేంద్రం లో అధికారంలోకి రావాలని షాద్‌నగర్ సభలో రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోలో సీఎం మాట్లాడుతూ.. మోడీ పాలమూరు జిల్లాకు వచ్చి.. వారు ఏమి చేశారో చెప్పకుండా డీకే.అరుణను గెలిపించాలని కోరడం విచిత్రంగా ఉందన్నారు. అరుణను గెలిపిస్తే బంగ్లాకే పరిమితం అవుతారని, వంశీ చందర్‌రెడ్డిని ఢిల్లీకి పంపిస్తే మనకోసం సైనికుల్లా పోరాడి మన ప్రాంత అభివృద్ధికి పాటుపడతాడని అన్నారు. బీజేపీ హైదరాబాద్‌లో మత కల్లోలాలు సృష్టించి శాంతి భద్రతలను భగ్నం చేసే కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జేపీ దర్గా సాక్షిగా.. షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల సాక్షిగా ఆగస్టు 15వ తేదీ లోపు రెండు లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. కేసీఆర్ కారు షెడ్డుకుపోయిందని భ్రమలో ఉన్నారని, నిజానికి కారు తూకానికే పోయిందని ఎద్దేవా చేశారు. అందుకే కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర చేశారని విమర్శించారు. షాద్‌నగర్ నియోజక వర్గ అభివృద్ధికి తాను అండగా ఉంటానని, రోడ్లు, కాలేజీలు, లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానని, షాద్‌నగర్ వరకు మెట్రోను విస్తరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీలు వెంకట్ రాంరెడ్డి, తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి, ఎంపీపీ ప్రియాంక, నాయకులు కాశినాథ్‌రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, మామిడి శ్యామ్ సుందర్‌రెడ్డి, విశ్వం, బాబర్ ఖాన్, రఘు, జమృత్‌ఖాన్, కొంకళ్ల చెన్నయ్య, శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి, ఖదీర్, అందే మోహన్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాజు, ఈశ్వర్ నాయక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

12 మంది మావోయిస్టులు హతం

(మొదటిపేజీ తరువాయి)

విష్ణుదేవ్ సాయ్ ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో ప్రకటించారు. భద్రతాబలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో జవాన్లు, సీనియర్ పోలీసు అధికారులు భారీ విజయాన్ని సాధించారని, వారిని అభినందిస్తున్నామని ఆయన తెలిపారు. కాల్పులు జరిగిన ప్రాంతంలో ఇప్పటి వరకు 12 మందిమావోయిస్టుల మృతదేహాలను గుర్తించామని ఆయన పేర్కొన్నారు.

900 మంది చుట్టిముట్టి కాల్పుల మోత

గంగలూర్ సమీపంలోని అటవీ ప్రాంతంలో గురు, శుక్రవారాల్లో భద్రతా బలగాలు పెద్ద ఎత్తున మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలోనే కూంబింగ్ చేపడుతున్న భద్రతా దళాలకు మావోయిస్టులు ఎదురుపడటం వల్ల కాల్పులు మొదలైనట్లు సంబంధిత అధికారులు చెప్పారు. పిడియా అడవిలో మావోయిస్టులు ఉన్నట్లు భద్రతా బలగాలకు సమాచారం అందడంతో దంతెవాడ, బీజాపూర్ జిల్లాలోని సీఆర్‌పీఎఫ్, డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. సుమారు 900 మందికిపైగా సైనికులు, మావోయిస్టులను చుట్టుముట్టినట్టు అధికారులు చెబుతున్నారు. ఇందులో మావోయిస్టు అగ్రనేతలు లింగా, పాపారావు కూడా ఉన్నట్లు భావిస్తున్నారు. ఇటీవల ఏప్రిల్ 30న నారాయణ్‌పుర్, కాంకేర్ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో 10 మంది మరణించిన సంగతి తెలిసిందే. శుక్రవారం నాటి ఘటనతో బస్తర్ ప్రాంతంలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో 103 మంది మావోయిస్టులు చనిపోయారు. అయితే భద్రతా బలగాలు చెబుతున్నట్టుగా ఇవేమీ ఎదురుకాల్పులు కావని, వేటాడి చంపేస్తున్న ప్రభుత్వ హత్యలని పౌర సంఘాల నాయకులు, మానవ హక్కుల నేతలు ఆరోపిస్తున్నారు.

మటన్, మంగళసూత్రాలే మీ ప్రచారాస్త్రాలా?

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉందన్న విషయాన్ని ప్రధాని గుర్తించాలని ఆయన కోరారు. దేశాభివృద్ధిని మోడీ గాలికొదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని ప్రతీ పేద మహిళకు రూ.లక్ష ఆర్థికసాయం అందజేస్తామని పునరుద్ఘాటించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి రావడంతోనే రైతుల పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తామన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రాష్ట్రంలో మిగతా పథకాలన్నింటినీ అమలు చేస్తామని వాగ్దానం చేశారు. ఇప్పటికైనా బీజేపీ నేతలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోపై మాట్లాడాలని సవాల్ విసిరారు. ఇందిరాగాంధీ భూ సంస్కరణలు చేపట్టారనీ, బ్యాంకులను జాతీయం చేశారని తెలిపారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వంలోని ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేసి, తదనుగుణంగా రిజర్వేషన్లను నిర్ణయిస్తామన్నారు. ఐఏఎస్, ఐపీఎస్,ఐఎఫ్ఎస్‌ల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలు చాలా తక్కువగా ఉన్నారంటూ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కేంద్ర ప్రభుత్వం హైదారాబాద్‌ను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. హైదారాబాద్, బెంగళూరు, ముంబాయికి రావాల్సిన పెట్టుబడిదారులను బెదిరించి గుజరాత్ రాష్ట్రానికి తరలించారని ఈ సందర్భంగా ఖర్గే ఆరోపించారు. 'పువ్వులు పొద్దున పూస్తాయి. సాయంత్రం అవి (బీజేపీ గుర్తు కమలం పువ్వు) వాడిపోతాయి. చెయ్యి ఎప్పుడు మీతోనే ఉంటుంది. మోడీ చెప్పే అబద్ధాలను నమ్మి ఓట్లు వేస్తే మోసపోతారు' అని హెచ్చరించారు. ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై కర్నాటక ప్రభుత్వం సిట్ బృందాన్ని ఏర్పాటు చేసిందనీ ఆ నివేదిక రాగానే ఆయనపై చర్యలు తీసుకుంటుందని వివరించారు. తన అల్లుడిపై వచ్చిన రూ. 500 కోట్ల ఆరోపణలపై స్పందిస్తూ విచారణ జరిపించి దోషిగా తేలితే శిక్ష వేయాలని సూచించారు.

వాళ్లు గెలిస్తే దేశం నాశనమే

(మొదటిపేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. పెట్ట రాములు అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర కమిటీ సభ్యులు టి.స్కైలాబ్ బాబు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, నాయకులు జి.శ్రీనివాసచారి, డోడ యాదిరెడ్డి, దొంతగాని పెద్దులు, తుమ్మల నర్సిరెడ్డి, స్థానిక ఎంపీటీసీ సభ్యులు మద్రి వసంత, ఖమ్మం జిల్లా నాయకులు సత్యనారాయణ, డీవైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రాపర్తి వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్ కేసిరెడ్డి యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ దొంగ మాటలు నమ్మొద్దు

సీఎం రేవంత్ రెడ్డివి జూటా మాటలు

- వినోదన్నను గెలిపిస్తే పార్లమెంట్‌లో గళమెత్తే గొంతుకవుతాడు
- తెలంగాణను ఆంధ్రాలో కలిపే కుట్ర చేస్తున్న చంద్రబాబు, రేవంత్ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మార్పు తెస్తామంటే ప్రజలు నమ్మి ఆగమయ్యారని, మరోసారి బీజేపీ, కాంగ్రెస్‌ల దొంగ మాటలు నమ్మి మోసపోవద్దని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో చేపట్టిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎగనామం పెడుతోంద న్నారు. కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి బంద్ అయ్యాయని, ఇస్తామన్న తులం బంగారం ఏమైందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 24 గంటల కరెంటు వచ్చేదని, కాంగ్రెస్ వచ్చాక కరెంటు కోతలతో మోటార్లు కాలుతున్నాయని ఆరోపించారు. ఊర్లలో సాగు, తాగునీటికి కష్టాలు వచ్చాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో సిమెంట్, స్టీల్‌తో పాటు నిత్యావసర ధరలూ పెరిగాయని విమర్శించారు. కాంగ్రెస్ వంద రూపాయల బాండ్ పేపర్లు బౌన్స్ అయ్యాయని, ఇప్పుడు మళ్లీ సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్లపై ఒట్లు వేసుడు మొదలుపెట్టాడని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి.. నూట యాభై రోజులైనా అమలు చేయకుండా చేతులెత్తేసిందని విమర్శించారు. డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ మాట మార్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు అడగటానికి వస్తే.. మహాలక్ష్మి కింద ఇస్తామన్న రూ.2500, రూ. 4000 పెన్షన్ ఇచ్చాకనే ఓట్లు అడగటానికి రావాలని చెప్పాలని ప్రజలకు సూచించారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తోందన్నారు. తప్పిపోయి మళ్లీ కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే దొంగలకు సద్దికట్టినట్టవుతుందన్నారు. ఆంధ్రాలో చంద్రబాబు, తెలంగాణలో రేవంత్ రెడ్డి కలిసి మళ్లీ తెలంగాణను ఆంధ్రాలో కలిపే కుట్ర చేస్తున్నారన్నారు. నదుల అనుసంధానం పేరుతో కేంద్రం ప్రభుత్వం కుట్ర రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు అన్ని వర్గాలను మోసం చేశాయని, వినోదన్నను గెలిపిస్తే పార్లమెంట్‌లో గళమెత్తే గొంతుకవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత, పట్టణ అధ్యక్షులు అన్వర్, మండల అధ్యక్షులు గంగం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మెన్ తిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

విషబీజాలు నాటుతున్న కాషాయ పార్టీ

కుల,మతాల మధ్య చిచ్చుపెట్టి నెగ్గే కుట్ర

- బీజేపీ మళ్లీ వస్తే శాంతిభద్రతలకు ముప్పు
- ఆ పార్టీ విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం
- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే ప్రస్తుత ఎన్నికలు
- రాజ్యాంగాన్ని తెచ్చిందీ..పరిరక్షించేదీ కాంగ్రెస్సే : మీట్ ది ప్రెస్ లో సీఎం రేవంత్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే శాంతిభద్రతలకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మతాలు, కులాలు, భాషలు, ఆహారపు అలవాట్ల పేరిట అది ప్రజల మధ్య విషబీజాలు నాటుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పార్టీ మరోసారి కేంద్రంలో గద్దెనెక్కితే రాజ్యాంగాన్ని మారుస్తుంది, రిజర్వేషన్లను రద్దు చేస్తుందని తెలిపారు. అందువల్ల ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని గద్దె దించాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న విధానాలు, ప్రధాని మోడీ నిరంకుశ వైఖరిపై సీఎం ఈ సందర్భంగా తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాషాయ పార్టీ ఏలుబడిలో దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాలను ఆయన ఈ సందర్భంగా ఏకరువు పెట్టారు.

దేశంలో ఇప్పటి వరకు జరిగిన 17 పార్లమెంటు ఎన్నికలు అభివద్ధి, సంక్షేమం కోసం జరిగితే, ప్రస్తుత ఎలక్షన్లు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జరుగుతున్నాయని తెలిపారు. 1925లో ఏర్పాటైన ఆర్ఎస్ఎస్ భావజాలాన్నిదాని రాజకీయ విభాగం బీజేపీ అమలు చేస్తున్నదని వివరించారు. ఇక ఆర్ఎస్ఎస్ భావజాలంలో మిగిలింది రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లను రద్దు చేయడమేనని చెప్పారు. వందేండ్లలో అంటే 2025 నాటికి భారతదేశాన్ని హిందూ రాజ్యంగా ప్రకటించడమే దాని లక్ష్యమని పేర్కొన్నారు. అందుకే గత ఎన్నికలకు, ప్రస్తుత ఎన్నికలు ఎంతో భిన్నమైనవని తెలిపారు.

దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన కాంగ్రెస్, అందరికి ఉపయోగపడే రాజ్యాంగాన్ని తీసుకు వచ్చిందని సీఎం ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ పార్టీగా దాన్ని కాపాడుకుంటామని తెలిపారు. ఆ రాజ్యాంగమే దేశానికి భగవద్గీత, ఖురాన్, బైబిల్ అని

> **ఎన్నికల్లో రాజకీయ పార్టీలు పెట్టే ఖర్చులపై కమిషన్ వేసి విచారణ జరిపే ధైర్యం ప్రధాని మోడీకి ఉందా? బీజేపీ చేస్తున్న ఆర్భాటపు ప్రచారానికి నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయి? మహబూబ్ నగర్ ప్రచార సభలో దొంగలను పక్కన కూర్చోబెట్టుకున్న మోడీ.. నాపై చేసే ఆరోపణలు చెల్లబోవు.**

వ్యాఖ్యానించారు. బీజేపీ కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలుగుతందని హెచ్చరించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో శాంతిభద్రతల కరువై పెట్టుబడులు రావడం లేదని గుర్తుచేశారు.తెలంగాణలో బీజేపీకి ఒక్క సీటు కూడా ఇవ్వొద్దనీ, ఆ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కకుండా చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ఆరు స్థానాల్లో డిపాజిట్ కోల్పోనుందని రేవంత్ జోస్యం చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ పాలనకు భిన్నంగా కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రయోజనాలను కాపాడుతుందని హామీ ఇచ్చారు.

బీజేపీ వన్ నేషన్ నినాదాలు, వ్యక్తి కేంద్రంగా జరుగుతున్న పాలన కారణంగా దక్షిణాది రాష్ట్రాలు, ప్రజలు నష్టపోతున్నారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలించిన కాలంలో అన్ని వర్గాలు, అన్ని రాష్ట్రాలకు ఆర్థికంగా, రాజకీయంగా సమతుల్యతతో కూడిన న్యాయం చేసిందని ఉదహరించారు. సైద్ధాంతికంగా, పాలనపరంగా విబేధాలున్నప్పటికీ తెలుగుదేశం, కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలించిన దాదాపు 30 ఏండ్ల కాలంలో హైదరాబాద్ కు పెట్టుబడులు పెద్ద ఎత్తున వచ్చాయని చెప్పారు. అందుకు భిన్నంగా బీజేపీ అభివృద్ధి నిరోధక మధ్యయుగాల పాలనను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎన్నికలు, ఎన్నికల్లో రాజకీయ పార్టీల ఖర్చులు పెట్టే దానిపై కమిషన్ వేసి విచారణ జరపాలని ఆయన ప్రధాని మోడీకి ఈ సందర్భంగా సవాల్ విసిరారు. బీజేపీ చేస్తున్న ఆర్భాటపు ప్రచారానికి నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయనీ ప్రశ్నించారు?. మహబూబ్ నగర్ ప్రచార సభలో దొంగలను తన పక్కన కూర్చోబెట్టుకున్న మోడీ తనపై చేసే ఆరోపణలు చెల్లబోవని కొట్టిపారేశారు. కేసీఆర్ తమకు స్థానిక ప్రత్యర్థి అనీ, బీజేపీ ఈ రాష్ట్రానికి విజిటింగ్ ప్రొఫెసర్ లాంటిదని ఎద్దేవా చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో దేశాన్ని విచ్ఛిన్నం చేసే విధంగా తాను వ్యాఖ్యానించినట్టు పేర్కొన్న కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తనపై క్రిమినల్ ఫిర్యాదు చేసిందని తెలిపారు. ఈ రకంగా బీజేపీ వ్యవస్థలను ఎంతగానో దుర్వినియోగం చేస్తోందని సీఎం వాపోయారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు, అన్ని వర్గాల ప్రయోజనాల కోసం మేధావులు, ప్రజలు కాంగ్రెస్‌తో కలిసి రావాలని రేవంత్ పిలుపునిచ్చారు.

పావులుగా ఈడీ,సీబీఐ,ఐటీ సంస్థలు

- బీజేపీ పాలనలో దర్యాప్తు సంస్థల దుర్వినియోగం : మంత్రి ఉత్తమ్ విమర్శ
- మీడియా సంస్థలనూ బెదిరించారని వ్యాఖ్య



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని రాష్ట్ర సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గత పదేండ్లుగా ఎంపీలకు నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్ర వారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు నిర్వహించిన మీట్ ది ప్రెస్‌కు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆధారాలు, చార్జిషీట్, విచారణ లేకుండానే ప్రతిపక్ష నేతలు జైల్లో పెడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రులు, మంత్రుల స్థాయి పరిస్థితే ఇలా ఉంటే, సామాన్యులకు దిక్కెవరని ప్రశ్నించారు. విపక్షాలనే కాకుండా మీడియా సంస్థలు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించినా, నిలదీసినా ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలను ఉసిగొల్పి బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షాత్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ప్రెస్‌మీట్ పెట్టి పరిస్థితి ఎలా ఉందో వివరించారని తెలిపారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం, వాక్‌స్వాతంత్య్రం దెబ్బతిన్నాయని చెప్పారు. ఆర్థిక విధానాల్లోనూ మోడీ సర్కారు విఫలమైంద న్నారు. 70 ఏండ్లల్లో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం 40 శాతానికి పెరిగిందని గుర్తు చేశారు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో పేదలు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్నారనీ, కానీ వారు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా నల్లసాగు చట్టాలు తెచ్చారని అభిప్రాయపడ్డారు. కొన్ని నెలలపాటు రైతులు తీవ్ర ఆందోళన చేయడమేగాక, అనేక మంది రైతులు తమ ప్రాణాలను బలిదానం చేశాకే వాటిని రద్దు చేశారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా, భర్తీ చేయకుండా బీజేపీ నిరుద్యోగులకు అన్యాయం చేసిందని తెలిపారు. అగ్నివీర్ పథకం దేశ రక్షణకు ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. గతంలో ఏ ప్రధాని కూడా మోడీలా దిగజారి మాట్లాడలేదని అభిప్రాయపడ్డారు. పదేండ్లల్లో ఏం చేశారో చెప్పడం లేదనీ, మళ్లీ గెలిస్తే ఏం చేస్తారో కూడా చెప్పకుండా ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావాలని చూస్తున్నారని అన్నారు. మోడీ రాష్ట్రాలకు ఇచ్చిందేమీ లేదన్నారు. తెలంగాణ, ఏపీ మధ్య బుల్లెట్ రైలు ఉండాలని కేంద్రాన్ని ఎన్నోసార్లు కోరినా మోడీ సర్కారు పట్టించుకోలేదని తెలిపారు. బీజేపీ నేతలకు తెలంగాణలో ఓట్లు అడిగే అర్హత కూడా లేదని వ్యాఖ్యానించారు.

నవచిత్రం

సరికొత్త లవ్‌స్టోరీ



మాధవ్, సిమ్రాన్ శర్మ

రవితేజ వారసుడు మాధవ్ హీరోగా నటిస్తున్న సినిమా 'మిస్టర్ ఇడియట్'. సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని జేజేఆర్ ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై యలమంచి రాణి సమర్పణలో జేజేఆర్ రవిచంద్ నిర్మిస్తున్నారు. 'పెళ్లి సందడి' చిత్రంతో హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. శుక్రవారం ఈ చిత్ర టీజర్‌ను రవితేజ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు.'ధృవ ఫ్యాషన్ డిజైనింగ్ కాలేజ్‌లో చదివే సత్య (హీరోయిన్ సిమ్రాన్ శర్మ) కాలేజ్ టాపర్. హీరో (మాధవ్). సత్యను 'స' గుణింతంతో పిలుస్తూ సరదాగా టీజ్ చేస్తుంటాడు. హీరోయిన్‌ను హీరో 'స' గుణింతంతో ఎందుకు పిలుస్తున్నాడు? అల్లరిగా సాగే వీరి స్నేహం ప్రేమగా ఎలా మారింది ? అనేది టీజర్‌లో ఇంట్రెస్టింగ్‌గా చూపించారు. మాధవ్ రవితేజలా ఎనర్జిటిక్‌గా కనిపించాడు. ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది.


ఆడపిల్ల విలువ తెలిపే సినిమా

భాస్కర గ్రూప్ ఆఫ్ మీడియా బ్యానర్ పై భాస్కర్ యాదవ్ దాసరి దర్శకత్వం వహిస్తూ నిర్మించిన చిత్రం 'చిట్టి పొట్టి'. రామ్ మిట్టకంటి, పవిత్ర, కస్వి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అన్నా చెల్లెళ్ళ అనుబంధంతో నడిచే ఈ సినిమాలో తెలుగుదనం, భావోద్వేగాలు, ఆప్యాయతలు, అనురాగాలు ఉంటాయి. మూడు తరాలలో చెల్లెలుగా, మేనత్తలుగా, బామ్మగా ఒక అడబిడ్డకి పుట్టింటి పైన ఉన్న ప్రేమ, మమకారంను తెలిపే చిత్రం. ప్రతి ఇంట్లో ఉండే ఆడపిల్ల విలువ తెలియజేసే సినిమా ఇది. టైటిల్, మోషన్ పోస్టర్‌కు చక్కటి ఆదరణ లభించింది. ఫ్యామిలీ ఎమోషన్స్‌తో ఉన్న ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుందని దర్శక, నిర్మాత భాస్కర్ యాదవ్ దాసరి తెలిపారు.
ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం, నిర్మాత: భాస్కర్ యాదవ్ దాసరి, సంగీతం: శ్రీ వెంకట్, ఎడిటర్: బాలకృష్ణ బోయ, కెమెరా: మల్హర్భట్ జోషి.



పవిత్ర, రామ్ మిట్టకంటి

లంకల రత్న విశ్వరూపం



విశ్వక్ సేన్

విశ్వక్ సేన్ నటిస్తున్న మరో విభిన్న చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'. కృష్ణ చైతన్య దర్శకుడు. యువన్ శంకర్ రాజా సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే, ఈ చిత్రం నుండి విడుదలైన 'సుట్టంలా సూసి' పాట యూట్యూబ్‌లో 50 మిలియన్లకు పైగా వీక్షణలతో సంచలనం సృష్టించింది.
అలాగే 'మోత' మాస్‌ని ఉర్రూతలూగిస్తోంది. ఆ చార్ట్‌బస్టర్ల తర్వాత మేకర్స్ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' నుంచి 'బ్యాడ్' థీమ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ గీతం చిత్రంలోని చీకటి ప్రపంచాన్ని, అందులోని పాత్రలను పరిచయం చేస్తూ సాగింది. 'లంకల రత్న'గా విశ్వక్‌సేన్ పాత్ర తీరుని తెలియజేస్తూ సాగిన ఈ గీతంలోని సాహిత్యం అద్భుతంగా ఉంది.
బలమైన పదాలతో, లోతైన భావాలను పలికిస్తూ కళ్యాణ్ చక్రవర్తి అందించిన సాహిత్యం కట్టిపడేసింది. ముఖ్యంగా రచయిత-దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలం నుంచి జాలువారిన సాకి.. ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ సినిమాకి వెంకట్ ఉప్పుటూరి, గోపీ చంద్ ఇన్నమూరి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.
నేహా శెట్టి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో అంజలి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈనెల 31న భిన్న కథ, కథనంతో రాబోతున్న ఈ సినిమా విజయం ఖాయమని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.



యాక్షన్ సైంటిఫిక్ థ్రిల్లర్ మాత్రు

సుగి విజయ్, రూపాలిభూషణ్ హీరో, హీరోయిన్స్‌గా, శ్రీకాంత్ (శ్రీరామ్) ప్రధాన పాత్రలో జాన్ జక్కీ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ సైంటిఫిక్ థ్రిల్లర్ 'మాత్రు'. శ్రీపద్మినీ సినిమాస్ బ్యానర్ పై బి.శివప్రసాద్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని రైటర్ విజయేంద్ర ప్రసాద్ లాంచ్ చేసి, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరి ప్రసాద్ పాల్గొని చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.
షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేస్తున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమౌతోంది. త్వరలోనే మేకర్స్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయనున్నారు.
రవి కాలే, పృధ్వీ రాజ్, అలీ, దేవి ప్రసాద్, ఆమని, నందిని రాయ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: జాన్ జక్కీ, నిర్మాత: బి.శివప్రసాద్, సంగీతం: శేఖర్ చంద్ర, డీవోపీ: రాహుల్ శ్రీవాస్తవ్, ఎడిటర్: సత్యనారాయణ, ఫైట్స్: నందు మాస్టర్.

ఆటలు

ఐపీఎల్‌లో నేడు
కోల్‌కత X ముంబయి
వేదిక : కోల్‌కత , రా॥ 7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..

గిల్, సాయి శతకాలు

- చెన్నైపై గుజరాత్ ఘన విజయం
- గుజరాత్ 231/3, చెన్నై 196/8



నవతెలంగాణ-అహ్మదాబాద్

ఐపీఎల్ 17 ప్లే ఆఫ్స్ రేసులో చెన్నై సూపర్‌కింగ్స్‌కు ఎదురుదెబ్బ. కీలక మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో 35 పరుగుల తేడాతో చెన్నై ఓటమి పాలైంది. 231 పరుగుల ఛేదనలో సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 196 పరుగులే చేసింది. డార్లీ మిచెల్ (63), మోయిన్ అలీ (56) అర్థ సెంచరీలో మెరిసినా.. రహానె (1), రచిన్ (1), రుతురాజ్ (0) వైఫల్యం ఛేదనపై ప్రభావం చూపించింది. శివం దూబె (21), జడేజా (18), ధోని (26 నాటౌట్) ఓటమి అంతరాన్ని కుదించారు.

తొలుత, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (104, 55 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్స్‌లు), సాయి సుదర్శన్ (103, 51 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్స్‌లు) సెంచరీలతో కదం తొక్కగా గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 3 వికెట్లకు 231 పరుగుల భారీ స్కోరు సాధించింది.

శతక మోత : టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన గుజరాత్ ఆరు ఓవర్లలో 58 పరుగులే చేసింది. ఓపెనర్లు ఇద్దరూ క్రీజులో నిలిచినా.. టైటాన్స్ ఆశించిన వేగం అందుకోలేదు. కానీ ఒక్కసారి క్రీజులో కుదురుకున్నాక ఓపెనర్లు ఇద్దరూ చెలరేగారు. సాయి సుదర్శన్ ఓ ఫోర్, మూడు సిక్సర్లతో 32 బంతుల్లో అర్ధ సెంచరీ బాదగా.. గిల్ ఐదు ఫోర్లు, మూడు సిక్సర్లతో 25 బంతుల్లోనే ఆ ఘనత అందుకున్నాడు. గిల్ 50 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్సర్లతో సెంచరీ నమోదు చేయగా.. సాయి సుదర్శన్ సైతం 50 బంతుల్లోనే ఐదు ఫోర్లు, ఏడు సిక్సర్లతో శతకం సాధించాడు. ఆఖర్లో గిల్, సాయి నిష్క్రమించినా టైటాన్స్ అప్పటికే భారీ స్కోరు ఖాయం చేసుకుంది. డెవిడ్ మిల్లర్ (16 నాటౌట్) రాణించాడు.

ఎప్పుడూ నిరాకరించలేదు

శాంపిల్‌పై బజరంగ్ పూనియా



న్యూఢిల్లీ : భారత రెజ్లింగ్‌లో మరో వివాదం తెరపైకి వచ్చింది. అగ్రశ్రేణి మల్లయోధుడు బజరంగ్ పూనియాపై నాడా (నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ) నిషేధం విధించగా.. ఆ తర్వాత యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యుడబ్ల్యూడబ్ల్యూ) సైతం అదే బాటలో నడిచింది. ఒలింపిక్ క్వాలిఫయర్స్ సమయంలో నాడా అధికారులకు మూత్ర నమూనాలు అందించేందుకు బజరంగ్ పూనియా నిరాకరించినట్టు ప్రధాన ఆరోపణ. నాడా నిబంధనల ప్రకారం శాంపిల్స్ నిరాకరిస్తే నిషేధం విధిస్తారు. తాజాగా ఈ అంశంపై బజరంగ్ పూనియా స్పందించారు. శాంపిల్ ఇవ్వడానికి ఎన్నడూ నిరాకరించలేదని సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. నాడా అధికారులే ప్రోటోకాల్ పాటించకుండా, ప్రామాణిక కిట్లు లేకుండా శాంపిల్ కోసం ఇబ్బంది పెట్టారని బజరంగ్ పూనియా ఆరోపించాడు. 'నేను ఏ దశలోనూ శాంపిల్ ఇచ్చేందుకు నిరాకరించలేదు. మార్చి 10, 2024న నాడా అధికారులు నా దగ్గరకు వచ్చారు. గతంలో ఓసారి ఎక్స్‌పైరీ కిట్‌తో పరీక్ష చేశారు. దీంతో ఈసారి శాంపిల్ సేకరణకు ప్రామాణిక కిట్లు ఉన్నాయా లేదా అని వాకబు చేశాను. రూల్స్ ప్రకారం మూడు కిట్లు ఉండాలి. కానీ ఒక్క కిట్ తీసుకొచ్చి శాంపిల్ ఇవ్వమని అడిగారు. దీనిపై నేను నాడా అధికారులకు ఫిర్యాదు చేశాను. నాడా నుంచి వివరణ సైతం కోరాను. నాకు ఎటువంటి సమాచారం, వివరణ ఇవ్వకుండా.. నేరుగా సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నారు. క్వాలిఫయర్స్‌లో సెమీఫైనల్ బౌట్ తర్వాత సైతం నేను అక్కడే ఉన్నాను. 3, 4వ స్థానం కోసం జరిగే బౌట్ కోసం ఎదురుచూశాను. కానీ నాడా అధికారులు అప్పుడే వెళ్లిపోయారు. నా బౌట్ ముగిసిన గంట తర్వాత కూడా నేను వేదిక వద్దే ఉన్నాను. శాంపిల్ ఇవ్వడానికి నిరాకరించినట్టు ఎటువంటి ఆధారాలు లేవు' బజరంగ్ పూనియా తెలిపారు. ఏప్రిల్ 23న బజరంగ్‌పై నాడా వేటు వేయగా.. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు బజరంగ్‌పై నిషేధం వేసింది. బజరంగ్ పూనియా తరపున కౌన్సిల్ మంగళవారం నాడా నోటీసుకు సమాధానం ఇచ్చారు. దీనిపై నాడా విచారణ చేపట్టనుంది. ఆ తర్వాత నాడా క్రమశిక్షణ సంఘం విచారణ జరుగుతుంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడిద్దాం

- టాప్ర రాష్ట్ర అధ్యక్షులు నారాయణరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలంటూ ఎన్నిసార్లు విన్నపాలు చేసినా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పట్టించుకోలేదనీ, వాటిని చెత్తబుట్టలో వేసిందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ల అసోసియేషన్ (టాప్ర) రాష్ట్ర అధ్యక్షులు పి నారాయణరెడ్డి అన్నారు. సమస్యలను పరిష్కరించని బీజేపీని పార్లమెంటు ఎన్నికల్లో ఓడిద్దామని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లో టాప్ర రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద వృద్ధులకు కూడా నెలకు రూ.మూడు వేల ఆసరా పెన్షన్ వస్తున్నదని చెప్పారు. 20 నుంచి 30 ఏండ్లు ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేసిన ఉద్యోగి వేతనం నుంచి పీఎఫ్ రూపంలో కొంత మినహాయించుకుని నెలకు కనీసం రూ.వెయ్యి పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించారని అన్నారు. కానీ ఈ ఏడాది నుంచి దాన్ని మంజూరు చేయడమంటే కేంద్ర ప్రభుత్వం సాచివేత ధోరణిని అవలంబిస్తోందని విమర్శించారు. ఈపీఎస్ పెన్షనర్లకు కరువు భత్యంతో కూడిన కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలు, సింగరేణి పెన్షనర్లకు రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పట్టించుకోని బీజేపీకి వ్యతిరేకంగా ఓటేయాలని పిలుపునిచ్చారు. ఆ పార్టీని ఓడించాలని కోరుతూ కరపత్రాన్ని వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టాప్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎం నరహరి, ఎం జనార్ధన్‌రెడ్డి, ఎల్ అరుణ, సెక్రెటరీ జనరల్స్ టి సీతారాం, కె నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, శంకర్‌రావు, జి అశోక్, కె రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై జస్టిస్ ఘోష్ అధ్యయనం

- సాంకేతిక అంశాలపై చర్చ
- నేడూ కొనసాగనున్న భేటీ
- కేసీఆర్, హరీశ్‌కు త్వరలో నోటీసులు ?

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బ్యారేజీపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) ఇచ్చిన నివేదికపై న్యాయ విచారణ కమిషన్ అధ్యయనం కొనసాగుతున్నది. జస్టిస్ పినాకిని చంద్రఘోష్ శుక్రవారం హైదరాబాద్‌లోని బీఆర్‌ఆర్‌కే భవన్‌లోని కమిషన్ కార్యాలయంలో అధికారులతో భేటీ రెండో రోజూ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టుపై ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. జలాశయాలు, ప్రాజెక్టులకు ఉన్న తేడాల గురించి అధికారులతో చర్చించినట్టు తెలిసింది. సాంకేతిక అంశాలు, అర్థంకాని పదాలకు సంబంధించి ఇటీవల నియమించిన ఇంటర్నల్ కమిటీ సభ్యులతో మాట్లాడారు. వివరణ తీసుకున్నారు. మేడిగడ్డతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి టెక్నికల్ అంశాలనూ జస్టిస్ ఘోష్ అడిగి తెలుసుకున్నట్టు సమాచారం. ఇదిలావుండగా ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి బాధ్యులను గుర్తించే కార్యక్రమం చురుగ్గా సాగుతున్నట్టు తెలిసింది. అధికారులతోపాటు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులను సైతం విచారణకు పిలవనున్నారు. ఈ మేరకు కమిషన్ అంతర్గత వ్యవహారాలను వేగంగా చేపట్టేందుకు వీలుగా బాధ్యతలను విభజించినట్టు సమాచారం. లోక్‌సభ ఎన్నికల తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు నోటీసులు ఇవ్వనున్నారనే ప్రచారం జరుగుతున్నది. ఇదమిద్దంగా కచ్చితమైన తేదీలు ఖరారు కానప్పటికీ, ప్రాజెక్టులో కీలకంగా వ్యవహరించిన వారందరినీ పిలిచి విచారించనున్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్‌కు జూన్ 31లోగా నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ఈనెలాఖరు వరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గురించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తారు. వినతులు, ఫిర్యాదులను పరిశీలిస్తారు. అనంతరం అధికారులు, కాంట్రాక్టు సంస్థ బాధ్యులు, ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధులను విచారణకు రమ్మనే అవకాశం ఉన్నట్టు తెలిసింది.

పోలింగ్ శాతంపై సుప్రీంలో పిటీషన్

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల్లో తొలి మూడు దశలకు సంబంధించిన తుది పోలింగ్ శాతాన్ని ప్రకటించడంలో జాప్యాన్ని ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో శుక్రవారం పిటీషన్ దాఖలయింది. న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, నెహ రతి, చార్లీ డిసౌజలకు చెందిన అసోసియేషన్ ఫర్ డెమెక్రటిక్ వేసిన ఈ పిటీషన్ పోలింగ్ శాతాన్ని ప్రకటించడంలో జాప్యాన్ని ప్రశ్నిచండంతోపాటు ఎన్నికల కమిషన్ ప్రారంభంలో ప్రకటించిన శాతాలతో పోలిస్తే తుది శాతాలు భారీగా పెరగడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఎన్నికల కమిషన్ ఇచ్చిన సమాచారంపై ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారని తెలిపింది.

నరేంద్ర దబోల్కర్ హత్య కేసులో..

- ఇద్దరిని దోషులుగా నిర్ధారించిన కోర్టు : మరో ముగ్గురు నిర్దోషులుగా విడుదల

పూనె : హేతువాది నరేంద్ర దబోల్కర్ హత్య కేసులో ఇద్దరు నిందితులను దోషులుగా పూనె కోర్టు నిర్ధారించింది. వీరికి యావజ్జీవ శిక్ష విధించడంతో పాటూ రూ.5లక్షల జరిమానా కూడా విధించింది. మరో ముగ్గురు నిందితులను నిర్దోషులుగా విడిచిపెట్టింది. విడుదలైన వారిలో డాక్టర్ వీరేంద్ర సింగ్ తవాడె, విక్రమ్ భావె, సంజీవ్ పునాల్కర్‌లు వున్నారు. నరేంద్ర దబోల్కర్ కుమారుడు డాక్టర్ హమీద్ దబోల్కర్ ఈ తీర్పుపై వ్యాఖ్యానిస్తూ, నిర్దోషులుగా విడుదలైన నిందితులు అలా వుండకూడదని అన్నారు. కాల్పులు జరిపిన నిందితులను పట్టుకున్నారు, కానీ ఈ హేయమైన కార్యకలాపాల వెనుక గల సూత్రధారులను కూడా శిక్షించాల్సిన అవసరం వుందని అన్నారు. వారిని విడిచిపెట్టకూడదని అన్నారు. న్యాయం కోసం ఈ విషయాన్ని సుప్రీం కోర్టుకు తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు చెప్పారు. తదనంతర కాలంలో గోవింద్ పన్సారే, ఎం.ఎం.కల్బుర్గి, గౌరి లంకేష్ హత్యలతో ఈ కేసులన్నింటిలోనూ ప్రమాదకరమైన సంబంధాలు బయటపడ్డాయి, అంటే అనేక కేసులకు సంబంధించి విస్తృతమైన కుట్ర వుందని అర్థమవుతోంది. ఈ కేసులన్నింటిలోనూ ఒక ఉమ్మడి అంశం ఏమిటంటే దర్యాప్తు సంస్థలు చెబుతున్న విషయాలన్నీ ఒకేలా వుండడం, ఈ కేసులన్నింటిలోనూ కుట్రదారుడు పట్టుబడేవరకు హేతుబద్ధంగా ఆలోచించేవారి భద్రత ప్రమాదంలోనే వుంటుంది. పథకం ప్రకారం జరుగుతున్న ఈ హత్యలకు జవాబుదారీతనం కోసం పట్టుబడతామని, సూత్రధారులను విచారించాలని ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు.

ముస్లింలే టార్గెట్..!

పాత డేటాకు కొత్తగా రంగులద్ది మోడీ రాజకీయం



- పీఎం-ఈఏసీ నివేదికపై నిపుణులు, మేధావులు
- 1950 నుంచి అన్ని మతాల జనాభా పెరిగింది
- మైనారిటీల జనాభానే పెరిగిందన్న వాదన సరికాదు
- ఎన్నికల ముందే ఇలాంటి గణాంకాలు దేనికని ప్రశ్న

దేశంలో హిందువుల జనాభా తగ్గిందనీ, మైనారిటీల జనాభా పెరిగిందని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి (పీఎం-ఈఏసీ) నుంచి వచ్చిన నివేదిక ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతున్నది. ఎన్నికల ముందు ఇలాంటి గణాంకాలు రావటానికి గల కారణాన్ని మేధావులు, సామాజిక కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. పాత డేటాను ఉపయోగించి ఒక కొత్త కోణంలో గణాంకాలను తయారు చేశారని కొందరు విశ్లేషకులు చెప్తున్నారు. 1950 నుంచి 2015 మధ్య భారతదేశ జనాభాలో మైనారిటీల వాటా పెరిగిందనీ, హిందూ జనాభా వాటా తగ్గిందని సదరు నివేదిక హైలెట్ చేసిన విషయం విదితమే. అయితే, భారత్‌లోని అన్ని మత సమూహాల జనాభా 1950-2011 నుంచి పెరుగుతూనే ఉన్నదని నిపుణులు, విశ్లేషకులు అంటున్నారు.

న్యూఢిల్లీ : ప్రస్తుతం దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. బీజేపీ బహిరంగంగా ముస్లిం వ్యతిరేక ప్రచారాన్ని నిర్వహిస్తున్నది. వారిని భయపెట్టే పనిలో నిమగ్నమై ఉన్నది. ఇలాంటి తరుణంలో ఈ నివేదిక సమాచారం వెల్లడికావటం తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతుంది. మీడియాలోని కొన్ని విభాగాలలో దీనిని ఉదహరించిన విధానం బీజేపీ చేస్తున్న తప్పుడు కథనాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే మరో ప్రయత్నంగా కనిపిస్తుంది. గత నెలలో జరిగిన రాజకీయ ర్యాలీలో స్వయంగా ప్రధాని మోడీ ముస్లింలను 'ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉన్నవారు' అని ప్రస్తావించారు. గతంలో బీజేపీ నేతలు ఉపయోగించిన దూషణలనే ఆయన పునరావృతం చేశారు" అని నిపుణులు, మేధావులు అంటున్నారు. బీజేపీ తన రాజకీయ లబ్ది కోసం ఎంతకైనా వెళ్తుందనీ, అందులో భాగమే పీఎంఈఏసీ నివేదిక అని వారు ఆరోపిస్తున్నారు.

పీఎం-ఈఏసీ ఉదహరించిన పాత జనాభా గణన డేటాను పరిశీలిస్తే.. ఉత్తర భారతదేశంలో 'హిందువులు', 'ముస్లిం' వృద్ధి రేట్లు చాలా ఎక్కువగా ఉన్నాయని తెలుస్తున్నది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఏడాది తన మధ్యంతర బడ్జెట్ ప్రసంగంలో దీనిపై ఒక కమిటీని ఏర్పాటు చేయడం గురించి మాట్లాడారు. "వేగవంతమైన జనాభా పెరుగుదల, జనాభా మార్పుల నుంచి ఉత్పన్నమయ్యే సవాళ్లను లోతుగా పరిశీలించటానికి ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తుంది. 'వికసిత్ భారత్' లక్ష్యానికి సంబంధించి ఈ సవాళ్లను సమగ్రంగా పరిష్కరించటానికి కమిటీ సిఫారసులు చేయవలసి ఉంటుంది" అని వివరించారు. అయితే, 2019లో సమర్పించిన ఆర్థిక సర్వే.. జనాభా పెరుగుదలలో తీవ్ర మందగమనం ఉన్నదని చెప్పగా, 2024లో ఆమె బడ్జెట్ ప్రసంగం జనాభా వేగంగా పెరుగుతున్నదని వివరించారు.

అయితే, మే 7న 'మతపరంగా మైనారిటీల వాటా: క్రాస్-కంట్రీ విశ్లేషణ (1950-2015)' పేరుతో విడుదలైన నివేదిక విషయంలో పీఎం-ఈఏసీ సభ్యులు షమిక రవి, ఇతర రచయితలు ఆందోళనను సూచించడానికి ప్రయత్నించారు. "భారత జనాభా లెక్కల ప్రకారం..గత మూడు దశాబ్దాలుగా ముస్లింల దశాబ్ద వృద్ధి రేటు క్షీణిస్తోంది. ప్రత్యేకించి, ముస్లింల దశాబ్ద వృద్ధి రేటు 1981-1991లో 32.9 శాతం నుంచి 2001-2011లో 24.6 శాతానికి తగ్గింది. ఇదే కాలంలో హిందువుల వృద్ధి రేటు 22.7 శాతం నుంచి 16.8 శాతానికి పడిపోయింది.

జనాభా లెక్కల డేటా 1951 నుంచి 2011 వరకు అందుబాటులో ఉన్నది" అని నిపుణులు కొందరు చెప్తున్నారు. ముంబయికి చెందిన ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సైన్సెస్ మాజీ అధిపతి, ప్రముఖ డెమోగ్రాఫర్ కె.ఎస్. జేమ్స్ 1951-61 నుంచి 2001-2011 జనాభా లెక్కల మధ్య భారతదేశంలోని అన్ని మతాలలో ముస్లింలు అత్యధిక జనాభా పెరుగుదలను నమోదు చేశారని జేమ్స్ 2021లో రాసుకొచ్చారు. అయితే, ముస్లిం జనాభా పెరుగుదల రేటు ఏడు శాతం తగ్గగా.. హిందువుల రేటు మూడు శాతం పాయింట్లు మాత్రమే పడిపోయిందని కొందరు నిపుణులు చెప్తున్నారు.

జనాభా గణన ఏది...?

భారత్ 2011 నుంచి జనాభా గణనను నిర్వహించలేదు. కానీ ఇతర విశ్వసనీయ ప్రపంచ సర్వేలు ఇటీవల చైనాను అధిగమించాయని వెల్లడించాయి. ఇప్పుడు ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఉన్నాయని సూచిస్తున్నాయి. భారత్ జనాభా పెరుగుదలలో 'రిప్లేస్‌మెంట్ లెవెల్స్' సాధించింది. ఒక స్త్రీ సగటున 2.1 పిల్లలకు జన్మనిస్తే, దానిని 'రిప్లేస్‌మెంట్ ఫెర్టిలిటీ రేటు'(ఆర్ఎఫ్‌టీ) అంటారు. స్త్రీకి జన్మనిచ్చే పిల్లల సంఖ్యను మొత్తం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) అంటారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్)-5 ప్రకారం భారతదేశ ప్రస్తుత టీఎఫ్ఆర్ 2.0. ఇది భర్తీ సంతానోత్పత్తి రేట్ల ప్రకారం అవసరమైన రీప్లేస్‌మెంట్ లెవెల్స్‌లో భారతదేశాన్ని కొద్దిగా తగ్గించేలా చేస్తుంది.

డాక్టర్‌గా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నమోదు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ డాక్టర్‌గా పేరు నమోదు చేసుకున్నారు. శుక్రవారం హైదరాబాద్ కోఠిలోని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీఎస్ఎంసీ) కార్యాలయానికి ఆయన స్వయంగా వచ్చి డాక్టర్ తన పేరును రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

ఈ సందర్భంగా వెంకట్ కరీంనగర్ చలమడ మెడికల్ కాలేజీ నుంచి 2021లో ఎంబీబీఎస్, 2022లో హౌస్ సర్జన్ పూర్తి చేశారు. టీఎస్ఎంసీ సభ్యులు, పల్మనాలజీ విభాగంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజీవ్ వెంకట్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర శాసనమండలిలో యువ ఎమ్మెల్సీగా బల్మూరి వెంకట్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

'విజ్ఞాన్' కరస్పాండెంట్ కేఎల్ఎన్ గుప్తా మృతి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విజ్ఞాన్ టెక్నో కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ కేఎల్ఎన్ గుప్తా మరణించారు. పార్సీగుట్టతో పాటు పలు ప్రాంతాల్లో ఆయన పాఠశాలలు స్థాపించి పేద విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన చేశారు. గురువారం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో ఆయన్ని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆయన మరణించినట్టు వైద్యులు ధృవీకరించారు.

ఆయన మరణవార్త తెలియగానే పార్సీగుట్టవాసులతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు, విద్యార్థులు తరలివచ్చారు. కన్నీళ్లతో నివాళులు అర్పించారు. పలువురు ప్రముఖులు గుప్తా మరణంపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మురికివాడల పిల్లలకు ఉచితంగా విద్యాబోధన చేస్తూ సేవా దృక్పథంతో గుప్తా పనిచేశారనీ, ఆయన లేనిలోటు తీర్చలేనిదని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మయబ్రహ్మ నర్సింహా నివాళులు అర్పించారు. కుటుంబసభ్యుల్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు.

ఎంపీగా గెలిచి ఏం చేస్తావ్?

- పద్మారావుకు మయబ్రహ్మ ప్రశ్న



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే టీ పద్మారావు ఎంపీగా గెలిచి ఏం చేస్తారో ప్రజలకు చెప్పాలని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మయబ్రహ్మ నర్సింహా నిలదీశారు. ఎమ్మెల్యేగా గెలిచి ఐదు నెలలు కాకముందే, మళ్లీ ఎంపీగా పోటీచేస్తూ నియోజకవర్గ ప్రజల్ని మోసం చేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో ఆయన పోటీ కేవలం బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డికి సహకరించేందుకేననీ, దీనివెనుక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వప్రయోజనాలు ఉన్నాయని ఆరోపించారు.

గతంలో ఎక్కువ మంది బీఆర్ఎస్ ఎంపీలను గెలిపిస్తే, కేంద్రంనుంచి ఏం తెచ్చారని ప్రశ్నించారు. కేంద్రం ఏమీ ఇవ్వలేదని స్వయంగా కేసీఆరే చెప్పుకొచ్చారనీ, అలాంటప్పుడు బీఆర్ఎస్ అభ్యర్థుల్ని ఎందుకు గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపిస్తే, కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యి, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికత్వాన్ని పరిరక్షిస్తారని చెప్పారు.

లేదంటూనే మూడు రాష్ట్రాల్లో కోచ్ ఫ్యాక్టరీలు



కాజీపేటకు మోడీ మొండిచేయి

- చిరకాల కాంక్షను చిదిమేసిన బీజేపీ.. వ్యాగన్‌తో చేతులు దులుపుకున్న కేంద్ర సర్కార్
- వరంగల్‌సభలో పెదవి విప్పని ప్రధాని మోడీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

దేశంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీల అవసరం లేదని 2016లో ఆనాటి కేంద్ర రైల్వే సహాయ మంత్రి మనోజ్‌సింగ్.. ప్రకటన చేసిన అనంతరం మహారాష్ట్ర, గుజరాత్, అసోం రాష్ట్రాల్లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీలను మంజూరు చేయడం గమనార్హం. రాష్ట్రంలో మాత్రం విభజన చట్టంలోని హామీలను ఉల్లంఘించి మరీ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి బదులు వ్యాగన్ కోచ్ ఫ్యాక్టరీ ఇచ్చి మోడీ చేతులు దులుపుకున్నారు. 44 ఏండ్ల కాజీపేట చిరకాల స్వప్నాన్ని చిదిమేసింది బీజేపీ. ప్రధాని మోడీ గుజరాత్‌లో రూ.20 వేల కోట్లతో ఎలక్ట్రిక్ లోకోమోటివ్స్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకొని, కాజీపేటలో మాత్రం రూ.521 కోట్లతో వ్యాగన్ తయారీ కేంద్రం ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్‌పై వర్గ వివక్ష ఆరోపణలు చేసిన మోడీ.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీపై పెదవి విప్పలేదు. అయితే నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి మాత్రం రాష్ట్రపతి ముర్మును ఆహ్వానించలేదు. కాగా, కష్టకాలంలో బీజేపీకి వరంగల్ ప్రజలు వెన్నంటి ఉన్నారని చెప్పిన ప్రధాని.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ప్రస్తావించకపోవడం ఉమ్మడి వరంగల్ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలనేది ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ. 44 ఏండ్లుగా ఎన్నో ఉద్యమాలు, రాజకీయాలకతీతంగా జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి పోరాటాలు జరిగాయి. రైల్వే కార్మిక సంఘాలు సైతం జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి ఆందోళనలను నిర్వహించాయి. అలాంటి సుదీర్ఘ పోరాటాన్ని కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, మోడీ సర్కార్ నిర్వీర్యం చేసింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భాగంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటులో అమోదించిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పొందుపరిచిన కీలక హామీల్లో కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీతోపాటు బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, ఐటీఐఆర్ ఏర్పాటు ఉన్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాజీపేట రైల్వే జంక్షన్ ఉత్తర, దక్షిణ భారత దేశాన్ని కలిపే రైల్వే వారధిగా ఉంది. ఈ ప్రాంతంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే పెద్ద సంఖ్యలో తెలంగాణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంతోకాలంగా యువకులు ఆశతో ఎదురుచూశారు. ఆ తర్వాత మోడీ అధికారంలోకి రాగా పార్లమెంటులో ఎన్నో సందర్భాల్లో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ విషయం ప్రస్తావించినా, దేశంలో కోచ్ ఫ్యాక్టరీల ఏర్పాటు అవసరం లేదని 2016లో నాటి రైల్వే సహాయ మంత్రి మనోజ్ ప్రకటన చేశారు. ఆ ప్రకటన అనంతరం మహారాష్ట్రలోని లాతూరు, గుజరాత్‌లోని దహెూడ, అస్సాంలోని కొకర్‌జహార్‌లలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీలను మంజూరు చేశారు. దీనిపై తెలంగాణ ప్రజలు ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

కాజీపేటకు మోడీ మొండిచేయి..

పార్లమెంటులోనే ఎన్డీఏ ప్రభుత్వం కోచ్ ఫ్యాక్టరీలు అవసరం లేదని ప్రకటన చేసి కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ డిమాండ్‌ను అటకెక్కించి మహారాష్ట్ర, గుజరాత్, అసోంలో ఏర్పాటు చేయడాన్ని ఏమనాలో బీజేపీ నేతలు చెప్పాల్సి ఉంది. ఇదిలావుంటే కాజీపేటలో అవసరం లేని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మూడు రాష్ట్రాల్లో ఎలా ఏర్పాటు చేశారో మరీ ఎన్డీఏ పాలకులు తెలంగాణ ప్రజలకు వివరించాల్సిన అవసరముంది. దీనిపై తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ప్రాంతం పట్ల, ముఖ్యంగా కాజీపేట రైల్వే అభివృద్ధి పట్ల మోడీ ప్రభుత్వం వివక్ష చూపిందన్న భావనలో స్థానికులున్నారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ప్రధాని మోడీ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై పెదవి విప్పలేదు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినా, ప్రధాని స్పందించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రధాని మోడీ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకుండా తన సొంత రాష్ట్రంలో 2022 ఏప్రిల్‌లో రూ.20 వేల కోట్లతో ఎలక్ట్రిక్ లోకోమోటివ్స్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవడం వివక్ష కాకపోతే మరేమనాలని ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ ప్రశ్నించారు. ఎన్డీఏ పాలకులకు తెలంగాణ ప్రజలు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెబుతారన్నారు.

ప్రపంచవ్యాప్తంగా అమెరికాకు తగ్గిన ప్రజాదరణ - నివేదిక



53 దేశాలలో చేసిన సర్వే ప్రకారం చైనా, రష్యా రెండూ గత సంవత్సరంలో ప్రపంచంలో తమ స్థితిని మెరుగుపరుచుకోగా, అమెరికాకుగల ఆమోదం రేటింగ్ మధ్యప్రాచ్యంలో, ఐరోపాలో కూడా క్షీణించింది. డెమోక్రసీ పర్సెప్షన్ ఇండెక్స్ 2024గా పిలువబడే ఈ సర్వేను జర్మన్ కంపెనీ లాటానా లయన్స్ ఆఫ్ డెమోక్రసీస్ తరపున నాటో మాజీ సెక్రెటరీ-జనరల్ అండర్స్ ఫాగ్ రాస్‌ముస్సేన్ నేతత్వంలోని ఎన్జీవో తరపున నిర్వహించారు. గాజాలో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న మారణకాండకు మద్దతు ఇస్తున్న కారణంగా అమెరికాకున్న ఆమోదం క్షీణిస్తుండగా, రష్యా, చైనా ఇప్పుడు ఆసియా, మధ్యప్రాచ్యం/ఉత్తర ఆఫ్రికాలలో సర్వే జరిగిన చాలా దేశాలలో అమెరికాకు దీటుగా సానుకూ లంగా చూడబడుతున్నాయి. యూరోపియన్లలో కూడా అమెరికాకున్న మద్దతు క్షీణించింది. " బైడెన్ పరిపాలన ప్రారంభమైనప్పటి నుంచి మొదటిసారిగా అనేక పాశ్చాత్య యూరోపియన్ దేశాలలో నివసిస్తున్న ప్రజలు అమెరికాపట్ల నికరంగా ప్రతికూల అవగాహనకు వచ్చారు" అని లాటానాలోని సీనియర్ పరిశోధకుడు ఫ్రెడరిక్ డివెక్స్ తెలిపారు. ముఖ్యంగా జర్మనీ, ఆస్ట్రియా, ఐర్లాండ్, బెల్జియం, స్విట్జర్లాండ్‌లలో గతంలో ఉన్న సానుకూల దక్పథం కనుమరుగవటం ' స్పష్టంగా కనపడుతోంది " అని డివెక్స్ చెప్పారు. గత సంవత్సరం నుండి అమెరికా ప్రపంచ ఖ్యాతి దెబ్బతింది.

ముఖ్యంగా ముస్లిం మెజారిటీ దేశాలు - అల్జీరియా, ఈజిప్ట్, ఇండోనేషియా, మలేషియా, మొరాకో, టర్కీయే దేశాలలో అమెరికా ప్రతిష్ట తీవ్రస్థాయిలో దెబ్బతింది. గాజాపై ఇజ్రాయిల్ యుద్ధానికి అధ్యక్షుడు జో బైడెన్ ఎటువంటి షరతులు లేకుండా మద్దతు ఇవ్వడం దీనికి కారణమని పరిశోధకులు పేర్కొన్నారు. మరోవైపు యూరప్ మినహా ప్రతి ప్రాంతంలో రష్యా చైనాలపై సెంటిమెంట్లు క్రమంగా మరింత సానుకూలంగా ఉన్నాయని సర్వే కనుగొంది. ఉక్రెయిన్ లో జరుగుతున్న యుద్ధం కారణంగా రష్యాతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవడానికి ఇప్పటికీ అమెరికాకు యూరోపియన్ యూనియన్ మాత్రమే మద్దతు ఇస్తోంది. మిగిలిన ప్రపంచమంతా మాస్కోతో సాధారణ సంబంధాలను కొనసాగించడానికి ఇష్టపడుతుంది. తైవాన్‌పై చైనా దండెత్తితే ఆంక్షలు విధించటానికి పశ్చిమ దేశాలు మాత్రమే సిద్ధపడుతుండగా, మిగిలిన ప్రపంచం అందుకు సిద్ధంగా లేదు. డెమోక్రసీ పర్సెప్షన్ ఇండెక్స్ అనేది 53 దేశాల్లో నిర్వహించబడే వార్షిక సర్వే. "ప్రజాస్వామ్యం, భౌగోళిక రాజకీయాలు, గ్లోబల్ పవర్ షేయర్స్ "గురించి అభిప్రాయాల కోసం ఈ సంవత్సరం పరిశోధన దాదాపు 63,000 మంది నుంచి ప్రతిస్పందనలను సేకరించింది.

అంతర్జాతీయం

ఉక్రెయిన్ యుద్ధంలో నాటో సైనికుల పోరాటం -పోలండ్ ప్రధాని

నాటో సైనికులు ఇప్పటికే కీవ్‌కు సహాయం చేస్తూ ఉక్రెయిన్‌లో ఉన్నారని, అయితే అమెరికా నేతత్వంలోని కూటమి రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొనడానికి ఇష్టపడదని పోలిష్ ప్రధాన మంత్రి డొనాల్డ్ టస్క్ అన్నాడు. పోలిష్ పార్లమెంట్‌లో గుర్తింపు పొందిన విలేకరులలో పదేండ్ల బాలిక అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ టస్క్ బుధవారం ఈ వ్యాఖ్యలు చేశాడు. "ఈరోజు నాటో తనకు చేతనైనంత సహాయం చేస్తోంది. నాటో సహాయం లేకుండా ఉక్రెయిన్ ఇంత కాలం తనను తాను రక్షించుకోగలిగేది కాదు" అని టస్క్ బదులిచ్చాడు. సారా మాలెక్కా-ట్రూస్కోస్‌గా పోలిష్ మీడియా గుర్తించిన చైల్డ్ రిపోర్టర్ యుగోస్లావ్ వివాదం ఎలా ముగిసిందని, 1990లో ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షకుల మోహరింపు గురించి టస్క్‌ని అడిగింది. అయితే, బాల్కన్‌లో ఐక్యరాజ్య సమితి పరీక్షలో విఫలమైంది నాటో దళాలు జోక్యం చేసుకుని, యుద్ధాన్ని ముగించడానికి బెల్గ్రేడ్‌పై బాంబులు వేయవలసి వచ్చిందని ఆయన అన్నాడు. అయితే ఆయన చరిత్రను అంటే 1992-95 బోస్నియా-హెర్జెగోవినాలో జరిగిన సంఘర్షణను, 1999 కొసావోపై బాంబు దాడిని కలగాపులగం చేశాడనేది సుస్పష్టం. అమెరికా నేతత్వంలోని కూటమి ఉక్రెయిన్‌తో ఎందుకు అదే పని చేయదని టస్క్‌ను అడిగినప్పుడు నాటో- రష్యాల మధ్య ప్రత్యక్ష ఘర్షణ విషయంలో ' అణు యుద్ధం చెలరేగుతుందని ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ భయపడుతున్నారు' అని ఆయన అన్నాడు.

అంతకుముందు రోజు నాటో సెక్రటరీ-జనరల్ జెన్స్ స్టోల్టెన్‌బర్గ్ నాటో ఉక్రెయిన్‌లో బలగాలను మోహరించదని వాదించాడు. ఎందుకంటే ఉక్రెయిన్ దానిని కోరలేదని ఆయన అన్నాడు.

"నాటోకు ఉక్రెయిన్‌కు బలగాలను మోహరించే ఉద్దేశం లేదు. నేను గత వారం ఉక్రెయిన్‌ను సందర్శించినప్పుడు, ఉక్రెయిన్‌లో నాటో దళాలను ఉక్రేనియన్లు అడగలేదు, వారు కోరింది మరింత మద్దతు, "అని ఇటలీ పర్యటనలో ఉన్నప్పుడు స్టోల్టెన్‌బర్గ్ విలేకరులతో అన్నాడు. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ అనేక సందర్భాల్లో ఉక్రెయిన్‌లో నాటో జోక్యానికి సంబంధించిన భావనను తీసుకువచ్చాడు.

వ్యూహాత్మక అస్పష్టతలో భాగంగా దీనిని తోసిపుచ్చరాదని పట్టుబట్టాడు. రష్యన్లు ముందు వరుసలను ఛేదించినట్లయితే , ఉక్రేనియన్ ప్రభుత్వం కోరినట్లయితే పాశ్చాత్య సైనికులను పంపించవచ్చని అతను సూచించాడు.



ఉక్రెయిన్‌కు ఆయుధాలు, మందుగుండు సామగ్రి, డబ్బును అందించడం ద్వారా ప్రత్యక్ష ఘర్షణకు గురయ్యే ప్రమాదం ఉందని అమెరికా, దాని మిత్రదేశాలను రష్యా పదేపదే హెచ్చరించింది. పశ్చిమ దేశాలు ఉక్రెయిన్‌కు 200 బిలియన్ల కంటే ఎక్కువ విలువైన సహాయాన్ని అందించాయి. అయితే ఇది వారిని సంఘర్షణలో భాగస్వాములను చేయకూడదని పట్టుబట్టింది. అయితే వాస్తవంలో ఇప్పటికే నాటోకు చెందిన సైనిక దళాలు రహస్యంగా యుద్ధంలో ఉక్రెయిన్‌కు అన్నివిధాలా సహాయ పడుతున్నాయి.